పెద్దలకు కథలు, సీరియల్స్
విజ్ఞానానికి వివిధ శీర్షికలతో
రంగుల బొమ్మలతో పిల్లలను, పెద్దలను
రంజింప చేసే....
తెలుగు కామిక్స్ మాస పత్రిక
నవచిత్రకథ

ఆంధ్ర పత్రిక

నిత్యసత్యస్వరూపాకి అక్షరాయుధాలు అందించిన అనితో దినపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA | Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA | Regd. H/HD 231

సంపుటం: 77 సంచిక: 164 | ఉదయం * | హైదరాబాదు శుక్రవారం 14-9-90 | పుటలు: 8 వెల: 1-30 పైసలు

అత్యధిక సర్క్యులేషన్‌గల మహిళా పత్రిక
కలువ బాల
ఆసక్తిరేకెత్తించేసీరియల్స్, కమ్మనైనకథలు, విందయిన వినోదయినవంటకాల వివరాలు, ఎన్నోప్రత్యేకశీర్షికలు చర్చలు, ఇంటర్వ్యూలు, మరెన్నో విశేషాలు.
ఒక్కసారి చదవని మాకాయే! ఇక వేయలరు సుమండి!

ఎన్నికలకు బి.జె.పి. వ్యూహం?

భోపాల్, సెప్టెంబర్ 13: రేపు యిక్కడ ప్రారంభమయ్యే బి.జె.పి. జాతీయనాయకులు, ముఖ్యమంత్రులు, శాసనసభ్యులు, ఎం.పి.ల మూడురోజుల రహస్యసమావేశం లోక్‌సభ మధ్యంతర ఎన్నికలకు వ్యూహాన్ని రూపొందించవచ్చునని తెలుస్తున్నది.

ఈసమావేశంలో తమతమ రాష్ట్రాలలో ఎన్నికలలో పార్టీగెలిచేసావకాశాలగురించి, తమ రాజకీయఅంచనాల గురించి కేంద్రపార్టీ నాయకులకు రాష్ట్ర నాయకులు, ఎం.పి.లు మంత్రులు, ఎమ్మెల్యేలు తెలియజేస్తారని భావించబడుతోంది.

గత ఎన్నికలు ముగియగానే 12 మంది సభ్యులతో ఏర్పాటుచేసిన అధ్యయనబృందం చేసిన సిఫార్సులను ఈ రహస్య సమావేశం పరిశీలించవచ్చు. వచ్చే ఎన్నికలకుకార్యాచరణ పథకాన్ని రూపొందించేందుకు ఈ అధ్యయనబృందాన్ని అప్పట్లో ఏర్పాటుచేశారు. ఈ బృందానికి పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ సుందర్ సింగ్ భండారీ నాయకత్వం వహించారు. ఈ బృందం కూడా ఈవారం యిక్కడే సమావేశమవుతుంది.

హఠాత్తుగా లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు జరుగుతాయనే వార్తల దృష్ట్యా, ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు తమ పార్టీ యంత్రాంగమును సిద్ధంగా వుంచేందుకు ఎన్నుకోబడిన పార్టీ ప్రతినిధులకు మార్గదర్శక సూత్రాలను ఈ రహస్య సమావేశంలో యిస్తారని పార్టీ వర్గాల వారు చెబుతున్నారు.

నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంతో బి.జె.పి. సంబంధాలపై ప్రత్యక్షప్రభావం చూపే కొన్ని క్లిష్టసమస్యలను కూడా ఈ రహస్య సమావేశం పరిశీలిస్తుంది. రామజన్మభూమి ఉద్యమానికి సమాయత్తం చేసేందుకు సవివరమైన కార్యక్రమాన్ని ఖరారుచేస్తుంది. మండల్ కమిషన్ సిఫార్సులు, ఢిల్లీకి రాష్ట్రప్రతిపత్తినహా యితర సమస్యలను చర్చిస్తుంది.

రామజన్మభూమి ఉద్యమానికి మద్దతును సమీకరించడానికి, అక్టోబరు 30న ప్రారంభమయ్యే అయోధ్య రామాలయ నిర్మాణానికి "కర్‌సేవ"లో సాధ్యమైనంత ఎక్కువ మంది పాల్గొనేట్లు చూచేందుకు ఎన్నుకోబడిన తమ ప్రతినిధుల సహకారాన్ని సీనియర్ బి.జె.పి. నాయకులు కోరనున్నారు. కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం

(మిగతా 7వ పేజీలో)

ఐ.ఎ.విమానం దారిమళ్లింపుకు విఫలయత్నం

బెంగుళూరు, సెప్టెంబర్ 13: కొయంబత్తూరు నుండి బెంగుళూరు మీదుగా మద్రాసువెళ్లే ఇండియన్ ఏర్ లైన్సు విమానాన్ని కొలంబోమీదుగా పెర్త్ (ఆస్ట్రేలియా)కు దారి మళ్లించుకపోయేందుకు 27 ఏండ్ల యువకుడు మహాలింగం గురువారం చేసిన ప్రయత్నాన్ని ప్రయాణీకులు, విమానసిబ్బంది విఫలం చేశారు.

మహాలింగం కోయంబత్తూరులో ఇంజనీరింగ్ చదువుతూ మానివేసిన విద్యార్థి. విమానం యిక్కడ దిగగానే మహాలింగను విమానాశ్రయం భద్రతా సిబ్బందికి అప్పగించారు.

మళ్లీ మంత్రివర్గవిస్తరణ?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 13: రేపు జరుగనున్న ఎ.ఐ.సి.సి. వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నేటి సాయంకాలం ఇక్కణ్ణుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

రేపటిసమావేశం పూర్తయ్యాక శ్రీ రాజీవ్‌గాంధీతో, శ్రీ హెచ్.కె.ఎల్. భగత్‌తో తదుపరి మంత్రివర్గ విస్తరణ గూర్చి శ్రీ రెడ్డి చర్చిస్తారని తెలిసింది. ఈ నెల 18 లేక 19 తారీఖుల్లో మంత్రివర్గాన్ని విస్తరించాలని ఆయన యోచిస్తున్నట్లు విశ్వసనీయవర్గాల భోగట్టా, పశుసంవర్ధకశాఖ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిని మంత్రివర్గం నుంచి తొలగిస్తే కొత్తగా మరో ఆరుగురిని మంత్రివర్గంలోకి తీసికునే అవకాశముంటుందని, శ్రీ రెడ్డి అధిష్ఠానవర్గంతో చెబుతారని తెలుస్తోంది.

శ్రీ రెడ్డి ఒక వేళ మంత్రివర్గాన్ని విస్తరిస్తే కడప జిల్లానుంచి డా. మైసూరారెడ్డి, డా.శివరామకృష్ణయ్య, కర్నూలు జిల్లా నుంచి శ్రీ ఇ.కె.కృష్ణమూర్తి, శ్రీ మదన్‌గోపాల్, నల్గొండజిల్లా నుంచి దామోదర్‌రెడ్డి, శ్రీ జానారెడ్డిలకు స్థానం కల్పిస్తారని రాజకీయవర్గాలు భావిస్తున్నాయి.

ఆలయాలపునరుద్ధరణకు 2.88కోట్లమంజూరు

రాష్ట్రంలోని 300 జీర్ణదేవాలయాల, 135 రామాలయాల పునరుద్ధరణకోసం, మరమ్మతులకోసం ఈ ఏడాది రు. 2.88 కోట్లను ఉమ్మడి శ్రేయోనిధి నుంచి రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసింది.

రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయశాఖ మంత్రి శ్రీ కనుమూరి బాపిరాజు ఇవాళ మధ్యాహ్నం సచివాలయంలో పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ పై విషయాన్ని తెలిపారు. ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అధ్యక్షతన ఏర్పడిన కామన్‌గుడ్‌ఫండ్ కమిటీ తొలి సమావేశం నిన్న జరిగిందనీ, ఈ సమావేశంలో పై మేరకు నిర్ణయం తీసుకున్నామని శ్రీ బాపిరాజు పేర్కొన్నారు. ఎనిమిది మంది వ్యక్తులతో ఏర్పడిన ఈ కమిటీలో అయిదుగురు అధికారసభ్యులు, ముగ్గురు అనధికారసభ్యులు వున్నారని ఆయన పేర్కొంటూ ముఖ్యమంత్రి, దేవాదాయశాఖమంత్రి, తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి, దేవాదాయశాఖ కమిషనర్, రెవెన్యూ శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి అధికార సభ్యులుగా, హైదరాబాద్‌కు చెందిన శ్రీ ఎం.శ్రీనివాసరెడ్డి, శ్రీ బి.కృష్ణ, చిత్తూరు జిల్లాకు చెందిన శ్రీమతి పద్మావతమ్మ అనధికార సభ్యులుగా వ్యవహరిస్తారని వివరించారు.

ఇకనుంచి ప్రతినెలా మొదటివారంలో శ్రేయోనిధి నిధుల వినియోగం గూర్చి, దేవాలయాల నిర్మాణ, మరమ్మతు కార్యక్రమాల ప్రగతికి సంబంధించి సమీక్షా సమావేశాలను ఏర్పాటుచేయవలసిందిగా ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి తెలిపారు.

1989 ఆఖరు వరకు 1803 దేవాలయాల జీర్ణోద్ధరణకు శ్రేయోనిధి నుంచి రు. 8.56 కోట్లు మంజూరు చేశారనీ, ఇందులో ఇప్పటివరకు 1073 దేవాలయాల జీర్ణోద్ధరణ కార్యక్రమం పూర్తయిందనీ, దీనికి రూ. 5 కోట్లు ఖర్చయిందని శ్రీ బాపిరాజు వివరించారు.

సాధారణంగా ఒక దేవాలయం మరమ్మతుకోసం శ్రేయోనిధి నుంచి లక్ష రూపాయలు మంజూరు చేయాలనే నిబంధన వుండిందనీ, అయితే ముఖ్యమంత్రి ఈ నిబంధనను రద్దు చేసి అవసరమైతే అంతకు మించికూడా అవసరమైన మేరకు ఇవ్వమని సూచించారని ఆయన తెలిపారు. రాయలసీమ-తెలంగాణా జిల్లాలలోని దేవాలయాల్లో భాగస్వామిలైన ప్రజల నుంచి 1/5 వంతు విరాళాలు, కోస్తా-ఆంధ్రా ప్రాంత ప్రజలనుంచి 1/3వంతు విరాళాలు ఇవ్వాల్సివుంటుందని ఆయన పేర్కొన్నారు.

బలహీనవర్గాలవారికోసం నిర్మించిన ఇళ్ళకాలనీలలో, హరిజనవాడల్లోని దేవాలయాలకు ప్రజలు రెండు వేల రూపాయలు విరాళాలు ఇస్తే శ్రేయోనిధి నుంచి రూ. 18 వేలు మంజూరు చేస్తామనీ, భజనాదిక కార్యక్రమాలు మరింత జోరుగా జరిగితే అదనంగా మరో రు. 10 వేలు శ్రేయోనిధి నుంచి మంజూరు చేస్తామని మంత్రి చెప్పారు.

రామాలయాలలో మైక్‌సెట్లు, క్యాసెట్ల కొనుగోలుకు తిరుమల తిరుపతి దేవస్థానం 50 శాతం నిధులను సహాయం చేస్తుందనీ, వచ్చే అక్టోబర్‌లోగా మూడున్నర కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న కళ్యాణమంటపాల నిర్మాణం పూర్తవుతుందని ఆయన చెప్పారు.

రాష్ట్రంలోని దేవాలయాలకు వున్న ఆస్తుల వివరాలను జనవరిలోగా ప్రభుత్వానికి అందజేయమని తాను అధికారులకు ఆదేశించానని ఆయన తెలిపారు.



మండల్ సిఫార్సులకు వ్యతిరేకంగా ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీలో విద్యార్థి ర్యాలీ దృశ్యం

మండల్ వ్యతిరేకతతో మార్మోగినఉస్మానియాకాంపస్

'ఇదికపటరాజకీయప్రేమ, బహుపరాక్!'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 13: గత నెలరోజులుగా మండల్ కమిషన్ సిఫార్సుల అమలుకు నిరసనగా నగరంలో ఆందోళన చేస్తున్న యాంటి మండల్ కమిషన్ ఫోరమ్ (ఎ.ఎం.సి.ఎఫ్.) గురువారంనాడు 'చలో ఆర్ట్స్ కాలేజ్' పిలుపు ఇచ్చింది.

ఫోరమ్ ఇచ్చిన పిలుపు మేరకు నగరంలోని అన్ని విద్యాసంస్థల విద్యార్థినీవిద్యార్థులు పలు ఆర్టీసీ బస్సులను హైజాక్ చేసి ఆర్ట్స్ కాలేజికి చేరుకున్నారు.

యూనివర్సిటీ క్యాంపస్ రిజర్వేషన్ వ్యతిరేక నినాదాలతో మారుమ్రోగింది.

ఎనుకబడిన తరగతులపై నిజంగా నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి ప్రేమ ఉంటే మండల్ కమిషన్ నివేదికలో పేర్కొన్న ప్రగతిశీల భూసంస్కరణలగురించి ప్రధాని చెందుకు మౌనం వహిస్తున్నారని చలో ఆర్ట్స్ కాలేజి ర్యాలిని ఉద్దేశించి పలువురు విద్యార్థి నాయకులు ప్రసంగించారు. నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వెనుకబడిన తరగతులపట్ల చూపిస్తున్న కపటప్రేమను రిజర్వేషన్ అనుకూల ఆందోళనకారులు గుర్తించాలని మండల్ కమిషన్ వ్యతిరేక ఫోరమ్ నాయకులు కోరారు. తాము మండల్ కమిషన్ సిఫార్సులకు వ్యతిరేకంగా మాత్రమే పోరాడుతున్నామని అంతమాత్రాన పూర్తిగా రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని వారు స్పష్టం చేశారు.

ఆందోళనకారులు వివిధ విద్యాసంస్థలకు వెళ్లి విద్యార్థులను బలవంతంగా బయటకు తీసుకువచ్చి హైజాక్ చేసిన బస్సుల్లో ఎక్కించి ఆర్ట్స్ కాలేజికి తీసుకు వెళ్లారు. విద్యార్థుల ఆందోళన ఫలితంగా యూనివర్సిటీ క్యాంపస్ గుండా వెళ్లే పలు బస్సులు అధికారులు రద్దు చేయడంతో ప్రయాణీకులు పలు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఎప్పటిలాగానే ఆందోళనకారులు అక్కడక్కడ బస్సులపై రాళ్లు రువ్వి ఆర్టీసికి నష్టం కల్గించారు. ఇది ఇలావుండగా ఉద్యమం చల్లారేవరకు బస్సులను నామమాత్రంగానే నడిపిస్తామని అధికారులు తెలిపారు.

నగరంలో గురువారం ఏ రోడ్లు చూసినప్పటికీ రిజర్వేషన్ వ్యతిరేక అనుకూల ఆందోళనకారులతో వేడెక్కిపోయాయి. కాగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన శిబిరంలో పలువురు రిజర్వేషన్ అనుకూల ఆందోళనకారులు దీక్ష చేస్తున్నారు.

దీక్ష చేస్తున్న ఆందోళనకారులు మండల్ కమిషన్ నివేదిక ప్రకారం రిజర్వేషన్లను అమలుచేయాలనిఅంబేద్కర్ విగ్రహానికి చెప్పలదండ వేసి అవమానపర్చిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మండల్ వ్యతిరేకుల పిలుపు

15ననగరబంద్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 13: మండల్‌కమిషన్ నివేదిక సిఫార్సుల అమలును వ్యతిరేకిస్తున్న "ఏంటీ మండల్ కమిషన్ ఫోరమ్" యీ నెల 15న నగర బంద్‌కు పిలుపు యిచ్చింది.

నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో ఏర్పాటులో శాయశక్తులు మద్దతు పలికిన శ్రీ అరుణ్‌శౌరి, శ్రీ పాల్కీవాలా వంటి మేధావివర్గం వ్యతిరేకించిన యీ సిఫార్సులను అమలుచేయడానికి పూనుకున్న నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని ఫోరమ్ నిశితంగా విమర్శించింది.

ఫోరమ్ పిలుపుమేరకు గురువారం నాడు "చలో ఆర్ట్స్ కాలేజ్" ఆందోళన సందర్భంగా దాదాపు అయిదారు వేల మంది విద్యార్థులు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్‌కళాశాల లాన్స్‌లో మండల్ సిఫార్సులకు వ్యతిరేకంగా కదంతొక్కారు. వీరందరూ అనేక ఆర్.టి.సి. బస్సులను హైజాక్ చేసి లాన్స్‌కు చేరారు.

ఈసందర్భంగా శ్రీ రవిచంద్ర అనే విద్యార్థినాయకుడు వేలాది విద్యార్థిలోకాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ నిన్నటిదాకా సహచరులుగా సహపాఠులుగా, స్నేహితులుగా ఉన్న విద్యార్థిలోకం నేడు కేవలం కులం ప్రాతిపదికపై చీలిపోవటంపట్ల

(మిగతా 7వ పేజీలో)

మంత్రిపై హైకోర్టులో "ముప్వాల" రిట్

నెల్లూరు, సెప్టెంబర్ 13:(నవవార్త) రాష్ట్ర వినియోగదారుల న్యాయస్థానం సభ్యుల కన్వీనర్ న్యాయవాది శ్రీ ముప్వల వెంకట నారాయణను నెల్లూరు జిల్లా వినియోగదారుల న్యాయస్థానం సభ్యత్వం నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ శ్రీ నారాయణ మంత్రిని, ప్రభుత్వాన్ని బాధ్యులుగా పేర్కొంటూ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ వివాదం వివరాలు ఇలా ఉన్నాయి.

వినియోగదారుల న్యాయస్థానాల్లో ఉన్న సభ్యులందరు "సినిమాహాళ్ల వద్ద బ్లాక్‌లో టిక్కెట్లు అమ్మేవారు" అని మంత్రి శ్రీ సమరసింహారెడ్డి వ్యాఖ్యానించినట్లు గత ఫిబ్రవరి 17వ తేదీన ఒక దినపత్రిక ప్రచురించింది. దీనికి శ్రీ ముప్వల వెంకట నారాయణ తీవ్ర అభ్యంతరం తెలిపారు. వినియోగదారుల న్యాయస్థానం సభ్యులకు మంత్రి బేషరతు క్షమాపణలు చెప్పాలని ఆయన కోరారు. మార్చి 30వ తేదీన మంత్రికి లాయర్ నోటీసు పంపారు. ఆగస్టు 8న హైదరాబాద్‌లో జరిగిన వినియోగదారుల న్యాయస్థానం సభ్యుల సమావేశంలో శ్రీ వెంకట నారాయణ రాష్ట్ర కన్వీనర్‌గా ఎన్నికయ్యారు. ఆనాటి సమావేశంలో మంత్రి శ్రీ సమరసింహారెడ్డి ప్రకటనను సభ్యులంతా ఏకగ్రీవంగా గర్హించారు. మంత్రి ప్రకటనపై ఎదురుదాడి చేసిన శ్రీ ముప్వల వెంకటనారాయణను రాష్ట్రప్రభుత్వం అధినంలోని వినియోగదారుల న్యాయస్థానంలో సభ్యుడుగా కొనసాగడానికి వీలులేదని పేర్కొన్నారు. 30-8-90వ తేదీ జి.ఒ.నం.535/30-8-90 ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ననుసరించి ఉత్తర్వులు జారీ అయ్యాయి. అదే జి.వో.లో ఆయన స్థానంలో ప్రస్తుత ఉన్నత విద్యాశాఖమంత్రి శ్రీ నేదురుమిల్లి జనార్దనరెడ్డి అత్యంత ఆప్తుడు, ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు నూళ్లూరు పేటకు చెందిన న్యాయవాది శ్రీ వేణుగోపాల రెడ్డిని నియమిస్తున్నట్లు తెలియపరచింది. ఈ మేరకు గెజిట్ పబ్లికేషన్ అదే జి.ఒ.లో ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది.

నెల్లూరు జిల్లా వినియోగదారుల న్యాయస్థానం సభ్యులు శ్రీ ముప్వల వెంకట నారాయణను తొలగిస్తూ శ్రీ వేణుగోపాలరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు నకలును డైరెక్టర్ ప్రింటింగ్, డైరెక్టర్ (ట్రాన్స్‌లేషన్, హైకోర్టు రిజిస్ట్రార్, నెల్లూరు జిల్లా వినియోగదారుల న్యాయస్థానం అధ్యక్షుడు, సివిల్ సప్లైస్ కమిషనర్, సివిల్ సప్లైస్ డైరెక్టర్, గవర్నమెంట్ ఇండియా సెక్రటరీ, మినిస్టర్ ఫుడ్ అండ్ సివిల్ సప్లయిస్ (న్యూఢిల్లీ) ప్రైవేటు సెక్రటరీ, మినిస్టర్ సివిల్ సప్లైస్, హైకోర్టు బార్ అసోసియేట్, నెల్లూరు జిల్లా కలెక్టర్, హైదరాబాద్‌లోని విజిలెన్స్ సెల్‌కు చెందిన డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసుకుకూడా పంపారు.

తెలుగుదేశం పాలనలో రాష్ట్రవ్యాప్తంగా వినియోగదారుల న్యాయస్థానాల సభ్యులను 583/2-8-88ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ జి.ఒ.ను అనుసరించి నిగుమించారు. వీరి పదవీకాలం 5 సంవత్సరాలు. శ్రీ వెంకట నారాయణ గతంలో పేరే సందర్భంలో సమర్పించిన రాజీనామాలేఖను ఉపయోగించుకుని ప్రభుత్వం ఆయనను ముందస్తుగానే పదవీచ్యుతుడిని చేసింది. 535/30-8-90 జి.ఒ.లో సారాంశాన్ని బట్టి ఈ విషయం తెలుస్తున్నది.

శ్రీ ముప్వల వెంకట నారాయణ 1988 ఆగస్టు 2వ తేదీన అప్పటి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి పదవీ బాధ్యతలు చేపట్టారు. నాలుగు మాసాలకాలం పదవిని నిర్వర్తించారు. 1988 డిసెంబర్ 29వ తేదీ తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి రాజీనామా సమర్పించినప్పుడు నైతిక బాధ్యతగా స్వీకరించి జిల్లా వినియోగదారుల న్యాయస్థానం సభ్యత్వానికికూడా రాజీనామా సమర్పించారు. అప్పటి నుండి రిడైసెల్ ఫామ్ పదవి విధులకు ఆయన హాజరు కాలేదు. ప్రభుత్వం ఆయన రాజీనామాకు అంగీకారం తెలపడంగాని, లేదా ఉపసంహరించుకోమని కోరడంగాని చేయలేదు. అలా విధులకు హాజరు

(మిగతా 7వ పేజీలో).

హారం-వర్జ్యం

శుక్రవారం

ప్రమోదామ సం. భాద్రపద మాసం ఇ. దశమి: వ. 9.48, పున: రా. 8.13, వర్జ్యం: వ. 8-36 మొదలు 10.09వరకు. వె. వర్జ్యం: 4.30 మొదలు 6.37 వరకు.

ఒక్కక్షణం

రిజర్వేషన్లపై చర్చావేదిక

వెనుకబడిన తరగతులకు కేంద్ర ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్‌లపై దేశవ్యాప్తంగా ఆందోళన చెలరేగి హింసాత్మకమైన మలుపు తిరిగింది. మండల్ కమిషన్ సిఫార్సులపై విద్యావంతులైన యువతరం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. సమాజంలో వెనుకబడిన తనం అనే అంశంపై సమగ్ర చర్చ జరగవలసిన అవశ్యకత సామాజిక ప్రయోజనం దృష్ట్యా మిక్కుటంగా కనుపిస్తున్నది. మారిన సామాజిక పరిస్థితులలో సాంఘికంగా, విద్యా విషయకంగా వెనుకబడిన తనం అనే అంశానికిగల ప్రాముఖ్యాన్ని వాటి మధ్యగల తేడాను సామాజికులు గాఢంగా చర్చించవలసిన అవసరం తలఎత్తింది. ఈ నేపథ్యంలో "వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు" అనే అంశంపై సకలాంధ్రజనం నుంచి, సకలాంధ్ర పత్రికా పాఠకావళి నుంచి అభిప్రాయాలను ఆహ్వానిస్తున్నాం. మేధావులు, విద్యావంతులు, విద్యార్థులు, ఇతరేతర వర్గాలు, సామాజిక శ్రేయోభిలాషులు ఈ వేదికను సద్వినియోగం చేసుకోగలరని, తమతమ అభిప్రాయాలను సవివరంగా వ్రాసి ఫోటోతోసహా పంపగలరని కోరుతున్నాము.

-సంపాదకుడు

పార్టీ అదే! ప్రధాని....?

మధ్యంతర ఎన్నికలమాట అలా వుంచి ప్రధాని మారుతారా మారరా అన్న విషయంపై న్యూఢిల్లీ రాజకీయవర్గాల్లో తర్జనభర్జనలు ఏరోజుకారోజు పెరిగిపోతున్నారు. ఇందుకు కారణం లేకపోలేదు. నేషనల్ ఫ్రంట్ పార్లమెంటరీ పార్టీకి జరిగిన ఎన్నికలలో చంద్రశేఖర్ దేవీలాల్‌వర్గం సాధించిన విజయాన్ని పురస్కరించుకొని గత వారం దేవీలాల్ ఇచ్చిన విందుకు 32 మంది జనతాదళ్ ఎం.పి.లు హాజరుకావటంతో అనేక విధాలైన ఊహాగానాలు ప్రారంభమయ్యాయి. ప్రధాని ఉపప్రధానిని బర్తరఫ్ చేసినవాడు శ్రీ దేవీలాల్ వెంట వుట్టమని పది మంది ఎం.పి.లు అభ్యర్థనా లేఖనైనది అందరికీ తెలిసిందే. అయితే అప్పటి పరిస్థితివేరు. ఇప్పటి పరిస్థితివేరు. మండల్ కమిషన్‌పై ప్రధాని నిర్ణయాన్ని వ్యతిరేకించిన ఎం.పి.లు ఆ సమస్యపై బయటపడటానికి ఇష్టగించకపోయినా ఒకరొక్కరుగా దేవీలాల్ వెంచన చేరుతున్నారని విందుకు హాజరైన వారి సంఖ్య స్పష్టం చేస్తున్నది.

తమ బలం రోజురోజుకూ వృద్ధి చెందుతున్నదనీ, ములాయంసింగ్ యాదవ్, బిజూపట్నాయక్ వంటి నాయకుల అండదండలు కూడ తమకు ఉన్నాయనీ దేవీ-శేఖర్ వర్గంవారు అంటున్నారు. చంద్రశేఖర్, అజిత్‌సింగ్‌ల మధ్య జరిగిన అంతరంగిక సమావేశం కూడ తమకు బలం చేకూర్చిందని చెబుతున్నారు. ఈరోజు కాకపోతే రేపయినా వాణిజ్యమంత్రి శ్రీ అరుణ్ నెహ్రూ మంత్రివర్గంనుంచి నిష్క్రమించక తప్పదనీ, దానితో ప్రధాని వ్యతిరేకవర్గం సంఘటితంకావటం, ప్రధానికి అండగా శ్రీ రామ్‌విలాస్‌పాస్వాన్, శ్రీ శరద్‌యాదవ్‌లు తప్పిస్తే అండగా నిలిచేవారు కనిపించకపోవచ్చనీ అసంతృప్తివర్గంవారు అంటున్నారు.

పార్టీ పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి జరిగిన ఎన్నికల్లో ప్రధానిని నిశితంగా విమర్శించే హర్‌మోహన్ ధావన్‌కు 116 ఓట్లలో 63 ఓట్లు రాగా ప్రధానివర్గం బలపరచిన బాల్‌గోపాల్ మిశ్రాకు కేవలం 12 ఓట్లు మాత్రమే లభించిన విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటే పార్టీలో ప్రధాని బలం ఎంత మేరకు దిగజారిపోయింది విదితమౌతుంది. పార్లమెంటరీ పార్టీ ఎన్నికలకు జరిగిన ఓటింగ్‌లో దేవీలాల్-శేఖర్ వర్గాన్ని గెలిపించిన ఎం.పి.లు అందరూ దేవీలాల్ బహిరంగంగా ఏర్పాటు చేసిన విందుకు హాజరుకాకపోయినా వారి మనోభావాలు ఎలా వున్నాయో ఓటింగులో విదితమైన సంగతిని మీరూ కాదనలేరు.

ఓటింగు ఫలితాలు, దేవీలాల్ ఇచ్చిన విందుకు అంతమంది ఎం.పి.లు బహిరంగంగా హాజరుకావటం ప్రధానికి కూడా చాలా ఆందోళన కలిగించాయని ఆయన సన్నిహితులు అంటున్నారు. రాజాసాహెబ్ ప్రధాని అయిన తరువాత ఆయన నాయకత్వానికి పార్టీలో ఇంత పెద్ద సవాలు ఎదురుకావటం ఇదే ప్రథమమని వారు అంటున్నారు.

మండల్ కమిషన్ నివేదికపై మిత్రపక్షాలను సంప్రదించకుండా ప్రధాని హడావుడిగా ఏకపక్ష చర్యగా తీసుకున్న నిర్ణయంవల్ల ఆ పార్టీలతో ఆయన సంబంధాలు ఇదివరకే దెబ్బతిన్నాయి. ఓట్ల రాజకీయానికి సంబంధించిన ఓ.బి.సి. రిజర్వేషన్ సమస్యపై పాలకపక్షాన్ని గద్దెదించేందుకు మిత్రపక్షాలు పూనుకోకపోవచ్చు. అయితే ఇకపై మిత్రపక్షాలమీద భరోసా వుంచరాదన్న సంగతి ప్రధానికి పూర్తిగా విదితమైంది. రేపు రామజన్మభూమి సమస్యపై బి.జె.పి ప్రధానికి మద్దతు ఉపసంహరిస్తే ఆ పార్టీని ఎవరూ తప్పపట్టటానికి లేదు.

అసలు రామజన్మభూమే ఒక ఓట్ల రాజకీయమనీ, దానిని దెబ్బతీసేందుకే ప్రధాని రిజర్వేషన్ల రాజకీయానికి పూనుకున్నారనీ పరిశీలకుల అభిప్రాయం. మధ్యంతర ఎన్నిక ప్రశ్నలేనేలేదని ప్రధాని అంటున్నా ఆ మాటలను ఎవరూ నమ్మటంలేదు. రిజర్వేషన్ రాజకీయంతో ఓ.బి.సి ఓట్లను కూడగట్టుకొని మధ్యంతర ఎన్నికల్లో స్వంత బలంతో నెగ్గాలన్నదే ప్రధాని పథకమని పలువురి భావన.

అయితే మధ్యంతర ఎన్నికలకు ఇప్పుడు బి.జె.పి, ఆ మాటకొస్తే ఏ పార్టీ సిద్ధంగా లేదు. అనేక వ్యయప్రయాసలకోర్చి ఎలాగో అలా గెలిచిన ఎం.పి.లకు వారే పార్టీకి చెందినవారైనా సంవత్సరం తిరక్కుండానే తిరిగి ఓటర్లవద్దకు వెళ్ళటం అనలు ఇష్టం లేదు. పాలకపక్షం ఎం.పి.ల పరిస్థితి మరీ దయనీయంగా వుంది. గత 9 నెలల కాలంలో ప్రభుత్వం సాధించింది ఏమీలేదు. పంజాబ్, కాశ్మీర్, అస్సాం తదితర సమస్యలు మరింత జటిలమయ్యాయి. టెర్రరిస్టుల హత్యాకాండ, ధరలు, నిరుద్యోగం మరింత పెరిగిపోయాయి. జనతాదళ్‌లో కీచులాటలు, బర్తరఫులు పార్టీని నవ్వులపాలు చేశాయేకాని ప్రతిష్ఠను ఏమాత్రం పెంచలేదు. విదేశాంగ నీతి పైవల్యానికి నిదర్శనంగా శ్రీలంక తమిళుల మరణాలు ఏరోజుకారోజు పెరిగిపోతున్నాయి. అరేబియా ఎడారుల్లో లక్షలాది భారతీయులు ఆశ్రయం లేక, అన్నమో రామచంద్రా అని అలమటిస్తున్నారు. మండల్ నివేదిక ఓ.బి.సి ఓట్లు తెచ్చి పెడుతుందో లేదో తెలియదుగాని దేశంలోని ప్రతి గ్రామాన్ని కులాల ప్రాతిపదికపై చీల్చి వేయటంతో మర్యాదగా బహిరంగ సభ జరుపుకునే అవకాశాలు సైతం కనిపించటంలేదు. మండల్ నివేదికకు సంబంధించి అన్ని పార్టీలూ ఈ పరిస్థితిని ఎదుర్కొనక తప్పనిపరిస్థితిని కల్పించారు ప్రధానమంత్రి. ఈ పరిస్థితిలో మధ్యంతర ఎన్నికలు జరిగితే అభ్యర్థిగా పోటీ చేయటం ఎవరికైనా కష్టమే. అందులో పాలకపక్షం వారికి మరింత కష్టం.

సంతా పార్టీలో సైతం బలం తగ్గుతున్న విషయాన్ని గమనించిన ప్రధాని ఇక నిష్క్రమించక తప్పదనుకున్న పరిస్థితిలో ప్రత్యర్థి వర్గాలన్నింటినీ దెబ్బతీసి అనిశ్చిత భవిష్యత్తుతో జూదమాడటానికి మధ్యంతర ఎన్నికలకు సిఫార్సు చేయటం కన్న మార్గాంతరం లేదని పరిశీలకులు భావిస్తున్నారు.

అయితే మైనారిటీ ప్రభుత్వపు ప్రధాన మంత్రి చేసే సిఫార్సుకు రాష్ట్రపతి కట్టుబడి వుండాల్సిన అవసరంలేదని న్యాయశాస్త్ర కోవిదులు పలువురు అభిప్రాయపడుతున్నారు. మిత్రపక్షాలను సంప్రతించనిది మైనారిటీ ప్రభుత్వ ప్రధాని సిఫార్సును రాష్ట్రపతి అంగీకరించరాదని బి.జె.పి ఇదివరకే స్పష్టం చేసింది.

ఈ పరిస్థితిలో శ్రీ వి.పి.సింగ్ గద్దె దిగే క్షణంలో రాష్ట్రపతి సహజంగాన

మతంస్వీకరించిన క్రైస్తవులను షెడ్యూల్ కులాలక్రిందపరిగణించాలి

నంద్యాల, సెప్టెంబరు 13:(నవవార్త): షెడ్యూల్డ్‌కులాల హిందువులు క్రైస్తవమతం స్వీకరించినా కూడా షెడ్యూల్డ్‌కులాలుగానే పరిగణించాలని నంద్యాల పట్టణ క్రైస్తవులు కేంద్రప్రభుత్వాన్ని కోరారు.

ఈనెల 8వ తేది నంద్యాల పట్టణదళిత క్రైస్తవులు స్థానిక బోర్డు రీడింగ్‌రూమ్ నుండి బయలుదేరి మౌనప్రదర్శన జరిపి నంద్యాల ఆర్.డి.ఓ. శ్రీ సుబ్బారెడ్డికి ఎం.పి. శ్రీ బొజ్జావెంకటరెడ్డికి నంద్యాల శాసనసభ్యుడు శ్రీ వి.రామనాథరెడ్డికి వినతిపత్రాలు సమర్పించారు.

భారతరాజ్యాంగచట్టంలో షెడ్యూల్డ్‌కులాలకు, తరగతులకు, ప్రత్యేకమైన రాయితీలను కల్పించే విధాలు చేసినట్లు వారు పేర్కొన్నారు. షెడ్యూల్డ్‌కులాల క్రిందనే పరిగణించిన విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తుచేశారు.

అనంతపురంలోని గిల్డ్ ఆఫ్ సర్వీస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుమారి ఎస్. పరిమళ, 1990వ సంవత్సరపు ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన సందర్భంగా విద్యాశాఖ సెక్రటరీ శ్రీ దొరైస్వామి కుమారి పరిమళకుపతకాన్ని రు.500లు నగదు బహుమతిని అందచేస్తున్న దృశ్యం.

తెలంగాణా ఉద్యమాలపై 'అరసం' సదస్సులు

హైదరాబాద్, సెప్టెంబరు 13:: ఈ శతాబ్దికాలంలో తెలంగాణా ప్రాంతాన్ని కుదిపేసిన వివిధ ఉద్యమాలపై ప్రముఖుల ఉపన్యాసాలను ఏర్పాటుచేసి సదస్సులు నిర్వహించి, ప్రసంగ వ్యాసాలతో ఒక ప్రామాణికగ్రంథాన్ని రూపొందించాలని అభ్యుదయ రచయిత సంఘం (అరసం) జంటనగరాలశాఖ సంకల్పించిందని కార్యదర్శి శ్రీ ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సదస్సుల ప్రణాళికలో తొలి సమావేశం సెప్టెంబర్ 14వ సాయంత్రం 5.30 గంటలకు శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం, సుల్తాన్‌బజార్, హైదరాబాద్‌లో జరుగుతుంది. ప్రముఖ సాహిత్య విమర్శకులు శ్రీ రాంభట్ల కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో తెలంగాణా పోరాటయోధులు, డాక్టర్ రాజబహద్దూర్‌గౌర్ ప్రధానవక్తగా పాల్గొని "తెలంగాణా సాయుధపోరాటానికి దారితీసిన సామాజిక, రాజకీయపరిస్థితులు" అనే అంశంపై ప్రసంగిస్తారు.

రైతులకు తక్కువ ఛార్జీలతో విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ అనంతపురం పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు శ్రీ కె.ఎం.సైఫుల్లా నాయకత్వంలో తెలుగు యువత నాయకుడు శ్రీ కె.ఎం.షకీల్, పట్టణ తె.దే. అడ్‌హాక్ కమిటీ కన్వీనరు శ్రీ కె.నారాయణస్వామి, మునిసిపల్ కౌన్సిలర్లు శ్రీ ఆదినారాయణ, శ్రీ రామకృష్ణ, శ్రీ జి. రామన్నచౌదరి, జిల్లా గ్రంథాలయసంస్థ అధ్యక్షుడు శ్రీ పి. పాండురంగమూర్తి తదితరులు ధర్నా చేస్తున్న దృశ్యం

ఉద్యోగులే ప్రభుత్వ రథసారథులు

మాస్కాండ, సెప్టెంబరు 13: ఉద్యోగులు ప్రలోభాలకులోనుకాకుండా రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని వరంగల్‌లో జిల్లా తెలంగాణా నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం శుక్రవారంనాడు జిల్లా ప్రజాపరిషత్ హాల్‌లో మున్సిపల్ శాఖలమంత్రి శ్రీ నర్సింహారెడ్డి సన్మానించిన సందర్భంగా హితవుచెప్పారు.

రాష్ట్రప్రభుత్వం ఉద్యోగుల కోర్కెలను తీర్చడానికి న్యాయమైన కోర్కెలను పరిశీలించి తీర్చడానికి కృషిచేయాలని శ్రీ రెడ్డి ఉద్యోగులకు హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యోగుల నాయకుడు బి.స్వామినాథం మంత్రిని శాలువతో సన్మానించారు. జిల్లా శాఖ అధ్యక్షుడు శ్రీ ఎస్.సత్తిరెడ్డి జ్ఞాపికను బహూకరించారు.

విజయవాడలో రైల్ రోకో

నిజయవాడ, సెప్టెంబరు 13:(నవవార్త): రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ ఆందోళన సాగిస్తున్న విద్యార్థులు బుధవారం 'రైల్‌రోకో' జరిపారు. ఉదయం 11 గంటలవరకూ ఆర్. టి. సి. సిటీ బస్సులలో దాదాపు 600 మంది విద్యార్థులు రైల్వే స్టేషన్‌కు చేరుకుని అక్కడ కేరళ ఎక్స్‌ప్రెస్‌ను కదలకుండా నిలిపివేశారు. 6వ ప్లాట్ ఫారం ఉత్తరం క్యాబిన్ దగ్గర రైలు పట్టాలపై విద్యార్థులు బైఠాయించు చేశారు. అప్పటికే స్టేషన్‌లోకి వచ్చివున్న కేరళ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయింది. కాకినాడ నుంచి వస్తున్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ స్టేషన్‌కు కిలోమీటర్ దూరంలోనే నిలిచిపోయింది. అక్కడినుంచి సామాగ్రితోనూ, పిల్లా పాపలతోనూ ప్రయాణీకులు నడుచుకుంటూ స్టేషన్ వరకూ చేరుకున్నారు. మహిళా విద్యార్థులు కూడా ఈ రైల్‌రోకోలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 6వ నెంబరు ప్లాట్‌ఫారం మీద కొద్దిసేపు విద్యార్థులు రిజర్వేషన్ వ్యతిరేక నినాదాలుచేస్తూ నిరసన నిర్వహించారు. ఆ సందర్భంగా రైలులో ప్రయాణిస్తున్న అమ్మాయిలను కొందరు గుర్రాల్లు ఈవ్ టీజింగ్ చేశారు. కొందరు రైలు భోగీల్లోకి ఎక్కబోగా మరి కొందరను నివారించారు.

దాదాపు 3 గంటలకు పైగా సాగిన బైఠాయింపు కొనసాగించడంతో నవజీవన్ ఎక్స్‌ప్రెస్‌కూడా కిలో మీటరు దూరంలో నిలిచిపోయింది.

దాదాపు గం. 1-30కు వర్షం రావడంతో బైఠాయింపు చేస్తూవున్న విద్యార్థులు స్టాట్‌ఫారం మీదకు పరుగెత్తారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని బయట నిలిచిపోయివున్న రైళ్లను స్టేషన్‌లోకి రైల్వే అధికారులు రప్పించారు.

మధ్యాహ్నం వరకు రైల్‌రోకో నిర్వహించి పెద్దామనుకుని సాయంత్రందాకా కొనసాగించాలని విద్యార్థులు నిర్ణయం తీసుకున్నారు. రైల్వే స్టేషన్‌లో పులిహోర పొట్లాలు తీసుకువచ్చి అందరికీ విద్యార్థి నాయకులు పంచిపెట్టారు.

ఉదయం నుంచి విద్యార్థులు ఎన్నో రకాలుగా అసౌకర్యం కల్గిస్తున్నా అత్యంత ఓర్పు ప్రదర్శించి పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించారు.

ఉదయం 9 గంటలకే లయోలా కాలేజి, పాలిటెక్నిక్ విద్యార్థులు, సైన్సు కాలేజి విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. సైన్సు కాలేజి వద్దగా అరగంటపాటు రాస్తారోకో జరిగింది.

అక్కడినుంచి విద్యార్థులు సిటీ బస్సులను స్వాధీనం చేసుకుని విజయవాడలోనే పలుచోట్ల రోడ్డుమీదుగా బయలుదేరి రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు.

దారిలో రిజర్వేషన్లను అనుకూలంగా తరగతులు బహిష్కరించిన ఎస్. ఆర్. ఆర్. కాలేజి విద్యార్థులు కాలేజి అవరణంచుట్టు బయటికి వస్తూండగా పోలీసులు తోక్యం చేసుకుని ఉరుగు కర్రలు ఎదురు పడకుండా ఘర్షణను నివారించడానికి కాలేజి గేటు కొద్ది సేపు మూసివేశారు. [illegible] కళాశాల విద్యార్థులు, సిద్ధార్థ మహిళా కాలేజీ, లయోలా, శాతవాహన, శారద, సిద్ధార్థ న్యాయ కళాశాల, పాలిటెక్నిక్ తదితర కాలేజీల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సిటీబస్సుల మెరపుసమ్మె

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 13: : సిటీబస్సులు బుధవారం 11-12 మధ్య 1 గంటసేపు మెరపు సమ్మె చేశారు.

ఆందోళన చేస్తున్న విద్యార్థులు తమపై చేయిచేసుకొన్నారని ఆరోపిస్తూ కొందరు బస్సులు నిలిపివేయడంతో, వారికి మద్దతుగా తక్కినవారుకూడా తమ వాహనాలను ఆపివేసారు.

తమకు రక్షణ లేనిదే బస్సులు నడపడం సాధ్యంకాదని సిబ్బంది పట్టుబట్టారు.

ఆర్. టి. సి. పోలీసు అధికార్లు సిబ్బందికి నచ్చచెప్పారు. నిర్దిష్టమైన ఫిర్యాదులు, కేసులపై తగిన చర్య తీసుకొంటామని పోలీసు అధికార్లు హామీ ఇచ్చారు.

ఆందోళన చేస్తున్న విద్యార్థులు రోజూకొన్ని బస్సులను 'హైజాక్' చేస్తున్నారు.

తాము పోయే రూట్లలో విద్యార్థులు బస్సుల్లో ప్రయాణించడంమేగాక, వేరే పోట్లకు మళ్లించుకొనిపోతూండటంవల్ల సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బుధవారం విద్యార్థులు 8 బస్సులను 'హైజాక్' చేసినట్లు ఆర్. టి. సి. అధికార్లు తెలియ జేసారు.

క్రొంతసేపు 'సమ్మె' తదుపాత తిరిగి నగరంలో సిటీ బస్సు సర్వీసులు పునరుద్ధరింపబడ్డాయి.

హైజాక్‌లలోను, విద్యార్థులు అధిక సంఖ్యలో బస్సుల్లోకి రచ్చేస్తూండటంతోను మామూలు ప్రయాణీకులు కొంత ఇబ్బందులకు గురవుతున్నారు.

ఆర్.టి.సి.బస్సుదోపిడీ

గిద్దలూరు, సెప్టెంబరు 13: నవవార్త):రాష్ట్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో గిద్దలూరు డిపోకు చెందిన గిద్దలూరు, హైదరాబాదు బస్సును ఆదివారం రాత్రి కొందరు దుండగులు దోపిడీచేశారు. ఈ దోపిడీలో దాదాపు లక్ష రూపాయల ఆస్తి దుండగుల పాలైనట్లు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

ఆదివారం రాత్రి 8 గంటలకు గిద్దలూరు తుంమెళ్ల మార్కాపురం మార్గాన్ల మీదుగా హైదరాబాదు వెళ్లే ఆర్. టి. సి. సెమీలక్జరీ బస్సు 30 మంది ప్రయాణికులతో బయలుదేరింది. బస్సు రాష్ట్ర మండలం పలుగూటిపల్లి స్టేజి దాటుంగానే అదేబస్సులో ప్రయాణికుల మాదిరిగా ప్రయణిస్తున్న ఆయిదుగురు వ్యక్తులు లేచి ఇద్దరు ఒకరు డ్రయివరు మరోకరు కండక్టర్ల వద్దకు పోయి బస్సును ఆపవలసిరదిగా కత్తులు వీపులపై పెట్టి బెదిరించటంతో బస్సును ఆపటం జరిగిందని మిగిలిన ముగ్గురు వ్యక్తులు ప్రయాణికుల వద్ద నున్న 52 నవర్ల బంగారు ఆభరణాలు నాలుగువేల రూపాయలు నగదు, దోచుకొని పరిపోయినట్లు తెలుస్తున్నది.

దుండగులు గిద్దలూరు బస్సు స్టేషన్‌లోనే కంభం వరకు ఒక్కొక్క టికెట్ పెట్టిన ఎవరి టికెట్ వారే కొన్నారని కండక్టర్ సయ్యద్ అజీజ్ చెప్పాడు. దుండగులు 25 సంవత్సరాల వయస్సు వారై వుంటారని నలుగురు గల్లీ అడ్డ పంచలు గల్లీ బొక్కాలు ధరించగా ఒకరు మాత్రం ప్యాంటు షర్టు వేసుకున్నట్లు ప్రయాణీకులు చెప్పారు.

యీదోపిడీ ముతా వేరే ప్రాంతానుండి వచ్చిన వారు కాదని గిద్దలూరు కొమరోలు మండలాలకు చెందినవారై వుంటారని వారిలో కొందరు కొమరోలు ప్రభుత్వ జూనియర్ కాలేజీ పూర్వపు విద్యార్థులు అయివుంటారని ఒక ప్రయాణీకురాలు తెలిపారు.

బస్సుదోపిడీ సమాచారం ఉన్నతాధికారులకు సంపటంతో వెంటనే మార్కాపురం డి. యస్. పి. శ్రీ టి. కోటిరెడ్డి గిద్దలూరు సి. ఐ. శ్రీ టి. అంజయ్యలు దోపిడీ ప్రాంతాన్ని సందర్శించి ప్రయాణికులనుండి దోపిడి వివరాలు సేకరించటం జరిగింది.

దుండగులు బస్సు దోపిడి అనంతరం దిగిపోతు తాము కొండపల్లి సీతారామయ్య దళానికి చెందిన వారమని సీతారామయ్య తమ్ముడనని నాపేరు రంజీత్ అని తాము, యీ పైకం పేదలకు పంచగలమని అంటు కండక్టర్‌తో బస్సు ఛార్జీలు వెంచినారు, మీ అంతుచూస్తాము అని చెప్పినట్లు కూడ తెలుస్తున్నది.

పండ్లబేరంలో ప్రాణాలుపోయాయి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 13: జామపండ్లు కొనేందుకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటన బుధవారం పాతనగరంలో జరిగింది. తూర్పుమండలం డిప్యూటి పోలీస్ కమిషనర్ శ్రీ ఆర్. సీతారామారావు కథనం ప్రకారం ముర్దానగర్‌కు చెందిన శ్రీ సర్వర్‌ఖాన్(30) జామపండ్లు కొనేందుకు మొఘాంజామార్కెట్ వద్దకు వెళ్లి శ్రీ మన్‌పూర్ అనే పండ్ల వర్తకునితో రేటు విషయంలో బేధాభిప్రాయం వచ్చి ఘర్షణకు దిగారు. ఘర్షణలో కోపోద్రిక్తుడైన పండ్ల వ్యాపారి శ్రీ మన్‌పూర్ సర్వర్‌ఖాన్‌ను కత్తితో పొడిచి హత్య చేసినట్లు తెలిపారు. తీవ్రంగా గాయపడిన సర్వర్‌ఖాన్‌ను చికిత్సకోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా ఉదయం పది గంటలకు మరణించినట్లు పోలీసులు తెలిపారు.

సుల్తాన్‌బజార్ ఎ.సి.పి. శ్రీ వెంకటేశ్వరరావుపర్యవేక్షణలో అప్జల్‌గంజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం.రామిరెడ్డి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు

బొబ్బిలిరాజా - సుదర్శన్70,రాజేశ్వర్, వెంకటేశ,మీరాడీలక్స్,లక్ష్మీకళ, మేనక,రాఘవేంద్ర,సత్యం, కోదాండ,శ్రీదేవి,నవరంగ్, శ్రీనివాస(ఉప్పల్),మిలన్, శ్రీనివాస(రామచంద్రాపురం)
ఇరుగిల్లుపొరుగిల్లు - సుదర్శన్35, ప్రశాంత్,మీరా,శోభన, సురేష్,ద్వారకామాయి,రాజధాని, జ్యోతి(రామచంద్రాపురం)
సాహసఘట్టం - తారకరామ, అమరావతి,మనోహర్,గంగ, శ్రీరమణ,శీష్‌మహల్
కొండవీటిపులి - సప్తగిరి, అజంతా,రామచంద్ర, శ్రీకృష్ణచిత్రమందిర్(ఉప్పల్)
ఇద్దరూఇద్దరే - ఓడియన్,అంజలి
మామాశ్రీ - శ్రీనివాస,సుష్మ
నాయకురాలు - పల్లవీడీలక్స్
బుజ్జిగాడిబాబాయి - సుబాష్
నేటిదౌర్జన్యం - దీపక్,రాధిక
మగాడు - సంధ్య70,షాథియేటర్
కొదమసింహం - దేవి70
అంజలి - సంధ్య35
కర్తవ్యం - శాంతి,ఆరాధన, అంబా,శ్యామ్
ముద్దులమేనల్లుడు - స్వామి
20వ శతాబ్దం - శ్రీలక్ష్మి
పున్నమినాగు - వెంకటాద్రి
మనసుమమత - రామ్

హిందీ

జాన్‌లడాదేంగే - రామకృష్ణ70, నటరాజ్,రామా
కార్నామా - పరమేశ్వరి
పాప్‌కికమాయి - అల్కా
దూధ్‌కాకర్జ్ - జమ్మద్,గోకుల్
సైలాబ్ - గీత(రామచంద్రాపురం)
ఆషిఖి - వెంకటరమణ,సూరజ్
క్రోధ్ - ప్యాలస్
ఆజ్‌కాఅర్జున్ - రామకృష్ణ35
ఘాయల్ - సంతోష్,విమల్, తిరుమల,నర్తకి
దిల్ - సప్న
అమీర్‌గరీబ్ - లత
మర్ద్ - మంజు
గిరఫ్తార్ - మహేశ్వరి
ఖుర్బానీ - రాజాడీలక్స్

ఇంగ్లీషు

మర్డర్‌రాక్ - స్కైలైన్,లాంబా
డైమండ్స్‌ఆఫ్‌కిలిమంజారో - స్టెర్లింగ్
బ్లైండ్‌అల్లే - షాలిమార్, రాజ్యలక్ష్మి(ఉప్పల్)
దిగన్స్‌ఆఫ్‌నవరోన్ - ఆనంద్
వైట్‌గేమ్స్ - కమల్
రివెంజ్ - సూర్య70,సంగీత70
దిడెల్టాఫోర్స్ - కుమార్70
దికాంక్లేవ్ - లైట్‌హౌస్

మలయాళం

విడియోషాబ్ - పద్మావతి

ఉర్దూసంఘటలు

తెలుగు

సాహసఘట్టం - సుభాష్
మామాశ్రీ - సంధ్య70
ఇద్దరూఇద్దరే - వెంకటరమణ
ఇరుగిల్లుపొరుగిల్లు - రామకృష్ణ35
కొండవీటిపులి - మహేశ్వరి
మగాడు - శాంతి
కర్తవ్యం - సంధ్య35
నాయకురాలు - దీపక్
జగదేకవీరుడుఅతిలోకసుందరి - ఓడియన్
అంజలి - ఆరాధన
మనసుమమత - శ్రీనివాస

హిందీ

దూధ్‌కాకర్జ్ - కుమార్70
ఆషిఖి - ఆనంద్
జంగిల్‌లవ్ - పరమేశ్వరి
జీవన్‌ఏక్‌సంఘర్ష్ - సప్న
జవానీజిందాబాద్ - సంతోష్
సాహెబ్‌బాద్ - రాజాడీలక్స్

శంగ్లీషు

దిఅన్‌టచబుల్స్ - సంగీత70

నకిరేకల్ పార్లమెంటుసభ్యుని శ్రమదానం

నకిరేకల్, సెప్టెంబరు 13:

మిర్యాలగూడ పార్లమెంటు సభ్యుడు శ్రీ బి.ఎన్.రెడ్డి గత ఆదివారంనాడు నకిరేకల్ వీధుల్లో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ కార్యకర్తల సహకారంతో గ్రామపంచాయితీ కార్యాలయం నుండి శివాలయం వరకు గుంటలను మట్టితో పూడ్చి రోడ్లను చదును చేసి నడవడానికి వీలుగా చేశారు. ఈకార్యక్రమంలో తుంగతుర్తి శాసనసభ్యుడు శ్రీ అర్.దామోదర్‌రెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జి.బాలయ్య, మాజీ మంత్రి శ్రీ గుత్తామోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ బి.ఎన్.రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన వీధులను ప్రజలు స్వచ్ఛందంగా బాగుచేసుకోవాలని, దుకాణదారులు వారి దుకాణాలముందుకూడా స్వచ్ఛందంగా బాగు చేసుకోవాలని, ఇందుకు అవసరమయితే ఎన్.ఎస్.యు.ఐ కార్యకర్తలు సహకరిస్తారని ఆయన తెలిపారు. దీనిని ఆదర్శంగా తీసుకొని మిగిలిన గ్రామాలవారు కూడా శ్రమదానంతో అభివృద్ధి పరచుకోవాలని శ్రీ రెడ్డి చెప్పారు. తన పార్లమెంటు నియోజకవర్గంలోని మిగిలిన ప్రాంతాలను కూడా ఆయా శాసనసభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపడతామని, అంతా కలిసి ఒకరోజు వెచ్చించి ప్రోత్సాహం ఇస్తే ఆ తరువాత ప్రజలు కొనసాగిస్తారని ఆయన అన్నారు.

నకిరేకల్‌లో నిర్దిష్టస్థలాన్ని ఎంపిక చేసి అక్రమ ఆక్రమణలను తొలగించి మార్కెట్‌ను క్రమబద్ధం చేయాలని యోచిస్తున్నానని, ఎన్.ఎస్.యు.ఐ కార్యకర్తలు గ్రామంలో చెట్లునాటే కార్యక్రమం కూడా చేపట్టారని ఆయన వివరించారు.

అంతకుముందు ఆయన మూసీ ప్రాజెక్టు సందర్శించి విరిగిన గేటును, దానిస్థానంలో బిగించిన కొత్త గేటును పరిశీలించారు. ప్రాజెక్టులోని నీరును పద్నాలుగు చెరువులలో నింపినప్పటికి మిగిలిన నీరంతా వృధాగా పోవడంతో రైతాంగం ఇబ్బందులలో పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకముందు కూడా నీరు వచ్చే అవకాశాలు ఉన్నందున మరోసారి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని శ్రీ రెడ్డి అధికారులను కోరారు. కోటి రూపాయల అంచనా వ్యయంతో పాత గేట్ల స్థానంలో క్రొత్త గేట్లను వేసే ప్రతిపాదన ఉన్నట్లు తెలిసిందని, వెంటనే దానిని అమలు చేయాలని ఓలోగా మరోసారి గేటువిరిగి పోయే ప్రమాదం రాకుండా మిగిలిన గేట్లను పటిష్టం చేయాలని శ్రీ బి.ఎన్.రెడ్డి కోరారు. ఈ విషయం తానుకూడా ముఖ్యమంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగుచర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

మూసీగేటు విరిగినప్పుడు వరదల్లో కొట్టుకుపోయి మరణించిన వల్లభాపురం గ్రామానికి చెందిన శ్రీ నాగయ్య కుటుంబాన్నికూడా పార్లమెంటు సభ్యుడు పరామర్శించి ఐదువందల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వపరంగా లభించే నష్టపరిహారాన్ని ఇప్పించేందుకు, మృతుని భార్యకు జీవనోపాధిని కల్పించేందుకు తాను కృషి చేస్తానని శ్రీ బి.ఎన్.రెడ్డి హామీ ఇచ్చారు.

టోక్యో యోగసదస్సుకు వెంకటరెడ్డి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 13: 18వ అంతర్జాతీయ పారాసైకాలజీ సదస్సు జపాన్‌లోని టోక్యోలో ఈ నెల 15వ [illegible]తుంది, ఈ సదస్సులో

"వక్తాలు-స్వేచ్ఛ-ముక్తికి వంతెన" అనే అంశంపై మాట్లాడటానికి అతిథి ఉపన్యాసకులుగా రాష్ట్ర ప్రభుత్వం స్థానిం. చిన వేమనయోగ పరిశోధనాలయం సంచాలకులు, యోగమహోపాధ్య శ్రీ ఎం.వెంకటరెడ్డి వెళుతున్నారని వేమనయోగ పరిశోధనాలయం కార్యనిర్వాహక అధికారి శ్రీ ఎస్.జనార్దన్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ప్రపంచదేశాలకి అన్ని దేశాలనుండి దాదాపు 500 మంది ప్రతినిధులు వస్తున్నారని, మన దేశంనుండి శ్రీ ఎం.వెంకటరెడ్డి ఒక్కరినే ఆహ్వానించారని ఆయన తెలిపారు. శ్రీ వెంకటరెడ్డి వేమన యోగ పరిశోధనాలయం స్థాపకులు శ్రీ రామానందయోగితో కలిసి 8 శతాబ్దాలు రాష్ట్రంలో విజ్ఞాన యోగ వ్యాప్తికి కృషి చేశారు. ఒకటిన్నర దశాబ్దంనుండి రాష్ట్ర యోగరంగంలో అనేక పదవులు నిర్వహించారు. వీరు ఐదు ప్రామాణిక యోగ శాస్త్ర గ్రంథాలను వ్రాశారు. హఠరత్నావళి, వేమ:యోగం, తెలుగు యోగులు, సర్వశాస్త్రమంజరి, యోగాభ్యాసం వీరు రచించారు.

సూపర్‌ఫాస్ట్ రైళ్లలో ఉద్యోగులకు ప్రయాణం అనుమతించాలి

ఆదోని, సెప్టెంబరు 13: ప్రభుత్వ, స్థానిక సంస్థలలో పనిచేసే సిబ్బంది సీజను టికెట్లు కలిగి గుంతకల్లు ఆదోని, ఆదోని గుంతకల్లుకు రైలు ప్రయాణం చేసే వారిని సూపర్ ఫాస్ట్ రైళ్లలో ప్రయాణం చేయుటకు అనుమతించాలని ఉద్యోగులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ఆదోని గుంతకల్లు మీదుగ వెళ్లే రైళ్ళు ఆలస్యంగా రావడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర స్థానిక సంస్థలలో పనిచేయు సిబ్బంది తమ తమ ఆఫీసులకు ఆలస్యంగా వెళ్ళడం జరుగుతూందని, 1081 రైలు ఆదోని మీదుగ గుంతకల్లుకు 10-15 లేక 10-25 గంటలకు చేరడంతో ఆఫీసుకు లేటుగా వెళ్లాల్సివస్తూందని, అదే కాలంలో ఆదోని మీదుగ గుంతకల్లు వద్ద కర్నూలుక ఎక్స్‌ప్రెసు 9-30 గంటలకు చేరడంతో ఆఫీసులకు సకాలంలో పోవడం వీలు అవుతుంది. రాత్రి నడిచే రైళ్ళు ఆలస్యం కావడంతో గుంతకల్లు నుంచి ఆదోని పోవడం తమ ఇండ్లకు చేరుకోవడం చాలా ఆలస్యం అవుతూందని లఫీసులు సకాలంలో చేరుకోడానికి సూపర్‌ఫాస్ట్ రైళ్ళలో ప్రయాణించుటకు అనుమతించాలని వారు విజ్ఞప్తి చేశారు. సీజను టికెటుపై సర్‌ఛార్జి 25 శాతం చెల్లించుటకు వారు అంగీకరిస్తున్నారు.సీజను టికెటు రు. 69, 25 శాతం సర్‌ఛార్జి రు. 17 చెల్లించటానికి తమ అంగీకారాన్ని తెలుపుతున్నారు. సీజను టికెటులో సూపర్‌ఫాస్ట్ (కర్నూలుక ఎక్స్‌ప్రెస్) రైలులో ప్రయణించుటకు రైల్వే అధికారులు అనుమతించాలని వారు కోరారు. (కం)

యువజన కాంగ్రెసు కృతజ్ఞతలు

కాంగ్రెసు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక సంవత్సరంపాటు యువనాయకులు రాష్ట్రంలో కాంగ్రెసుపార్టీ ప్రతిష్ఠ ఇనుమడించుటకు ఇందిరాగాంధీ విజయరథంలో రాష్ట్రంలో అన్ని జిల్లాలు పర్యటించి తె.దే. పార్టీ అవిశితిని బయటపెట్టిన శ్రీ హనుమంతరావు రాష్ట్ర కాంగ్రెసు పార్టీ అధ్యక్షులుగా నియమించిన సందర్భాన ఆదోని యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దేవిపెట్టి ప్రకాష్, కాంగ్రెసు కౌన్సిలరు శ్రీ పి. అతావుల్లా తమ శుభాకాంక్షలను వ్యక్తం చేశారు. అట్టి అవకాశం కల్పించిన మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకి, ముఖ్య మంత్రి శ్రీ డా.చెన్నారెడ్డికి, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డికి పట్టణ యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీదేవి ప్రకాష్, మున్సిపల్ కౌన్సిలరు శ్రీ పి. అతావుల్లా శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ హనుమంతరావు సారధ్యంలో కాంగ్రెసు (ఐ) పార్టీ అన్నివిధాల అభివృద్ధి చెందగలదని వారు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. (కం)

అనంతపురంజిల్లా బుక్కరాయసముద్రం మండలంలోని నీలంపల్లి గ్రామంలో ఫ్యాక్ట్ ఎరువుల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన చిన్నసదస్సులో ముఖ్య అతిథిగాపాల్గొన్న ఉద్యానవనశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ జి. భాస్కరరావు ప్రసంగిస్తున్న దృశ్యం. వేదికపై అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ ఎం. జహీరుద్దీన్, వ్యవసాయశాఖ అధికారి శ్రీ హెచ్. అబ్దుల్‌గఫూర్ ఉన్నారు.

నంద్యాలపట్టణ తెలుగుదేశం పార్టీ ప్రచారకార్యదర్శి శ్రీ సూరిబాబు

నంద్యాలపట్టణ తెలుగుదేశంపార్టీ ప్రచారకార్యదర్శిగా సూరిబాబు

నంద్యాల, సెప్టెంబరు 13: నంద్యాల పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శిగా శ్రీ సూరిబాబును కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కన్వీనర్ శ్రీ ఎన్.ఎస్.డి. పరూఖ్ నియమించారు. తెలుగుదేశం ఆవిర్భవించిన పుట్టినుండి పార్టీలో పట్టణ కార్యదర్శిగా పనిచేశారు. మొదటినుండి వీరు తెలుగుదేశం ఎన్.టి.ఆర్ అభిమాని. ఈ పార్టీ అభివృద్ధికి ఆయన అవిరళకృషి చేశారు.

బాలికపై అత్యాచారం

జగిత్యాల, సెప్టెంబరు 13:(నవవార్త) సారంగపూర్ మండలం బీర్‌పూర్ గ్రామంలో పద్మ (11) అనే బాలికపై అదే గ్రామానికి చెందిన ఎస్.గంగాధర్ అత్యాచారం జరిపాడని దర్మపురి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కోటిరెడ్డి తెలిపారు. పద్మను వైద్య చికిత్సకై పంపి నిందితుడ్ని అరెస్ట్ చేసినట్లు ఆయన అన్నారు. (కం)

దినఫలం

శుక్రవారం
14-9-1990
గంటల పంచాంగం

శ్రీ ప్రమోదనామ సం. భాద్రపదమాసం, బ. దశమి: శుక్రవారం.

1990వ సంవత్సరం సెప్టెంబర్ 14, శుక్రవారం, శుక్ర: బ. దశమి: ప. 9-48, పున: రా. 8-13, వర్జ్యం : ప. 8-36 మొదలు 10-09 వరకు. తె. వర్జ్యం: 4-03 మొదలు 5-37 వరకు.

1990వ సంవత్సరం సెప్టెంబర్ 15, శనివారం, శని: బ. ఏకాదశి: ప. 8-26, పుష్యమి: సా. 7-43, వర్జ్యం: లేదు.

మేషం : ధనలోపంలేదు. వ్యాపారలోపం లేదు. ఉద్యోగరీత్యా యిబ్బందులు లేకపోవు. జాగ్రత్తగా వ్యవహరించాలి. బంధువులు రానున్నారు.

వృషభం : శుభదాయకం. మీ ఆరోగ్యమందు పెంపు చేకూరుట గమనించదగిన అంశం. సుఖశాంతులున్నాయి, యత్న కార్యసిద్ధి.

మిధునం : సభామర్యాద యున్నది. రావలసినడబ్బు సమయానికి అందగలదు. మిత్ర సహాయమున్నది. రాజకీయంగా అనుకూలమే.

కర్కాటకం : వ్యవహారరీత్యా అనుకూలం. వ్యాపారం చేసేలాగైతే మేలున్నది. వృత

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
11.50% ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం-2010 (శ్రేణి జారీ)
రూ.96,76,00,000/-ల సేకరణ

ప్రకటిత మొత్తం: రూ.96,76,00,000/-

ప్రతి రూ.1000-00లోనుబాండుకుజారీవిలువ రూ. 1000-00

కాలపరిమితి: 20సంవత్సరములు

ఋణదరఖాస్తులస్వీకరణకాలం: 17-9-1990 తేదీనాడు పనివేళలలో ప్రారంభమై ప్రకటిత మొత్తం సేకరణ పూర్తికాగానే ముందుగా తెలియజేయకనే సేకరణ నిలిపివేయబడును.

పై ఋణమునిమిత్తం పెట్టబడులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. పూర్తివివరాలను మీ దగ్గరలోని ప్రభుత్వ వ్యవహారాలు నిర్వహించే రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలు, జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, జిల్లాట్రెజరీ మరియు సబ్-ట్రెజరీ కార్యాలయాల నుండి పొందవచ్చును.

(సం.) జె. సత్యనారాయణ, ఐ.ఎ.ఎస్.,
ప్రధానకార్యదర్శి,
ఆర్థిక మరియు ప్రణాళిక విభాగం,
(ఆర్థిక విభాగం, డబ్ల్యు అండ్ ఎం.)

తెలుగువిభాగం: 514/AD1/C2/00

ఒక సీసాసీటికోసం షాలన్ శిబిరంలో ఘర్షణకు దిగిన ఆసియావాసులు

RAILWAY RECRUITMENT BOARD

IRISET COMPLEX, TARNAKA ROAD, LALLAGUDA, SECUNDERABAD-500017

NOTIFICATION OF RESUITS OF WRITTEN EXAMINATION

The Roll numbers of candidates who have been declared as qualified for interview on the basis of written examination conducted by this Railway Recruitment Board are furnished below. They have already been advised individually to attend the Interview in this office with original certificates on the dates shown against the category. Qualified candidates who did not receive the call letters may obtain details from this office.

EMPLOYMENT NOTICE NO.4/90

CATEGORY NO.4: App. Senior Draftsman(S&T) - written examinations held on 12.08.90 and interview fixed on 26.09.90

Roll Numbers:

Scheduled Caste: 410018, 022, 041, 049, 080, 087, 092, 098.

Scheduled Tribe: 420001, 003, 005, 006, 007.

Unreserved: 430019, 069, 101, 176, 235, 296, 335, 365, 394, 436, 506, 511, 553, 601.

(Total Twentyseven candidates only)

CATEGORY No.6: App.Permanent Way Inspector Gr.III - Written examination held on 19.08.90 and interview fixed on 25.09.90.

Roll Numbers:

Scheduled Caste: 610019, 065, 124, 185, 226, 302, 324, 343.

Scheduled Tribe: 620004, 018, 021, 024, 027, 038.

Unreserved: 630238, 0308, 0678, 0724, 0829, 0849, 0861, 0953, 1181, 1205, 1288, 1340, 1343, 1472, 1672, 1696, 1758, 1796, 1802, 1857, 1897, 1948, 2370, 2590, 2672, 3068, 3071, 3223.

(Total fortytwo candidates only)

CATEGORY: No.8: Mechanics/Train Examiners/Elec. Chargeman 'B' written examination held on 12.08.90 and interview fixed on 24.09.80

Roll Numbers:

Scheduled caste: 810001, 006, 015, 018, 021, 022, 028, 035, 045, 049, 051, 058, 123, 133, 148, 160, 199, 203, 218, 229, 263, 265, 274, 278, 295, 297, 302, 303, 305, 307, 330, 335, 341, 342.

Scheduled Tribe: 820001, 002, 003, 004, 005, 007, 008, 010, 011, 012, 013, 014, 015, 016, 017, 018, 019, 020, 024, 025, 026, 027, 031, 032.

(total fiftyeight candidates only)

B.KRISHNA MOHAN,
CHAIRMAN/RRB/SC.

No.RRB/SC/Advt/90-91/Vol.III.

OIL & NATURAL GAS COMMISSION
Nurture the quality culture

Krishna-Godavari Project,
RAJAHMUNDRY

No. CE/198/Advt/90-91, dt. 11-9-1990

టెండరు నోటీసు

ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు రిజిష్టర్డు/అనుభవంగల కంట్రాక్టర్ల నుండి పి.డబ్ల్యు.డి. "8" ఫారములో సీల్డు ఎటం టేబు టెండర్లు కోరబడుచున్నవి.

	పని పేరు	కాల పరిమితి (నెలలో)	టెండరు జారీచేయు తేది	టెండరు స్వీకరించు ఆఖరు తేది	టెండరు తెరచు తేది
	ఎ. అంచనా విలువ బి. ధరావతు సొమ్ము సెం. సి. సెక్యూరిటీ డిపాజిట్ డి. టెండరు ఫీజు				
1	2	3	4	5	6
1.	పశ్చిమగోదావరిజిల్లాలోని నర్సాపురం-డి డిల్‌సైటు వద్ద లోపల పటిష్టంచేయుట ఎ) రు. 786252/- బి) రు. 19656/- సి) రు. 46813/- డి) రు. 100/-	1 నెల	14.9.90 నుండి 28.9.90 వరకు	1.10.90	1.10.90
2.	కృష్ణాజిల్లా, అంగలూరు-1 డిల్‌సైటు వద్ద 500 ఎం.ఎం వ్యాసంగల బోర్డు కాస్ట్-ఇన్-సీటు పైల్స్ మరియు పైల్ కాప్‌ను నిర్మాణముచేయుట ఎ) రు. 834558/- బి) రు. 20864/- సి) రు. 49228/- డి) రు. 100/-	30 రోజులు	14.9.90 నుండి 28.9.90 వరకు	1.10.90	1.10.90

టెండరు డాక్యుమెంట్లు, కంట్రాక్టు నిబంధనలను చీఫ్ ఇంజనీరు (సివిల్) ఓ.ఎన్.జి.సి., రాజమండ్రి-533103 వారి ఆఫీసు నుండి పనివేళికి పై తెలిపిన టెండరు ఫీజును ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్, ఓ.ఎన్.జి.సి., రాజమండ్రి వారి పేర్న క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు లేదా జాతీయ బ్యాంక్‌పై క్రాస్ చేసిన డిమాండ్ డ్రాఫ్టు ద్వారా జమచేసి పొందవచ్చును. ఏ కారణం చూపకుండా ఏ టెండరునైననూ లేదా అన్ని టెండర్లను నిరాకరించే హక్కు రిజర్వు చేసుకోబడినది. అనర్హతగల కంట్రాక్టర్లు తమ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్, జాతీయ బ్యాంకు నుండి సాల్వెన్సీ సర్టిఫికేట్‌ను మరియు అనుభవం సర్టిఫికేట్‌ను టెండరు పేజ్లకోసం పంపే దరఖాస్తుతో జతపర్చాలి. పోస్టులో టెండరు పేపర్లు పంపబడవు.

మృత్యుముఖంలోకువాయిట్

మనామి, సెప్టెంబరు 13: నిన్నమొన్నటి వరకు ప్రపంచంలోనే ధనికదేశంగా నిలిచిన కువైట్ నేడు "అంతరిస్తున్న దేశం" అవుతోందా? ఇరాక్ ఆక్రమణ అనంతరం అక్కడి నుండి శరణార్థులుగా వస్తున్నవారు అవుననే అంటున్నారు.

ఇరాకీ సైనికుల కంటబడకుండా ఉండడం కోసం అక్కడ ఉన్న పాశ్చాత్యులు నానాపాట్లు పడుతున్నారు. ఆహారం అతి అరుదుగా లభించే పదార్థంగా మారింది. విద్యుత్, నీటికొతలు చాలా తరచుగా అమలుఅవుతున్నాయి. బయటి ప్రపంచంతో సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. ప్రభుత్వ ప్రైవేటు భవంతులను ఇరాకీ సైనికులు ఆక్రమించుకొన్నారు. ప్రతివారు భయం కౌగిట చిక్కుకున్నారని ఇటీవల కువైట్ వదిలివచ్చిన భారతయుడొకరు చెప్పారు.

రాత్రివేళల్లో తుపాకీ చప్పుళ్లు, గ్రైనేడ్ పేలుళ్లు సర్వసాధారణమయ్యాయి. పగటి పూట అక్కడక్కడ ఇరాకీ సైనిక వాహనాలు కువైట్ రెసిస్టెన్స్ దళాల నుండి దాడులు ఎదుర్కొంటున్నాయి.

కువైట్ రెసిస్టెన్స్ దళాల దాడులు, అంతర్జాతీయ పత్రికలు అధికంగా ఉన్నప్పటికీ 19వ రాష్ట్రంగా ప్రకటించుకున్న కువైట్‌పై ఇరాక్ పట్టు క్రమంగా బిగుస్తోంది. ఇరాకీ దళాలు బహిరంగంగా కాల్పులు జరుపుతూ, మూకుమ్మడి అరెస్టుచేస్తున్నారని బహ్రయిన్‌నుండి కువైట్ రాయబారి చెప్పారు. విదేశీయులకు ఆతిథ్యం ఇచ్చినట్లు కనబడిన ఎవరినైనా మృత్యువు వరిస్తోంది. ఈ వారాంతంలోగా తమ వద్దవున్న ఆయుధాలన్నింటిని అప్పగించాలని ఇరాక్ ప్రభుత్వం ప్రజలను హెచ్చరించింది.

కువైట్‌లో వీధుల, కూడలులపేర్లు కూలిపోతున్నాయి. కువైట్‌లో ఇరాక్ అనుకూల పత్రిక అన్‌నిదాతప్ప మిగిలినవి వెలుగుచూడడం లేదు. క్రమంగా కువైట్‌లోకి ఇరాకీయులను తరలించి శాశ్వత నివాసాలను ఏర్పాటుచేస్తోంది. సుమారు 5 లక్షల మంది ఇరాకీలకు కువైట్ గుర్తింపుకార్డులను ప్రభుత్వం జారీచేసిందని కువైట్ ప్రవాసప్రభుత్వం పేర్కొంది. ముస్లిం పవిత్రస్థలాలైన మసీదులను కూడా ఇరాకీ దళాలు వివరకు బ్యారక్‌లుగా మార్చి వేస్తున్నాయి.

మానవ కవచాలుగా వాడేనిమిత్తం వ్యూహాత్మక కేంద్రాలకు ఇరాక్ తరలించిన పాశ్చాత్యుల సంఖ్య ఇంకా అగమ్యగోచరంగానే ఉంది. వారి సంఖ్య వందల్లో ఉంటుందని శరణార్థులు చెప్పారు. మహిళలు, పిల్లలు దేశం విడవడానికి అనుమతించిన ఇరాక్ ప్రభుత్వం అమెరికా పురుషులను మాత్రం తప్పించుకోనియ్యడం లేదు. ఇరాకీసైన్యం బారినపడకుండా తప్పించుకుందామనుకున్న ఒక అమెరికన్ ఇటీవల పోలీసు కాల్పులకు గురయ్యాడు.

నాభర్త క్షేమంగా బయటపడితే అదేవదివేలు అని ఒక భారతీయ మహిళ కన్నీళ్లతో చెప్పింది. కొద్దిపాటిగా దొరికే వస్తువుల ధరలు ఆకాశానంటడంతో సుమారు 2 లక్షలమంది వరకు వున్న భారత, పాకిస్తానీయుల పరిస్థితి దయనీయంగా ఉంది. మా పిల్లలకు పెట్టడానికి బియ్యం తప్ప ఇంకా ఏమీలేవు. అని ఒక తల్లి చెప్పింది.

గోర్బచెవ్ రిజ్‌కొవ్ విభేదాలు

మాస్కో, సెప్టెంబరు 13: ఆర్థిక సంస్కరణలపై సోవియట్ అధ్యక్షులు మిఖాయిల్ గోర్బచెవ్, ప్రధానమంత్రి నికొలాయ్ రిజ్‌కొవ్ తలపడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

సోవియట్ యూనియన్ సుప్రీం సోవియట్ సమావేశం రెండవ రోజున వీరిద్దరి మధ్య ఘర్షణ అనివార్యమైనట్లుగా కనిపిస్తున్నది. ఆర్థిక సంస్కరణల కార్యక్రమాన్ని ప్రతిపాదించిన రిజ్‌కొవ్‌పై మితవాద, అతివాద పక్షాల నభ్యర్థిద్దరు దాడి చేశారు. అధ్యక్షులు గోర్బచెవ్, రష్యా పార్లమెంటు అధ్యక్షులు బొరిస్ యెల్త్సిన్‌లు బలపరిచిన కార్యక్రమాన్ని విమర్శించేదిగా రిజ్‌కొవ్ నివేదిక వున్నట్లు భావిస్తున్నారు.

బడ్జెట్ లోటు తగ్గింపు, ధరల సంస్కరణలకు సంబంధించిన కార్యక్రమాలపై విభేదాలు తగ్గించేందుకు ప్రయత్నించిన కొన్ని విభేదాలు అలాగే వున్నాయని చెప్పారు. తన ప్రభుత్వ మార్కెట్ ఆర్థిక విధానాన్ని అమలు పరచటాన్ని బలపరచనట్లయితే తనను పదవి నుండి తొలగించాలని రిజ్‌కొవ్ కోరారు. మార్కెట్ ఆర్థిక విధానాన్ని ప్రవేశపెట్టేందుకు పార్లమెంట్ తీసుకునే చర్యలపై సోవియట్ సమాజ భవిష్యత్ స్వరూపం ఆధారపడి వుంటుందని మిఖాయిల్ గోర్బచెవ్ తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

విశ్వదర్శనం

కాంబోడియాలో శాంతికోసంచర్చలుఆరంభం

జకార్తా, సెప్టెంబరు 13: అంతర్జాతీయ సంస్థల, దేశాల ప్రోద్బలంతో కాంబోడియాలో పోరాటం చేస్తున్న వర్గాల మధ్య చర్చలు ఆదివారం ప్రారంభమయ్యాయి. 11 సంవత్సరాల యుద్ధానికి స్వస్తి చెప్పి, శాంతిమార్గాన్ని కనుగొనడంకోసం ఈ చర్చలు మొదలయ్యాయి.

ఇజ్రేల్ నిండా శరణార్థులే!

2000వ సంవత్సరం నాటికి ఇజ్రేల్‌కు పదిలక్షల మంది శరణార్థులు రాగలరని ఇజ్రేలీ ప్రధాని షమీర్ అంచనావేస్తున్నారు. ఈ శరణార్థులలో ఎక్కువమంది సోవియట్ యూదులే!

ఈ శర్తార్థుల కోసం ఆష్కెలాన్, కిర్యాత్ గాట్, స్డెరాత్ పట్టణాలలో 45 వేల ప్లాట్లను నిర్మిస్తున్నారు. ఇవి ఈ సంవత్సరాంతానికి పూర్తి అవుతాయి. వచ్చే ఏడాది మరో 60వేల ప్లాట్ల నిర్మాణం జరుగుతుంది.

1989 నాటికి ఇజ్రేల్ జనాభా 45 లక్షలకు పెరిగింది. ఇందులో యూదులకన్నా ముస్లింల జనాభా రెండు రెట్లు పెరిగింది!

శ్రీకాకుళంజిల్లాలోఋణమేళా

శ్రీకాకుళం, సెప్టెంబరు 13: (నవవార్త) : 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలులో శ్రీకాకుళం జిల్లాకు తృతీయస్థానం లభించిందని జిల్లా కలెక్టర్ శ్రీ రమేష్‌కుమార్ పేర్కొన్నారు. గత జూన్ నెలకు సంబంధించి ప్రగతివివరం అమలులో జిల్లాకు 4వ స్థానం లభించినట్లు కూడా ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం క్రింద 1989-90 సం.లో 7,259 మంది లబ్ధిదారులకు సహాయం అందించాలని లక్ష్యంగా పెట్టుకోగా ఆగస్టు నెలాఖరుకు 10,717 మందికి ఆర్థిక సహాయం అందించినట్లు ఆయన వెల్లడించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లాలోని వివిధ బ్యాంకుల సహకారంతో 1989-90 వార్షిక లక్ష్యాలను అధిగమించి 3,458 మందికి అదనంగా ఆర్థిక సహాయం అందించినట్లు పేర్కొన్నారు. ప్రగతి శాతం 147.50గా గుర్తించారు.

1990-91 సంవత్సరానికి 5 కోట్ల 49 లక్షల 78 వేల రూ. వ్యయంతో 8267 మందికి ఆర్థికసాయం అందించాలని ప్రణాళిక రూపొందించి అమలుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత నెల్లాఖరు వరకు 6,188 మందికి ఆర్థిక సహాయం అందించి 104 శాతం ప్రగతిని సాధించినట్లు ఆయన వివరించారు.

మరుజూరైన పథకాలను సంపూర్ణ చేయడానికి జిల్లాలోని 37 మండలాల్లో మండలస్థాయి కార్యక్రమాలను ఏర్పాటుచేసి లబ్ధిదారులకు వివరించడం జరగనున్నట్లు ఆయన తెలిపారు.

రుణమేళా కార్యక్రమానికి 12వ సాయంత్రం 4 గం.కు కంచిలిలో జిల్లా కలెక్టరు శ్రీ రమేష్‌కుమార్ ప్రారంభోత్సవం చేస్తారు

13 ఉదయం ఇచ్చాపురం మధ్యాహ్నము 2 గం.కు పలాస, 4 గం.కు మందసలలోనూ, 14 ఉదయం 11 గం.కు వజ్రపుకొత్తూరు, 2 గం.కు సంతబొమ్మాళి, 3 గం.కు నందిగాం, 4 గం.కు టెక్కలి, 15 మధ్యాహ్నం 3 గం.కు కోటబొమ్మాళి, 5 కి జలుమూరు, 16 3 గం.కు సారవకోట, 4 గం.కు - 5 గం.కు మెళయాపుట్టి, 17 మధ్యాహ్నం 2 గంలకి వీర మండలం, 3 గం.కు కొత్తూరు, 5 గం.కు భామిని, 18 మధ్యాహ్నం 3కి నరసన్నపేట, 4కి పోలాకి, 5 గం.కి ఆముదాలవలస, 6 గం.కి సరుబుజ్జిలి, 19 ఉదయం 11 గం.కి సీతంపేట, 3 గంటలకు పాలకొండ, 4కి బూర్జ, 5 గం.కి పిరిధుట్టం, 20 ఉదయం 11 గం.కి వంగర, 3 గం.కు రేగిడి ఆముదాలవలస, 4 గం.కు సంతకవిటి, 5 గం.కి రాజాం, 21 ఉ. 9 గం.కి శ్రీకాకుళం, 3 గం.కు ఎచ్చెర్ల, 4 గం.కు పొందూరు, రణస్థలం, 5 గం.కు గార, జి. సిగడాంలలో రుణమేళా జరుగుతుంది.

ఈ రుణమేళా కార్యక్రమాలకు జాయింట్ కలెక్టరు శ్రీ రేమాండ్‌పీటర్, జిల్లా అభివృద్ధి అధికారి, వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు, పరిశ్రమల శాఖ సంయుక్త సంచాలకులు, జిల్లా సహకార శాఖాధికారి, టెక్కలి, పాలకొండ ఆర్.డి.ఓ.లు పాల్గొంటారు. మొత్తం ఈ రుణమేళా కార్యక్రమానికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సమన్వయకర్తగా వ్యవహరిస్తారు.

బలహీనవర్గాల అభివృద్ధికి ఉద్దేశించిన ఈ బృహత్తర కార్యక్రమాలను బ్యాంకర్ల సహకార సహకారాలతో జ.నెం 12 నుంచి 22వ తేదివరకు నిర్వహించనున్నట్లు కూడా ఆయన వెల్లడించారు.

వాణిజ్యవీధి

చక్కెర అందకపోతే ఫ్యాక్టరీలపై చర్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: బహిరంగ మార్కెట్‌లో చక్కెర సరసమైన ధరలకు అందేలా చూడాలని కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాథురాం మిర్దా చక్కెర కర్మాగారాల యాజమాన్యాలను కోరారు. చక్కెర మార్కెట్‌లో లేకుండా చేసిన పక్షంలో ఆ పరిశ్రమపై తీవ్రమైన చర్యలు తీసుకునే దిశగా ప్రభుత్వాన్ని మళ్లించినట్లవుతుందని ఆయన అన్నారు.

భారత చక్కెర కర్మాగారాల సంఘం వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ప్రారంభోత్సవం చేస్తూ ఆ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపట్ల ప్రభుత్వం సానుభూతితో వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏ చర్య తీసుకున్నా అది పరిశ్రమ ఆరోగ్యంగా ఉండడం కోసమేనని ఆయన అన్నారు.

ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, తమిళనాడు, పంజాబ్, హర్యానా, కర్ణాటక, గుజరాత్ వంటి చక్కెర ఉత్పత్తి చేసే రాష్ట్రాలకు చెందిన కార్మిక కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వివిధ వేతన సంఘాల సిఫారసులను అమలు పరచడం ద్వారా వేతనాలలోని వ్యత్యాసాలు తగ్గిపోయాయని భారత చక్కెర మిల్లుల సంఘం సహకార చక్కెర కర్మాగారాల జాతీయ సమాఖ్య, భారత చక్కెర ఉత్పత్తి దారుల సంఘం పేర్కొన్నది. మొదటి వేతన సంఘం సిఫారసులను అమలు పరిచే నాటికి ఉత్తర, దక్షిణాది రాష్ట్రాలలో వేతన వ్యత్యాసం 14 శాతం ఉండగా రెండవ వేతన సంఘం సిఫారసులను అమలుపరిచేనాటికి 11 శాతానికి తగ్గిపోయిందని ఆ సంస్థలు తెలిపాయి. ఇప్పుడు ఆ వ్యత్యాసం 9 శాతానికి తగ్గిపోయిందని కూడా తెలిపాయి.

గని కార్మికుల ప్రత్యేకఅలవెన్సులు పెంపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: గనులలోను, నిర్మాణ పనులలోను పనిచేసే సిబ్బందికి, రైల్వే గూడ్స్ షెడ్‌లలో లోడింగ్, అన్‌లోడింగ్‌లలో పాల్గొనే సిబ్బందికి, కర్మాగార సంస్థల్లో పనిచేసే వారికి చెల్లించే ప్రత్యేక అలవెన్సులను ప్రభుత్వం పెంచింది. 1990 అక్టోబరు 1 నుండి ఇవి అమలులోకి వస్తాయి. కార్మిక మంత్రిత్వశాఖ ఈ మేరకు ఆదేశాలు జారీచేసింది. నైపుణ్యం ప్రాతిపదికపై ఈ అలవెన్సులు పెరుగుతాయి.

గనుల్లో పనిచేసే కార్మికులకు, 2-50 నుండి రు. 4-03పై వరకు, నిర్మాణ పనులలో పాల్గొనేవారికి రు. 2-91 నుండి రు. 4-03 పై వరకు, రైల్వేగూడ్స్ షెడ్‌లలో లోడింగ్, అన్‌లోడింగ్‌లలో పాల్గొనే వారికి రు. 1-37 పై నుండి రు. 1-95 పై వరకు అలవెన్సులలో పెరుగుదల వుంటుంది.

ఈ అలవెన్సుల పెంపు కారణంగా నిర్మాణ పనులలో పనిచేసే నైపుణ్యం లేని కార్మికుల కనీస వేతనం రు. 20-71 (రోజుకు) లకు చేరుకొంటుంది. నైపుణ్యంగల పని వారికి చెల్లించే నిష్పక్షపాత కనీస దినసరి వేతనం రు. 28-93లకు పెరుగుతుంది.

నూతన యవ్వనం పొందండి! సంతానవంతులుకండి!! చర్మవ్యాధులు నుండి విముక్తులు కండి!!!

హస్తప్రయోగము వలన కలిగిన సుఖముల బలహీనత, అంగము బిగువులు, అనతికాలమందు అస్తంభిస్తీ, వాయిత్త సుఖం లేకపోవుట, సంతానము లేకపోవుట, నరియం.సిస్, తెలుపు (జాల్లి), నలుపు, ఎరుపు మచ్చలు, రక్తస్రావము, సుఖసంబంధమైన వ్యాధులు, మొగ్గలు స్త్రీల కుసుమ వ్యాధులకు, చర్మ వ్యాధులకు చికిత్స చేయబడును. పోస్టర్ ద్వారాకూడా చికిత్స కలదు.

కార్యాలయము
ప్రతినెల 1,15 తేదీలలో రాజమండ్రి, హోటల్ అశోకాలో, రోజుగుమ్మం వద్ద.
ప్రతినెల 2,17 తేదీలలో కాకినాడ, మీనర్ గ్రాండ్ లాడ్జి, కల్పనా థియేటర్ వద్ద.
ప్రతినెల 3,18 తేదీలలో భీమవరం, షణ్ముఖలాడ్జి లో.
ప్రతినెల 9వ తేదీన ఒంగోలు, హోటల్ పుష్పగిరి లో, బస్టాండ్ వద్ద.
ప్రతినెల 25వ తేదీన ఖమ్మం, హోటల్ కిట్టూర్ లో. బస్టాండ్ వద్ద.
* ప్రతిక్రియలోనూ ఉ.గం.10 నుండి సా.గం.10 వరకు ఇక్కడ తేదీలు మినహా మిగిలిన రోజుల్లో డాక్టరు గారి నివాసానికి పిలిచి చికిత్స చేయబడును.

40సంవత్సరాల రాష్ట్ర అనుభవం గల ఆయుర్వేద అలంకార
డా॥ డి.మార్కండేయులు
సెక్స్ & చర్మవ్యాధులకు అనుపమశిక్ష అనుభవ ఆయుర్వేద చికిత్సా నిపుణులు
పార్కురోడ్, గుడివాడ-1, ఫోన్: 2522 & 2540

HINDUSTAN ZINC LIMITED
(A Govt. of India Enterprise)

ZINC SMELTER (P.O), VISAKHAPATNAM 15

టెండరు నోటీసు

ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు పి.డబ్ల్యు.డి. / సి.పి.డబ్ల్యు.డి. / ఎం.యి.ఎస్. లేదా ప్రభుత్వ యాజమాన్య సంస్థలలో తగిన అనుభవంగల కంట్రాక్టర్ల నుండి సీల్డు పర్సంటేజి/బాటంటేబుల్ టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు నెంబరు	పని వివరము	అంచనా విలువ రు.	టెండరు సొమ్ము రు.	డాక్యుమెంట్ రు.	
VZS/PRJ/09 90-91	యూసీడ్ ప్లాంట్ వద్ద యూసీడ్ బ్యాంక్‌లు నెం.3 మరియు 4 మట్టి ఆర్.సి.సి. బేసిన్‌లు నిర్మాణము.	72500	1500	25	
VZS/PRJ/10/90-91	యూసీడ్ ప్లాంట్ వద్ద యూసీడ్ బ్యాంకులు నెం. 1,2,5 మరియు 6వ ఆర్.సి.సి. బేసిన్లు మోడిఫికేషన్‌తో మరమ్మత్తులు, మెయింటెనెన్స్.	80000	1600	25	

టెండరు డాక్యుమెంట్‌లు ఏ పని దినమునందైననూ తేది 12-9-1990 నుండి 26-9-1990 వరకు ఉ. 1000 గం.నుండి మ. 12.00 గం. మరల మ. 1.00గం. నుండి సా. 3.00 గం. మధ్య మె. హిందూస్థాన్ జింక్ లిమిటెడ్, విశాఖపట్నం-530015, అకౌంట్స్ ఆఫీసర్ (క్యాష్) సెక్షన్, వి.జెడ్.ఎస్. వారి పేర్న నగదుగా నాన్ టేబుల్ డిమాండ్ డ్రాఫ్టు ద్వారాగాని చెల్లించి క్యాష్ కౌంటర్ నుండి డాక్యుమెంట్‌లు కొనుగోలు చేయవచ్చును.

టెండర్లు తేది 26-9-1990 సా. 3.00గంటల వరకు స్వీకరించి తేది 27-9-90 సా. 3.30 గంటలకు మేనేజర్ (ప్రాజెక్టు- సివిల్) వారి కార్యాలయములో హాజరైన టెండరర్ల సమక్షములో తెరువబడును. ఏ కారణం చూపకుండా ఏ టెండరునైననూ లేదా అన్ని టెండర్లను నిరాకరించే హక్కు కంపెనీ రిజర్వు చేసుకొనియున్నది.

మేనేజరు (ప్రాజెక్టు-సివిల్)

SILVER JUBILEE YEAR

తిరువళ్లువర్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ లిమిటెడ్
మద్రాసు - 600 002
(తమిళనాడు ప్రభుత్వ యాజమాన్యసంస్థ)

టెండరు-కం-వేలం ప్రకటన

లేలాండ్ పైకింగ్ బస్‌లు (సూపర్ డీలక్స్‌తో సహా) రద్దు చేసిన మరియు పనికిరాని స్టోర్స్‌సామగ్రిని ఇటుములు మరియు నిరుపయోగమైన టైర్లు ఈ క్రింద తెలిపిన విధంగా ఈ క్రింది స్థలములలో వేలం వేయబడును.

వివరణ	వేలం జరుగు స్థలం	వేలంతేది మరియు సమయం	టెండరు ఎవరికి సంపాకి	టెండర్లు అందుకొనే ఆఖరుతేది
బస్సులు	ఐ.ఆర్.టి.టి. తారామణి మద్రాసు-113	14-9-90 ఉ.10.30గం.	డిప్యూటీ మేనేజర్ (టి.అండ్ ఎం.) టి.టి.సి.లిమిటెడ్ మద్రాసు-2	13-9-90 సా.4.00గం. లోపు
బస్సులు	-డిటో-	24-9-90 ఉ.10.30గం.	-డిటో-	22-9-90 సా.4.00గం. లోపు
బస్సులు	సెంట్రల్ వర్క్‌షాపు టి.టి.సి.లిమిటెడ్ కొత్తపట్టు తిరుచ్చి-23	25-9-90 ఉ.10.30గం.	డిప్యూటీ మేనేజర్ (ప్రొడక్షన్) సెంట్రల్ వర్క్‌షాపు తిరుచ్చి-23	24-9-90 సా.4.00గం. లోపు
పనికిరాని టైర్లు	-డిటో-	25-9-90 మ.2.30గం.	-డిటో-	-డిటో-
స్క్రాప్స్	-డిటో-	26-9-90 ఉ.10.30గం.	-డిటో-	25-9-90 సా.4.00గం. లోపు
స్క్రాప్స్	టి.టి.సి.లిమిటెడ్ తిరుచ్చి డిపో	26-9-90 మ.2.30గం.	బ్రాంచి మేనేజర్ టి.టి.సి.లిమిటెడ్ తిరుచ్చి	-డిటో-
బస్సులు	ఐ.ఆర్.టి.టి. టి.టి.సి.లిమిటెడ్ తారామణి మద్రాసు-113	11-10-90 ఉ.10.30గం.	డిప్యూటీ మేనేజర్ (టి.అండ్ ఎం.) టి.టి.సి.లిమిటెడ్ మద్రాసు-2	10-10-90 సా.4.00గం. లోపు
బస్సులు	-డిటో-	27-10-90 ఉ.10.30గం.	-డిటో-	26-10-90 సా.4.00గం. లోపు
బస్సులు	సెంట్రల్ వర్క్‌షాపు టి.టి.సి.లిమిటెడ్ తిరుచ్చి-23	29-10-90 ఉ.10.30గం.	డిప్యూటీ మేనేజర్ (ప్రొడక్షన్) సెంట్రల్ వర్క్‌షాపు కొత్తపట్టు,తిరుచ్చి-23	27-10-90 సా.4.00గం. లోపు
పనికిరాని టైర్లు	-డిటో-	29-10-90 మ.2.30గం.	-డిటో-	27-10-90 సా.4.00గం. లోపు
స్క్రాప్స్	-డిటో-	30-10-90 ఉ.10.30గం.	-డిటో-	29-10-90 సా.4.00గం. లోపు

వాహనాలు, రద్దుచేసిన టైర్లు మరియు స్క్రాప్‌వులన్నింటిని టెండరు అందుకొనుటకు ఆఖరుతేదికి అయిదు పని రోజులకు ముందుగా అయా స్థలాలవద్ద తనిఖీ చేసుకొనవచ్చును.

సీలువేసిన టెండర్లు అయా ఆఫీసర్లకు ఎదురుగా చూపిన తేదీలో అధికారులకు చేరునట్లు కోరబడుచున్నవి. వాహనం, నిరుపయోగపడ్డిన టైర్లు మరియు స్క్రాప్‌వుల యొక్క వివరాలతోగల విడివిడి టెండరు ఫారములు స్థలములలో లభించును. టెండరు ఫారములను ఒక్కొక్కదానికి రు.21-[illegible] లను మనిఆర్డరు/డిమాండు డ్రాఫ్టుద్వారా లేదా స్వయముగా చెల్లించి [illegible] స్థలములనుండి పొందవచ్చును.

మేనేజింగ్ డైరెక్టర్



నిద్రకూ, ఈతకూ ఏమిటి సంబంధం?

నిద్రంటే ఏమిటి? నిద్ర ఎందుకు వస్తుంది? నిద్రపోకుండా మనం ఉండలేమా? నిద్ర కోమా లాంటిదా? మరణం అంటే శాశ్వత నిద్రనా? ఇలాంటి ప్రశ్నలు అనేకం వస్తాయి. అయితే సమాధానాలను మాత్రం అంత తేలికగా ఇచ్చుకోలేము.

ప్రకృతిలో కొన్ని దినచరులు అంటే పగటిపూట తిరుగుతాయి. కొన్ని నిశాచరులు అంటే రాత్రిపూట తిరుగుతాయి. మనిషి విషయం ఎటూ చెప్పటం కష్టమే కాని దినచరుడిగానే లెక్కించటం న్యాయంగా ఉంటుంది. రాత్రిపూట నిద్రపోతాడు కాబట్టి.

రాత్రి పొద్దుపోగానే నిద్ర వచ్చేస్తుంది. ఏమాత్రం తట్టుకోలేము. బలవంతంగా నిద్రను ఆపుకుంటే దానివలితం తలనొప్పిగానో, కళ్లమంటలుగానో, ఒంటినొప్పులుగానో, వాంతులుగానో, విరేచనాలుగానో, అలసటగానో వెంటనే బయటపడుతుంది.

నిద్రకు కారణం

నిజం చెప్పాలంటే నిద్రకు అసలు కారణం ఏమిటో ఎవరికీ తెలియదనే అనుకోవాలి. మనిషి శరీర వ్యవస్థ బాగా అలిసిపోయినప్పుడు, మానసికంగా కూడా బాగా శ్రమించినప్పుడు విశ్రాంతిని కోరుకోవటం సహజం. నిద్ర రూపంలో ఆ విశ్రాంతి లభ్యమవుతోందని అనుకోవచ్చు. ఒకసారి నిద్రపోయి లేచాక ఎంతో ఉత్తేజంగా, ఉల్లాసంగా ఉంటుంది. మనస్సును, శరీరాన్ని, అలుపు నుంచి తప్పించి పునఃచైతన్యవంతం చేసే ప్రక్రియనే మనం నిద్ర అని పిలవవచ్చు. కొన్ని రకాల ప్రొటీన్‌లు - హార్మోన్‌లు కావచ్చు - నిద్రకు కారణమని అనుకోవచ్చు. నిద్రవుచ్చే పరికరాలు ఇప్పుడు మార్కెట్లో ఉండటం ఆశ్చర్యంగా తోస్తుంది. నిద్రపోయేటప్పుడు మనుషుల్లో జరిగే మార్పులను కూడా ఈ పరికరాల ద్వారా కనుక్కోవచ్చు. కలలు కంటున్నప్పుడు నిద్రపోతున్న మనిషి కనుగ్రుడ్లు వేగంగా కదులుతాయి. మెదడు నుంచి వచ్చే సిగ్నల్స్‌లో కూడా మార్పులు లాగా వేగంగా కనిపిస్తాయి. బి. పి. లో హెచ్చుతగ్గులు ఉండవచ్చు. తదనుగుణ్యంగా గుండె కొట్టుకొనే వేగంలో కూడా మార్పులు రావచ్చు. చెమట పట్టడం, గాబరపడటం మామూలే. అనూహ్యంగా ఈ మార్పులు కారణంగా ఒక్కోసారి మరణించవచ్చు కూడా.

నిద్ర రెండు రకాలు

నిద్ర ఒకేలా కనిపించవచ్చు కాని, అందులో రెండు రకాలు ఉన్నాయి. మొదటిది ప్రశాంత నిద్ర. రెండవది కలతనిద్ర. మొత్తం నిద్రలో 70 శాతం ప్రశాంతమైన నిద్ర ఉండి మెదడు తరంగాలు చాలా తక్కువ స్థాయిలో ఉంటాయి. అంటే విశ్రాంతి దశలో ఉంటాయి. కలత నిద్రలో విశ్రాంతి ఉండదు. కలతనిద్ర అధికమైతే దానిని తీవ్రమైన ఆనారోగ్యంగా పరిగణించక తప్పదు. అతినిద్ర ఎలా అయితే దోషమో, నిద్ర లేమికూడా దానిని మించిన దోషం. వీటికి కారణాలు ఏమో తెలుసుకొని వెంటనే పరిహరించుకోవటం చాలా ముఖ్యం. కొంతమంది పిల్లలు నిద్రలో లేచి నడిచిపోతూ ఉంటారు. దీనినే ఇన్‌సోమ్నియా అంటారు. పెద్దయ్యాక ఈ అలవాటు తగ్గిపోవచ్చు కాని కొందరిలో మాత్రం అలాగే తిష్ట వేసుకుంటుంది. ఇలాంటి వారికి మానసిక చికిత్స ద్వారా కాని, హిప్నాటిజం వంటి వాటిద్వారా కాని నయం చేయవచ్చు.

ఈత మంచి ఎక్సర్‌సైజు

బాగా నిద్రపట్టడానికి ఈతకు మించిన వ్యాయామం లేదు. ఈత శరీరాన్ని చల్లబరుస్తుంది. వలితంగా మొదడులోని ఉద్రిక్తత తగ్గుతుంది. తేలికగా జీర్ణమయ్యే ఆహారపదార్థాలు - ఆకుకూరలు, పళ్లు వంటివి తీసుకుంటే మంచి నిద్ర వస్తుంది.

ఎందుకు వస్తుందో, ఎలా వస్తుందో తెలియకపోయినా నిద్ర మాత్రం మనిషికి చాలా అవసరమని అంగీకరించి తీరాలి.

- డాక్టర్ బాబు

న్యాయమూర్తికిఅన్యాయం!!

లక్నో, సెప్టెంబరు 13: ఫైజాబాద్ జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీ కె.ఎమ్.పాండేకు ప్రమోషన్ ఇవ్వకపోవడంపై జరుగుతున్న గందరగోళం మెల్లమెల్లగా తారాస్థాయికి చేరుకొంటోంది. ఈ విషయాన్ని భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ సవ్యసాచి ముఖర్జీ కూడా తీవ్రమైనదిగా పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది. 1986 ఫిబ్రవరి 1న అయోధ్యలో రామాలయ తలుపుల తాళాలు తీయవలసిందిగా తీర్పు ఇచ్చినప్పటి నుండి ఆయనపై రాజకీయ సాధింపులు ఎక్కువయ్యాయి.

శ్రీ పాండే ప్రమోషన్‌కు అర్హుడేనని అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసిన నలుగురు ధృవీకరించారు. అందుకోసం సిఫార్సుచేశారు కూడా. అయినా ప్రభుత్వం పట్టించుకోక ఏవో రాజకీయ కారణాలు దృష్టిలో ఉంచుకొని ఈయన ప్రమోషన్ తిరస్కరించింది.

1987 నవంబర్‌లో శ్రీ పాండేను లక్నోకు మార్చారు. అనంతరం మొదటిసారి అలహాబాద్ హైకోర్టు అప్పటి ప్రధాన న్యాయమూర్తి శ్రీ అమితల్ ముఖర్జీ ప్రమోషన్ నిమిత్తం శ్రీ పాండే పేరును సూచించారు. శ్రీ పాండేను అలహాబాదు హైకోర్టుకు సిఫార్సు చేశారు. ప్రమోషన్ ఇవ్వడానికి సాధారణంగా పాటించే పద్ధతులు మూడిరిగానే ఆయనపై స్థానిక గూఢచారి విభాగం (ఎల్.ఐ.యు.) ఒక విచారణ జరిపింది. 'శ్రీ పాండే సమగ్రతను అనుమానించవలసిన పనిలేదు. అయితే ఈయన రామజన్మభూమి దేవాలయం తలుపులు తెరిపించిన న్యాయమూర్తి' అని తన నివేదికలో పేర్కొంది. ఉద్యోగరీత్యా పైమెట్టు ఎక్కడానికి శ్రీ పాండేకు ఈ నివేదిక అటంకంగా తయారైంది.

అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేసిన సిఫార్సులను కాదనాలని తొక్కి పెట్టింది. వాటిని భారత ప్రధాన న్యాయమూర్తికి పంపలేదు. శ్రీ పాండేకు ప్రమోషన్ ఇవ్వడంవల్ల మత కలహాలు చెలరేగవచ్చన్న అనుమానం వ్యక్తం చేసింది.

ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రవాణా ఎపిలేట్ ట్రిబ్యునల్ చైర్మన్ పదవిని ఇస్తానంటూ ఆయనకు వాగ్దానం కూడా చేసింది.

అనంతరం 1989 ఆరంభంలో హైకోర్టుకు అప్పటి ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి.ఎన్. కిట్టు కూడా శ్రీ పాండే పేరు ప్రమోషన్ నిమిత్తం సిఫార్సు చేశారు.

అయితే సిఫార్సులనుబట్టి న్యాయమంత్రిత్వశాఖ తయారు చేసిన జాబితాలో అనేక మంది రిటైరైన న్యాయమూర్తుల పేర్లు ఉన్నాయికాని శ్రీ పాండేపేరు అసలు ప్రస్తావనకు రాలేదు.

గత సంవత్సరం జూలైలో అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె.సి. అగర్వాల్ సైతం శ్రీ పాండే పేరును ప్రమోషన్ నిమిత్తం సిఫార్సు చేశారు. అయితే ఆయన చేసిన సిఫార్సులను కాస్త్ర ప్రభుత్వం తనవద్ద 8 నెలలకాలం తొక్కిపెట్టింది. ఇదిలాఉండగా వివిధ హైకోర్టులలో ఖాళీల భర్తీ నిమిత్తం ప్రజా ప్రయోజనాల లిటిగేషన్ ఒకటి దాఖలైంది. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి రాజ్యాంగపరంగా, చట్టపరంగా తనకున్న బాధ్యతలు నిర్వర్తించడం లేదని కోర్టు అభిప్రాయపడింది.

ఈ విషయం గురించి పట్టించుకొని తిరికలేని ముఖ్యమంత్రి టిపార్‌లో ఎన్నికల ప్రచారం నిమిత్తం వెళ్లగలిగారని వ్యాఖ్యానించింది. చివరకు ముఖ్యమంత్రుల సిఫార్సులు లేకుండానే నియామకాలు జరపవచ్చని పేర్కొంది.



శ్రీ పాండే పేరు కూడా ఉన్న అదే జాబితాను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ జీవన్ రెడ్డి పంపారు. భారత ప్రధాన న్యాయమూర్తితో శ్రీ ముఖర్జీకి రాష్ట్ర ప్రభుత్వం ఈ జాబితాను పంపింది. 15 మంది పేర్లుగల ఈ జాబితాలో ఏడుగురు పేర్లను సిఫార్సు చేస్తూ శ్రీ ముఖర్జీ దానిని న్యాయమంత్రిత్వశాఖకు పంపారు. అయితే అనలు ఇబ్బందంతా ఇక్కడే మొదలైంది. ఏడుగురి పేర్లతో ఉన్న జాబితా రాష్ట్రపతి ఆమోదం పొంది వెనుకకు వచ్చే సరికి ఆరుగురికి మాత్రమే ప్రమోషన్లు లభించాయి.

న్యాయమూర్తి శ్రీ పాండేకు ఇక్కడ కూడా న్యాయం జరగలేదు.

ముఖ్యమంత్రి శ్రీ ములాయంసింగ్ వత్తిడికారణంగా శ్రీ పాండేకు ప్రమోషన్ లభించలేదని తెలియవచ్చింది. శ్రీ పాండేకన్నా జూనియర్ అయిన శ్రీ రాధాకృష్ణ అగర్వాల్‌కు ఆయన స్థానంలో ప్రమోషన్ లభించింది.

ముఖ్యమంత్రి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ విషయంలో విభేదిస్తున్నారంటూ న్యాయశాఖా మంత్రి శ్రీ దినేష్‌గోస్వామి తన నిస్సహాయతను వ్యక్తం చేశారు. 'రామజన్మభూమి ప్రస్తుతం మండుతున్న సమస్య. మైనారిటీల సెంటిమెంట్లను నిర్లక్ష్యం చేయలేం' అని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ అంశంపై భారత ప్రధాన న్యాయమూర్తిగా సవ్యసాచి ముఖర్జీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఈ మేరకు శ్రీ వెంకట్రామన్‌కు, శ్రీ గోస్వామికి లేఖలు వ్రాశారు. లేఖల్లో శ్రీ పాండే రికార్డును ప్రశంసిస్తూ న్యాయమంత్రి తన సిఫార్సులను తిప్పిపంపడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన న్యాయమూర్తుల సమావేశంలో న్యాయవ్యవస్థలో రాజకీయ జోక్యంపట్ల తీవ్రంగా ధ్వజమెత్తారు.

శ్రీ పాండేకు జరుగుతున్న అన్యాయం పట్ల నిరసనగా ఆరుజిల్లాల్లో న్యాయవాదులు ఇప్పటికే సమ్మె ప్రారంభించారు. గత పదిరోజులుగా ఫైజాబాద్ జిల్లా న్యాయవాదులు సమ్మెలో ఉన్నారు.

రాజకీయేతర శక్తి రూపుదిద్దుకున్న ఉద్యమం

మండల్ కమిషన్ సిఫార్సులకు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ విద్యార్థులు ఆందోళన జరుపుతున్నప్పటికీ రాజకీయ పార్టీలకు అనుబంధమైన విద్యార్థి సంఘాలేవీ రంగంలో లేకపోవటం అమితమైన ఆసక్తిని కల్గించే అంశం.

భారతీయ విద్యార్థుల సమాఖ్య, ఛాత్రపరిషద్ లేదా ఏ ఇతర విద్యార్థి సంఘాల 'బ్యానర్' లేకుండా రాష్ట్రంలో విద్యార్థులు ఆందోళనకు దిగటం ఇదే మొదటిసారి. వాస్తవానికి పశ్చిమ బెంగాల్ విద్యార్థులు ఈ పర్యాయం ఏ ఒక్కరి నాయకత్వంకోసం ఎదురుచూడకుండా ఆందోళన ప్రారంభించారు. భారతీయ విద్యార్థి సమాఖ్య ఛాత్రపరిషద్(ఎ) రిజర్వేషన్లపై స్పష్టమైన నిర్ణయానికి ఇంతవరకు రాలేక పోయింది. ఛాత్రపరిషద్ లెఫ్ట్‌ఫ్రంట్ వ్యతిరేక ఆందోళనల్లో నిమగ్నమైపోయింది. ఆ సంస్థ అధ్యక్షుడు కూడా ప్రస్తుతం విదేశాలలో వున్నారు.

సి.పి.ఐ. (ఎమ్) ప్రాబల్యం ఎక్కువగా వున్న ఎస్. ఎఫ్. ఐ. రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళనను వ్యతిరేకిస్తూ ఈనెల 11న ర్యాలీ కూడా జరిపింది. అయితే పెద్ద సంఖ్యలో విద్యార్థులు రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలో పాలుపంచుకుంటూ ఆందోళనలో పాల్గొంటూ తరగతులను బహిష్కరిస్తున్నారు. ఊరేగింపులు జరిపి మండల్ కమిషన్ నివేదికకు వ్యతిరేకంగా నభలు నిర్వహిస్తున్నారు.

ఇటీవల పశ్చిమ బెంగాల్ విద్యార్థులు ఈ క్వాలిటీ ఫోరమ్‌ను నెలకొల్పి ఆ సంస్థ పేరు మీద రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనను కొనసాగిస్తున్నారు. ఈ క్వాలిటీ ఫోరమ్‌ను రాజకీయేతర సంస్థగా నడపాలనేది విద్యార్థుల ముఖ్యలక్షణంగా గోచరిస్తోంది. కలకత్తా విద్యార్థుల సాధారణ ఉద్యమాలను విభిన్నంగా ఈ ఆందోళన రూపుదిద్దుకొంది.

సెయింట్ గ్జేవియర్ కళాశాల విద్యార్థులు ఇటీవల తరగతులను బహిష్కరించి శాంతియుతంగా ప్రదర్శన జరిపారు. 130 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర గల్గిన గ్జేవియర్ కళాశాల విద్యార్థులు తరగతులను బహిష్కరించటం ఇదే ప్రథమం.

ఉత్తర కలకత్తాలోని స్కాటిష్ చర్చి కళాశాల విద్యార్థులు కూడా రిజర్వేషన్లకు వ్యతిరేకంగా తరగతులను బహిష్కరించి బహిరంగంగా మార్క్సుల జాబితా ప్రతులను దగ్ధం చేసి మరో అడుగుముందుకు వేశారు. వారు కొంతసేపు వాహనాల రాకపోకలను స్తంభింపజేశారు.

అయితే పశ్చిమ బెంగాల్‌లో ఇంతవరకు అహింసనీయ సంఘటనలేవీ జరుగలేదు. రాజకీయ పార్టీలకు అనుబంధంగా వున్న విద్యార్థి సంఘాలేవీ ఆందోళనలో పాల్గొనక పోవటమే ఇందుకు కారణం. ఒక సంఘటనలో మాత్రం రహదారిని దిగ్బంధం చేసినా 43 మంది విద్యార్థులను పోలీసు అరెస్టు చేశారు.

గత శుక్రవారం పాఠశాల విద్యార్థులు కూడా ఈ ఆందోళనలో పాలు పంచుకున్నారు. కొన్ని విద్యాసంస్థలు పనిచేసినప్పటికీ ఈ క్వాలిటీ ఫోరమ్ పిలుపుమేరకు సమ్మె జయప్రదమైంది.

మండల్ కమిషన్ సిఫార్సులవల్ల తమ ఉద్యోగావకాశాలు మరింత సన్నగిల్లిపోగలవనే భావన విద్యార్థులలో నెలకొని ఉంది. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కేవలం కొన్ని ఉద్యోగాలకు రిజర్వేషన్ కల్పించినంతమాత్రాన సరిపోదని వారి సాంఘిక ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచేందుకు నిర్మాణాత్మకమైన కృషి అవసరమని రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు అభిప్రాయపడ్డారు. ఆందోళనలో పాల్గొంటున్న విద్యార్థులలో కొందరు కనీసం మండల్ కమిషన్ పేరుకూడా వినివుండరని ఆయన వ్యాఖ్యానించారు.

పశ్చిమబెంగాల్‌లోని వెనుకబడిన తరగతులవారు షెడ్యూల్డ్ తెగలు, కులాలకుచెందినవారు, మైనారిటీలు మాత్రం మండల్ కమిషన్ నివేదికను రాష్ట్రంలో అమలుచేయాలని కోరుతున్నారు.

స్పెయిన్ రాయబారి సాంటియాగోసేల్స్ తన నియామక ధృవపత్రాలను రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్‌కు సమర్పిస్తున్న దృశ్యం.

రాగ్‌పికర్స్ సేవలనుపయోగించుకోనున్న బొంబాయి నగరపాలకసంస్థ

బొంబాయిలో రోడ్లపై చెత్తచెదారాన్ని ఏరుకునేవారిని (రాగ్‌పికర్స్) అధికారికంగా ఉపయోగించుకోనున్నారు. తొలుత శివాజీ పార్క్‌లో వచ్చేనెల చివరినుండి దీనిని ప్రయోగాత్మకంగా అమలుచేస్తారు. చెత్తను ఏరివేసి రోడ్లను పరిశుభ్రంగా వుంచేందుకు తమ సిబ్బందికి సహకరించేందుకుగాను ఈ 'రాగ్ పికర్స్'ను పనిలోకి తీసుకోవాలని పౌరపరిపాలనా సంస్థ నిర్ణయించింది.

ముంబాయి గ్రాహక్ పంచాయత్ అధ్యయన మరియు పరిశోధనా విభాగాల సూచనల ప్రకారం రోడ్లను పరిశుభ్రంచేసే ప్రక్రియలో ఈ 'రాగ్‌పికర్స్'ను వినియోగించుకునేందుకు పౌరపరిపాలనా సంస్థ అంగీకరించింది.

ఈ ప్రయోగం విజయవంతమైతే క్రమంగా ఈ విధానాన్ని నగరమంతటా అమలు పరుస్తామని బొంబాయి నగరపాలక సంస్థ చీఫ్-ఇంజనీర్ (వేస్ట్ మేనేజ్‌మెంట్) శ్రీ సి. డి. కొట్నిస్ వివరించారు. ఈ ప్రయోగంవల్ల రాగ్‌పికర్స్‌కు గుర్తింపు కార్డులు మంజూరుచేయటం, మునిసిపల్ నగరపాలక సంస్థపై అదనపు భారం పడలేదని ఆయన అంటున్నారు. ఈ పద్ధతివల్ల నగరం పరిశుభ్రంగా కనపడుతుందన్నారు.

ఈ విధానం ప్రకారం ప్రతిరోజూ ఒక నిర్ణీత వేళకు పౌరులు తమ ఇంటిలోని చెత్తచెదారాన్ని 'రాగ్‌పికర్ల'కు అందించవలసి ఉంటుంది.

పౌరులను, రాగ్‌పికర్స్‌ను, పౌరసిబ్బందిని తీర్చిదిద్దడంపై ఈ పథకం విజయం ఆధారపడి వుంటుందని పంచాయత్ శాఖకు చెందిన శ్రీ అశోక్‌రావత్ అభిప్రాయపడ్డారు.

కాశ్మీర్ లోయలో హర్తాల్

శ్రీనగర్, సెప్టెంబరు 13: కాశ్మీర్ లోయలో బుధవారం నాడు హర్తాల్ కారణంగా పౌరజీవనం స్తంభించిపోయింది. డ్రైవర్లు, కండక్టర్ల పట్ల భద్రతాదళాల జులుంకు నిరసనగా కాశ్మీర్ మోటార్, డ్రైవర్ల సంఘం ఇచ్చిన రెండు రోజుల "చక్కా జామ్" పిలుపు మేరకు ఈ హర్తాల్ జరిగింది.

వాణిజ్యవేత్తలకు తమ తమ సంస్థలు మూసివేయవలసిందిగా విజ్ఞప్తి ఏమీ లేకపోయినప్పటికీ దుకాణాలు, వాణిజ్య కార్యాలయాలు మూసివేశారు. బంద్ కాల్‌కు ప్రతిస్పందనగా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దాంతో ప్రభుత్వ కార్యాలయాల్లో హాజరు పలుచగా ఉంది.

లోయ ఏ ప్రాంతం నుంచీ అహింసనీయ సంఘటనలు జరిగినట్లు వార్తలందలేదని పోలీసులు చెప్పారు. లోయలో బుధవారం పగటిపూట కర్ఫ్యూ లేదన్నారు.

అత్యాచారాలకు నిరసనగా జమ్ము-కాశ్మీర్ విద్యార్థి సంఘం తరగతుల బహిష్కరణకు ఇచ్చిన పిలుపు దృష్ట్యా నేడు మూడవరోజు ముందుజాగ్రత్త చర్యగా విద్యాసంస్థలన్నింటినీ మూసివేశారు.

ఇది ఇలా ఉండగా తమకు "అల్లా టైగర్స్"కు చెందిన 30 మంది విడ్రాహాలను నిన్న తుంబూన్ .కంగన్ వద్ద చంపివేసినట్లు నిషేధింపబడిన హిజ్బుల్ ముజాహిదీన్ పేర్కొన్నది.

మండల్‌పై ఏకాభిప్రాయం అవసరం:ఆర్.ఎస్.ఎస్.

పూనే, సెప్టెంబరు 13: మండల్ కమిషన్ నివేదిక అమలు సమస్యపై ఆర్.ఎస్.ఎస్. వైఖరి బోర్డ్‌పూర్‌లో వచ్చే నెలలో జరుగనున్న కార్యవర్గ సమావేశంలో నిర్ణయించబడుతుందని ఆర్.ఎస్.ఎస్. నాయకుడు శ్రీ ఎమ్.జి. వైద్య తెలిపారు.

మండల్ నివేదిక అమలుకు సంబంధించిన బిల్లు పార్లమెంటులో ఆమోదించబడడానికి ముందు అన్ని రాజకీయ పార్టీల మధ్య చర్చలు జరిగి ఏకాభిప్రాయానికి రావాలని ఆర్. ఎస్.ఎస్. భావిస్తున్నదన్నారు.

అయోధ్యలో అక్టోబరు 30న ప్రారంభమయ్యే కరసేవ కార్యక్రమానికి ఆర్.ఎస్.ఎస్. పూర్తి మద్దతు కలదన్నారు.

రామభూమికోసం అద్వానీరథయాత్ర

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: రామజన్మభూమి సమస్యపై ప్రజాభిప్రాయాన్ని కూడగట్టడంకోసం 36 రోజుల పాటు 10 వేల కిలోమీటర్ల దూరం "సోమనాథ్-అయోధ్య రథయాత్ర"గా పిలవబడే రథయాత్రను నిర్వహిస్తానని బి.జె.పి. అధ్యక్షుడు శ్రీ ఎల్.కె.అద్వానీ బుధవారం ప్రకటించారు.

శ్రీ అద్వానీ ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ, తాను తనయాత్రను సెప్టెంబర్ 25న సోమనాథ్ నుండి ప్రారంభించి అక్టోబర్ 30న అయోధ్య చేరుకుంటానని చెప్పారు.

సెప్టెంబర్ 14 నుండి 16 వరకు భోపాల్‌లో జరిగే బి.జె.పి. శాసనసభ్యుల నాలుగవసమావేశం తర్వాత దీనికి సంబంధించిన పూర్తికార్యక్రమం నిర్ధారణ కాగలదని ఆయన తెలిపారు. ఈ యాత్ర జీపులోనే కొనసాగుతుందనీ రోజుకు 300 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తానని ఆయన తెలిపారు. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, హర్యానా, బీహార్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల గుండా రథ యాత్ర కొనసాగుతుందని ఆయన చెప్పారు.

రిజర్వేషన్‌ల అమలువల్ల దుష్పరిణామాలు

ఇండోర్, సెప్టెంబరు 13: మండల్ కమిషన్ సిఫార్సులను ఎటువంటి రాజ్యాంగ ప్రతిపత్తి లేకుండా అమలు చేయాలని ప్రధాని శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ నిర్ణయించడం ఘోరమైన పరిణామాలకు దారితీస్తుందని మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణ్ సింగ్ మంగళవారం ఇక్కడ అన్నారు.

రిజర్వేషన్ వ్యవహారంపై ఆలిండియా జనతాదళ్‌లోనే భేదాభిప్రాయాలు ఉన్నాయని ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ అన్నారు.

మాపరువుతీ సేస్తున్నారు, కామ్రేడ్!

కలకత్తా, సెప్టెంబరు 13: అసలే అంతంతమాత్రంగా ఉన్న మా పరువును రాజకీయనాయకులు గంగలో కలుపుతున్నారంటూ పశ్చిమ బెంగాల్ పోలీసులు భోరున విలపిస్తున్నారు. రాజకీయ నాయకుల జోక్యం వల్ల మేం సమర్థవంతంగా పనిచేయలేకపోతున్నామని వారు ఆరోపిస్తున్నారు. పశ్చిమ బెంగాల్‌లో పోలీస్ అసోసియేషన్ నెలవారీ బులెటిన్ పోలీసులు తమ ఘోషవినిపించారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర పోలీసు వ్యవస్థ ప్రభుత్వంపై ఇంతపెద్ద ఎత్తున ధ్వజమెత్తడం ఇదే ప్రథమం.

గత ఆగస్టు 16 న కాంగ్రెస్ బంద్‌కు పిలుపు ఇచ్చినప్పుడు సి.పి.ఎమ్. కార్యకర్తలు రోడ్లకడ్డంపడడాన్ని బులెటిన్ ప్రస్తావించింది. ఘర్షణకు సిద్ధపడుతున్న ఒక వర్గాన్ని రోడ్డుమీదికి పంపడం సమంజసంకాదని అభిప్రాయపడింది. పోలీసుల సమక్షంలో సి.పి.ఎమ్. కార్యకర్తలు మమతా బెనర్జీపై చేసిన వాత్యాధుత్నానీ కూడా పరోక్షంగా ప్రస్తావించింది. అక్కడ పోలీసులు నిర్వహించిన పాత్రను ఎవరూ సమర్థించరని కూడా పేర్కొంది.

ఇదిలా ఉండగా కలకత్తా హైకోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. స్థానికుడొకరు హత్యకు గురికాగా అతని తండ్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

అయితే హత్యకు సంబంధించి ఎవరినీ స్థానిక సి.పి.ఎమ్. నాయకుని అనుమతి లేకుండా అరెస్ట్ చేయడం కుదరదని పోలీస్ అధికారి స్పష్టం చేశాడు. దీనిపైనే అవ్యక్తి కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. ఇప్పుడు మాత్రం ఆ అధికారి తానలా చెప్పలేదని అంటున్నాడు. కేసు ప్రస్తుతం పెండింగ్‌లో ఉంది.

తమను అనవసరంగా రాజకీయాల్లోకి లాగుతున్నారని పోలీసులు ఆరోపిస్తుండగా ఇదంతా రాష్ట్రపాలకపక్షాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి కొందరు పన్నుతున్న కుట్రగా సి.పి.ఎమ్. నాయకులు అభివర్ణిస్తున్నారు. ఇటీవలికాలంలో పశ్చిమ బెంగాల్‌లో ప్రజా ఉద్యమాలజోరు ఎక్కువైంది. కిరోసిన్ పంపిణీలో అవకతవకలను, బస్సు ఛార్జీలపెంపు మొదలైన వాటిపట్ల ప్రజలు ఉద్యమిస్తున్నారు. ఉద్యమిస్తున్న ప్రజలకు ఎస్.యు.సి.ఐ., సి.పి.ఎమ్. కార్యకర్తలు బుద్ధి చెబుతున్నారు. ఇప్పటి వరకు ఈ రెండు ఉద్యమాలలో ఆరుగురు మరణించారు.

ఎస్.యు.సి.ఐ. కార్యకర్తనాకేలిని గొలుసులతో బందించినందుకు నల్గురు పోలీసులను కుంటిసాకులతో సస్పెండ్ చేశారు. ఈ సస్పెన్షన్‌కు రెండు పోలీసు యూనియన్‌లు తీవ్రంగా ప్రశ్నించాయి. ఈ ప్రశ్నించడాన్ని స్థానిక బెంగాలీ పత్రిక ఒకటి 'పోలీసు తిరుగుబాటు' గా అభివర్ణించింది. క్రొత్తగా నియమితులైన డి.జి.పి. మాత్రం ఇదంతా ఉత్తదేనని ఖండించారు.

ఇది ఖాకీఘోష

చిత్తూరుజిల్లానుండి కరసేవకు 2500మంది

తిరుపతి, సెప్టెంబరు 13: (నవవార్త): అక్టోబరు 30న అయోధ్యలోని రామమందిర నిర్మాణ కార్యక్రమం కోసం తిరుపతి పట్టణములోని సరస్వతీ శిశుమందిరములో తిరుపతి జిల్లా కరసేవా సమితి సమావేశము డా. వి. రంగప్ప (రిటైర్డ్ అసిస్టెంటు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు) అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమమునకి 100 మంది తిరుపతి పట్టణ ప్రముఖులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి గ్రామమునుండి కనీసము 5 మంది చొప్పున కరసేవకులను (రామమందిర నిర్మాణము కొరకు) చిత్తూరు జిల్లా నుండి సుమారు 2500 మందిని అయోధ్యకు పంపించేందుకు కార్యక్రమమును రూపొందించారు.

జిల్లా శ్రీరామ కరసేవా సమితి (అలయ నిర్మాణ కమిటీ) చేశారు.

అధ్యక్షులుగా డా. వి. రంగప్ప, రిటైర్డ్ ఎ. యస్. వి. (తిరుపతి), కార్యదర్శిగా యస్. సుబ్బరామిరెడ్డి (శ్రీకాళహస్తి), ఆర్థిక ప్రముఖ్‌గా శ్రీ జి. పాండురంగయ్యశెట్టి (తిరుపతి), మరియు 50 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటయింది. పై కమిటీతో పాటు తిరుపతి పట్టణ కమిటీకూడా ఏర్పాటుచేశారు.

అధ్యక్షులుగా శ్రీ .కె. వి. రంగనాథన్, కార్యదర్శిగా శ్రీ జి. ధనుంజయులునాయుడు, కోశాధికారిగా శ్రీ పి. ఎరుకలయ్యలు నియమింపబడ్డారు.

రైలుపైతీవ్రవాదుల కాల్పులు

చండీఘర్, సెప్టెంబరు 13: పంజాబ్‌లో జరిగిన వేర్వేరు సంఘటనల్లో ఒక కుటుంబంలోని నలుగురు వ్యక్తులు ఇద్దరు ఉగ్రవాదులతో కలుపుకొని 9 మంది మృతి చెందారు. ఉగ్రవాదులు నలుగుర్ని కిడ్నాప్ చేసారు. రైలు మీద కాల్పులు జరపటంతో ఐదుగురు ప్రయాణీకులు గాయపడ్డారు.

బటాలా జిల్లాలోని నాసిఫూర్ గ్రామంలో ఉగ్రవాదులు కాబూల్‌సింగ్ ఇంటిమీద దాడిచేసి ఆయనను, ఆయన భార్యను, వారి ఇరువురు కుమారులు సుఖాసింగ్, రాజాలను కాల్చివేసారు.

అమృత్‌సర్ జిల్లాలోని ఖాపర్‌ఖేరీ గ్రామంలో భద్రతాదళాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో గుర్తు తెలియని ఉగ్రవాది మృతి చెందాడు. అతని నలుగురు సహచరులు పారిపోయారు. కాల్పులు జరిగిన ప్రాంతంలో పోలీసులు ఎకె47 రివాల్వర్, చేతి గ్రెనేడ్, కొంత మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

తరన్‌తరన్ పోలీసుజిల్లాలో మర్గిండ్ పూర్‌లో జరిగిన అంతర్గత కాల్పుల్లో పానాసింగ్ అనే ఉగ్రవాది మృతి చెందాడు.

అయోధ్యలో కరసేవకు లక్ష్మణ యతీంద్రులు

ఏలూరు, సెప్టెంబరు 13: అయోధ్య రామజన్మభూమిలో అక్టోబరు 30వ తేదీన జరుగబోవు మందిర పునర్నిర్మాణ ప్రారంభం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నుండి శ్రీశ్రీశ్రీ లక్ష్మణ యతీంద్రులవారి నాయకత్వంలో కరసేవకుల బృందం వెళ్తున్నది.

పశ్చిమగోదావరి జిల్లానుండి 500 మంది కరసేవకులను పంపాలని విశ్వహిందూ పరిషత్ జిల్లాశాఖ భీమవరంలో సమావేశమై నిర్ణయించింది. జిల్లా కరసేవాసమితి నూతన కార్యవర్గం నియమించారు.

శ్రీయుతులు డాక్టరు చెన్నకేశవుల రంగారావు అధ్యక్షులు ఏలూరు, శ్రీశ్రీశ్రీ క్రిష్ణానందస్వామి పింతలపూడి విశ్వనాథ

ఒరులేయవి యొనరించిన నొరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులందు దాని సేయకునికి పరాయణము పరమ ధర్మపథములు సిల్మన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకులు: 1938-1972

తరుణోపాయం

ఆదర్శానికి ఆచరణకు మధ్య అఖాతం ఉన్నప్పుడు దానిని పూడ్చిన తర్వాతనే ఆచరణకు సమకట్టడం విజ్ఞతతో కూడిన పని అవుతుంది. ప్రతికూలప్రభంజనం వీస్తున్నప్పుడు ఉత్తమాదర్శాల దీపం వెలిగించే ప్రయత్నం వృథా ప్రయాసే. ప్రజాస్వామ్య మనుగడకు బొత్తిగా అనుకూలం కాని వాతావరణంలో, హింసోన్మాదుల నరరక్తదాహం నాలుకలుచాచి మానవతను, నాగరికతను పరిహసిస్తున్న కర్కోటకత్వంలో ఎన్నికలు జరిపించి ప్రజాస్వామికాధికారాన్ని ఈనగాచి నక్కలపాలు చేయడం కంటె విరామాన్ని మరింతగా పొడిగించడమే వివేకవంతమైన విధానం అనిపించుకుంటుంది. పంజాబ్‌లో నేటి పరిస్థితికిదే అక్షరాలా వర్తిస్తుంది.

నిజమే., అక్కడ ప్రజాస్వామ్య నరళికి విఘాత మేర్పడి ఏండ్లూ పూండ్లూ గడిచిపోతున్నది. రాష్ట్రపతిపాలనను విధించి రేపటి నెల వదో తేదీకి మూడేళ్లు ముగుస్తుంది. ఇంత సుదీర్ఘకాలం ప్రజాస్వామ్యక్రమం దెబ్బతినడం అత్యంత బాధాకరమైన అంశమే. కాని, ఏమి చేయగలం! 'పవిత్ర ప్రజాస్వామ్య కలశాన్ని రక్తంతో, రాకాసి తత్వంతో అపవిత్రం చేసే పిశాచగణం నిర్విఘ్నంగా సంచరిస్తున్న చోట వోటు పెట్టె ద్వారా స్వేచ్ఛాభిప్రాయ ప్రకటనకు బొత్తిగా అవకాశం ఉండదు. నాగులు నర్తించేచోట ప్రజాస్వామిక పావురం ప్రశాంత మనుగడకు అణుమాత్రమైనా తావుండదు.

నేషనల్ ఫ్రంట్ అధికారంలోకి రావడంతోనే పంజాబ్‌లో ఎన్నికలు జరిపిస్తానని ప్రతిజ్ఞ చేసినమాట వాస్తవం. అందుకు తగిన పరిస్థితులను సృష్టించడానికి అది సల్పిన కృషి కూడా గమనించదగినదే. అయితే ఎప్పటి మాదిరిగానే ఆ కృషి బూడిదలో పోసిన పన్నీరయింది. సిక్కుల గుండెగాయాలు మాన్పడానికి తీసుకున్న చర్యల వల్ల ఉగ్రవాద నరహంతక క్రీడ ఆగిపోలేదు. సరికదా, ప్రజాస్వామిక పథం తొక్కి పార్లమెంటు గేటువరకూ నడచివచ్చిన సిమ్రంజిత్ సింగ్ మాన్ వంటి సిక్కుల ప్రతినిధులను కూడా టెర్రరిస్టులు బెదరించి వెనుకకు మళ్లించగలిగారు.

టెర్రరిస్టులను కాదని కేంద్ర ప్రభుత్వంతో సహకరించగలిగే గుండెనిబ్బరం అకాలీవర్గాల నాయకులెవ్వరికీ లేదని మరింత స్పష్టంగా రుజువయిపోయింది. బర్నాలా నుంచి బాదల్ వరకూ, తోహ్రా నుంచి మాన్ వరకూ ఎవరికీ ఆ సాహసం లేదనే సంగతి అనుమానాతీతం స్పష్టపడిపోయింది. ఈ పరిస్థితులలో రాష్ట్రపతి పాలనను పొడిగించడం తప్ప అన్యథా శరణం నాస్తి. సమయానికి పంజాబ్, హర్యానా హైకోర్టు కూడా ఇందుకు అనుకూలమైన అభిప్రాయాన్ని ప్రకటించింది.

పంజాబ్‌లో రాష్ట్రపతి పాలనను మరి ఆరునెలలుపాటు పొడిగించినంత మాత్రాన పుట్టిముంచిగిపోయేదేమీ లేదని, అందువల్ల రాజ్యాంగ మౌలిక ధర్మానికి విఘాతం కలుగుతుందని బాధపడవలసిన పనిలేదని హైకోర్టు ఇచ్చిన తీర్పులో వాస్తవిక దృక్పథం సమయానుగుణమైన విజ్ఞత, వివేచన తొణికిసలాడుతున్నాయి. అలాగే రద్దైన పంజాబ్ అసెంబ్లీ గడువు ఇంకో నెల రోజులలో ముగిసిపోతుంది గనుక ఈ చరమదశలో దానిని పునరుద్ధరించడం వల్ల ప్రయోజనం లేదని కూడా కోర్టు స్పష్టపరిచింది. చేసిన వాగ్దానాన్ని విస్మరించి పంజాబ్‌లో ఎన్నికలను మళ్లీ వాయిదా వేయడం ఎలా అనే సంకటస్థితి నుంచి ఫ్రంట్ ప్రభుత్వాన్ని కోర్టువారే బయటపడవేశారు. దుస్సాహసించి పంజాబ్‌లో ఎన్నికలు జరిపించినా వాటి ద్వారా అధికారాన్ని హస్తగతం చేసుకొనేది బుల్లెట్‌లే గాని బ్యాలెట్లు కాదు.

అందుచేత పంజాబ్‌లో రాష్ట్రపతి పాలనను మరి ఆరునెలలపాటు పొడిగించడమే ఇప్పుడు అన్ని విధాలా శ్రేయస్కరమైన చర్య అవుతుంది. ఎప్పుడో రద్దై పిసరంత ప్రాముఖ్యాన్ని కూడా సంతరించుకోని పాత అసెంబ్లీకి తిరిగి జీవంపోసే ఆలోచన వల్ల కూడా ఏ మాత్రం ప్రయోజనం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత టెర్రరిస్టుల ప్రాపకంతో పంజాబ్‌లో బలం పుంజుకున్న మూతన శక్తులు ఎలాగూ అట్టి అసెంబ్లీని సరిగ్గా మననివ్వవు. దానివల్ల సమకూరే ప్రజాహితం హుళక్కి. అందుచేత రాష్ట్రపతిపాలనను పొడిగించడమే ఇప్పటికి అత్యవసరమైన జాతీయకర్తవ్యం. అయితే రాష్ట్రపతిపాలన పొడిగింపును అనుకున్న తడవునే జరిపించే సామర్థ్యం ఫ్రంట్ ప్రభుత్వానికి లేదు. ఇందుకు పార్లమెంట్‌లో మూడింట రెండు వంతుల మెజారిటీ మద్దతుతో రాజ్యాంగ సవరణ జరపవలసి ఉంది. అందుకు ప్రధాన ప్రతిపక్షం. లోక్‌సభలో అతిపెద్ద పార్టీ కాంగ్రెస్ నుంచి సంపూర్ణ మద్దతు సమీకరించడం తప్పనిసరి. అదనుచూసి అడ్డం తిరగడం, వేసిన అడుగును వెనుకకు తీసుకోవడం అలవాటైన కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో కూడా చివరి నిమిషం వరకూ వేచీలు పెడుతుంది. ఫ్రంట్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే ఇబ్బందులపాలు చేస్తుంది. అయితే ఇటువంటి జాతీయ ప్రాధాన్యం గల విషయాలలో స్వీయరాజకీయ లాభాల దృష్టిని విడనాడి హుందాగా మద్దతు ఇవ్వడమే విజ్ఞత అనిపించుకొంటుంది. ఈ విజ్ఞత కాంగ్రెస్‌లో లోపించబోదని ఆశిద్దాము.

దండావతేగారి 'అప్నాఘర్ యోజన'

గృహ సమస్య ఒక్క మనదేశానికే కాదు, వర్ధమాన దేశాలన్నింటా-ఆమాట కొస్తే పారిశ్రామిక దేశాలలో సైతం-ఎన్నటికీ పరిష్కారంకాని 'శిఖండి' లానే తాండవిస్తుంది. సోషలిస్టు దేశాలుగా చెప్పబడేవి సైతం ఈ విషయంలో విజయం సాధించింది లేదనే చెప్పాలి. జనాభా పెరుగుదల, ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నత, ఏకవ్యక్తి-దంపతి కుటుంబాలు వృద్ధిచెందటం, విద్యా ఉద్యోగాల ఉపాధి అవకాశాలు పెచ్చి వాణిజ్య వ్యాపార కార్యాలయ కార్యకలాపాలు అపారంగా విస్తరించటం కనీసం మన దేశంలో -ఈ సమస్య ఇలకా జటిలం కావటానికి కారణం.

ఈ నేపథ్యంలో, ఇళ్ల అద్దెల పెరుగుదల, అద్దె ఇళ్లలో ఆ కామందులతో ఎదురయ్యే సమస్యలు, అసౌకర్యాలు, సంవత్సరాలు దశాబ్దాల తరబడి పదే పదే ఇళ్లు మారుతూ 'నిలకడ లేని' జీవితానికి కుటుంబం గురవుతూ వుండటం ఈ కారణాలతో సామాన్య, మధ్య తరగతివారు 'సొంతఇల్లు' అనే సుందర స్వప్నాని నిజం చేసుకోవటంకోసం పడే పాట్లు, నిరీక్షణ, తపన వర్ణనాతీతం. ఈ గృహ దాహం గురించి వ్రాయదం ద్రవించే ఎన్నో కథలు, గాథలు వివిధ సాహితీ ప్రక్రియలలోను వివరికి సినిమాలుగా కూడా ఇదివరకే వచ్చాయి.

అందుకే-దేశ దేశాల తాండవిస్తున్న ఈ దుస్థితిని, మానవాళి బహుళంగా గురవుతున్న గృహదాహాన్ని పరిష్కరించేందుకే ఈ దశాబ్దాన్ని అంతర్జాతీయ గృహకల్పనా దశాబ్దంగా ప్రకటించారు.

మన దేశంలో 80వ దశాబ్దం అంతా గృహభవన నిర్మాణ కార్యకలాపాలు ఎన్నడూ కనివినీ ఎరగనంతటి ఊపు అందుకొని పెద్ద ఎత్తున అతి విస్తారంగా సాగుతున్న సంగతి తెలిసిందే. అల్ప, అత్యల్ప ఆదాయవర్గాల వారికి ప్రభుత్వము స్వచ్ఛందసంస్థలు నిర్మించే ఒకేగది ఇళ్ల నుండి నగరాలలోనూ చివరికి సాధారణ బస్తీలలో కూడా నేడు మిన్నంటే అంతస్తుల భవనాలూ అపార్ట్‌మెంటులూ లెక్కకు మిక్కిలిగా, వడివడిగా నిర్మాణమయిపోతున్నాయి. కొద్ది సంవత్సరాల క్రితమే ఊహనయినా మనం సరిపెట్టుకోలేమనిపించిన అపార్ట్‌మెంట్ కల్చర్ సమాజంలో అతివేగంగా వ్యాప్తి చెందుతున్నది.

ఇటీవల కాలంలో ప్రభుత్వం గృహనిర్మాణ రంగంలోకి ఆర్థిక సహాయ సంస్థలను ప్రోత్సహించి మొహరించడమే మనదేశంలో గృహనిర్మాణ కార్యకలాపాలు ఇంతగా ఊపందుకోడానికి కారణం అని చెప్పవచ్చు. అనేక బ్యాంకులు, జీవిత భీమా సంస్థ, హడ్కో, హౌ.డి.ఎఫ్.సి. సహకార రంగ సంస్థలు ఈ రంగంలో గణనీయంగా తోడ్పాటునందిస్తున్నాయి. విశాలమయిన దేశ అవసరాల దృష్ట్యా నాల్గయిదేళ్ళ క్రితమే కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన 'నేషనల్ హౌసింగ్ బ్యాంక్' అవతరించిన పిమ్మట, అది కల్పించిన ప్రోత్సాహంతోను ఇన్సెంటివ్స్‌తోను ప్రైవేటు రంగంలో గృహనిర్మాణ రుణ సహాయ సంస్థలు అసంఖ్యాకంగా ఏర్పడ్డాయి. ఈ సంస్థల సంఖ్యే రమారమి వేయి వరకు ఉంటుందన్న విషయం గమనిస్తే గృహనిర్మాణ పరపతి రంగంలో రుణవితరణ కోసం ఎంత భారీగా పోటీ ఏర్పడిందో కూడా సూచనగా అర్థమవుతుంది. రిజర్వు బ్యాంకు మార్గదర్శక సూత్రాలననుసరించే వడ్డీరేట్లు తదితర అంశాలపై నేషనల్ హౌసింగ్ బ్యాంకు విధించిన పరిమితులకు లోబడే వ్యాపారం సాగించవలసి వున్నప్పటికీ ఇంత పెద్ద సంఖ్యలో పైచేటు వ్యక్తులు భారీ ఎత్తున పెట్టుబడులు గుమ్మరించి ఈ రంగంలోకి దూసుకురావడానికి హేతువేమిటి? హౌసింగ్ బ్యాంకు 'పరిమితి'కి లోబడిన ఆ వడ్డీ రేట్లే ఎంత లాభదాయకంగా, ఆకర్షణీయంగా వున్నది-దీనిని బట్టే బోధపడుతుంది. అంతేకాదు, ప్రభుత్వ రంగ గృహనిర్మాణ రుణసహాయ సంస్థలు కూడా అవే వడ్డీ రేట్లను వసూలు చేస్తుండడం గమనించాలి.

దీని అంతటి అర్థమూ ఏమంటే-అది ఏ సంస్థ అయినప్పటికీ గృహనిర్మాణ రుణాలపై అది వసూలు చేస్తున్న వడ్డీ రుణ గ్రహీతకు భారీగాను, నష్టదాయకంగానూ, అదే సమయంలో ఆ సంస్థకు అత్యంత లాభదాయకంగానూ ఉన్నదన్నదే ఈ రేట్లననుసరించి 1 లక్ష రూపాయలు గృహనిర్మాణం నిమిత్తం అప్పు తీసుకున్న వ్యక్తి ఆ రుణ తీర్మానానికి 20 ఏళ్ళ అవధిలో అసలు రు. 1 లక్ష, ఆ పైన సుమారు రు. 2 లక్షల నుండి 1 లక్షా 50 వేల వరకు వడ్డీ చెల్లించుకోవలసి రావడమే విషాదం! అన్ని గృహనిర్మాణ రుణ సహాయ సంస్థలలోనూ ఇదే పరిస్థితి.

కూడు, గుడ్డ వలతి మానవుని ప్రాథమిక అవసరాలే కాదు, ప్రజాస్వామ్య వ్యవస్థలో అవి మానవుని ప్రాథమిక హక్కులు కూడా. జాతియోద్యమనాడు ప్రజలాసించిన 'స్వాతంత్ర్యం' వాస్తవ అర్థం కూడా ఇదే. ఇవిలేని స్వాతంత్ర్యం, పిటి కోసం మనిషి పరాధీన జీవితం, పరాధీన మనుగడ సాగించవలసి వుండే వ్యవస్థ....అట్టి వ్యవస్థ మనిషికి స్వేచ్ఛనూ, స్వాతంత్ర్యాన్ని ప్రసాదించనే లేదని చెప్పవచ్చు. 'కనుకనే నలభై మూడేళ్ళ మన 'స్వరాజ్యం' కోట్లాది భారతీయ కుటుంబాల నిత్యానుభవంలో అర్థవిహీనమయినదయిపోయింది.

ఒక్క జనతా ప్రభుత్వ కాలం మినహాయిస్తే, యింతకాలమూ అవిచ్ఛిన్నంగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ హయాంలో ఏర్పడిన గృహనిర్మాణ రుణ సహాయ సంస్థలు ఇలా 'త్రిశంకు' జీవులకు వల్లమాలినవి కాగా, ఆ పార్టీ స్థానంలో అధికారంలోకి వచ్చిన నేషనల్ ఫ్రంట్ హయాంలో ఈ పరిస్థితి మరికొంత నరళమూ, సామాన్య, క్రింది మధ్య తరగతి ఆశాజీవులకు ఆనందదాయకమూ అయి వుండాలి. అందుకు అనుగుణంగానే కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ దండావతే హడావుడి అరంభించబడ్డ 'జి.ఐ.సి. గృహవిత్త లిమిటెడ్' సంస్థ అనేక విధాల ఈ వర్గాలకు ఆశాజీవంగా వుండగలదని సహజంగానే ఎవరయినా ఆశిస్తారు. అయితే ఈ 'గృహవిత్త లిమిటెడ్' కొత్త సీసాలో అందించిన పాత సారాయి లాగే, చూపుల గుర్రంగానే, ఇంతకు ముందున్న వెయ్యిటితో కలిసి వెయ్యొక్కటిగా మాత్రమే ఉంది తప్ప ఇది ఏ ప్రత్యేక పథకానికిగాని, ఏ ప్రత్యేక ప్రయోజనాలు ఉద్దేశించినదిగాగాని లేకపోవడం విచారకరం.

'జి.ఐ.సి. గృహవిత్త లిమిటెడ్' జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ నిర్వహణలో ఐ.ఎఫ్.సి.ఐ., యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, హౌ.డి.ఎఫ్.సి, భారతీయ స్టేట్ బ్యాంక్‌ల భాగస్వామ్యంతో ఏర్పడిన భారీ గృహనిర్మాణ సహాయ సంస్థగానే చెప్పవచ్చు. ఇది ప్రకటించిన "మీకో సొంత ఇల్లు" (అప్నా ఘర్ యోజన) పథకంలో కొన్ని సౌలభ్యాలూ, కొన్ని సరళమయిన ఏర్పాట్లూ కనిపిస్తాయి-

ఈ పథకం కింద విడివిడిగానూ, సమిష్టిగానూ వ్యక్తులకూ, సంస్థాగత యాజమాన్యాలకూ, ఇళ్లు కొనుక్కోడం, కట్టుకోడం, మరమ్మతులు లేదా నివాస గృహాల పునర్నిర్మాణాలకు-రుణ సదుపాయం కల్పించబడుతుంది. సికరమయిన ఉద్యోగుల నెల జీతాల వారి, అలాగే వృత్తి వ్యాపారాలలో స్థిరపడి వున్న వారూ ఈ పథకం క్రింద రుణ సహాయం పొందవచ్చు.

మిగతా రేపటి సంచికలో

-జివియల్

అజ తెలియని ఎగిరే పళ్లెం

సోవియట్ యూనియన్‌లోని మూర్మాన్స్క్ నగరంపై ఇటీవల ఎగురుతున్న తెల్లని విచిత్రమైన వలయాలను చూచేందుకు ప్రజలు యిళ్లనుండి బయటికొచ్చారు. శక్తిమంతమైన టెలిస్కోపులతో వారు ఆ వలయాల నుండి తాళ్లవంటి అంటెనాలు వేలాడడం గమనించారు. ఈ వలయాలు ఆకస్మాత్తుగా నారింజ రంగులోకి మారాయి. ఇలా ఎందుకు జరిగిందో వారికి అర్థం కాలేదు. స్థానిక జలవాతావరణ పరిశోధనా కేంద్రం వారు కూడా యిందుకు గల కారణాలను నిర్దిష్టంగా చెప్పలేకపోయారు. ఆ రోజు అదివారం కావడంతో స్థానిక భూభౌతిక అధ్యయనాల సంస్థ కార్యాలయం కూడా ఖాళీగా ఉండిపోయింది. అందువల్ల వారి నుండి కూడా ఇందుకు సమాధానం రాలేదు.

స్థానిక విమాన దాడి వ్యతిరేక కార్యాలయ ప్రతినిధి యుడొక ఫైద్ద బెలూన్ అయి ఉండవచ్చునని, శాస్త్రీయ పరిశోధనలోసం స్వీడన్ దానిని కొన్ని రోజుల క్రితం ప్రయోగించి ఉండవచ్చునని, వాయు ప్రవాహ దిశ కారణంగా అది కోలా ద్వీపకల్పానికి చేరి ఉండవచ్చునని చెప్పారు. దీనివల్ల పైచికరమైన ప్రమాదం లేదని తేల్చుకున్నాక కాల్పులు జరపనక్కరలేదని విమాన విధ్వంసక కార్యాలయం వారు నిర్ధారించారు.

మర్రిచెట్టు విశిష్టత

మర్రిచెట్టు తనడిలో ఎందరో మందికి ఆశ్రయం ఇస్తుంది కాని, తన క్రింద ఏ మొక్కను, చెట్టును పెరగనివ్వదు. అందుకే కొందరు ఎవరినైనా విమర్శించదలచుకొంటే మాటిగా విమర్శించకుండా "ఆమె కేంటి మర్రిచెట్టు లాంటివారు" అని అనడం కూడాకద్దు. ఆ సంగతి అలా వుంచితే చెట్లు అన్నిటిలో మర్రి చెట్టే ఎక్కువ కాలం వుంటుంది. మర్రిచెట్టు రెండువేల యాభై సంవత్సరాలకు మించి కుతుంది.

మన ఆర్థిక వ్యవస్థపై చమురు యుద్ధం ప్రభావం

ఇరాక్ ఆగస్టు 2 వ తేదీన కువైట్‌పై దండయాత్ర చేసిన రెండు రోజుల తరువాత బొంబాయి స్టాక్ ఎక్ఛేంజీలో పెనుమార్పులు సంభవించాయి. పాత రికార్డులను బద్దలుకొట్టేలా దాని ఇండెక్స్ పెరిగింది. ఎక్ఛేంజీ కార్యకలాపాలు మున్నెన్నడూ లేని విధంగా మరుకుదనాన్ని పుంజుకున్నాయి. అంతే కాదు. మరింతగా ఆశావాదపు ఆకాంక్షలు, నిరీక్షణలు కలిగాయి. ఆశాజనకపు భవిష్యత్తు కోసం ఎదురుతెన్నులు చూడటం జరిగింది. ఈ ఉత్సాహపూరితమైన సంతోష వాతావరణం మరెంతకాలం ఉంటుందో?

ఇది ఒక అసామాన్యమైన మార్పు. 1990 ఆగస్టు 2వ తేదీన ఇరాక్ సైన్యం చమురు నిల్వల సామ్రాజ్యంగా పేరుపొందిన కువైట్‌లోకి అతి భీకరంగా కవాతులు చేస్తూ ప్రవేశించింది. ఈ ఘటనా ప్రభావం రానున్న దశాబ్ద కాలంలో ప్రపంచ దేశాల ఆర్థిక, రాజకీయ అంశాలపై తప్పనిసరిగా ఉంటుంది. కువైట్‌పై ఆకస్మిక దురాక్రమణ సంభవించిన తర్వాత వారం రోజులలోనే ప్రపంచ దేశాలలోని ప్రముఖ స్టాక్ ఎక్ఛేంజీలు పదిశాతం వరకు తీవ్రంగా ప్రతిస్పందించాయి.

'యునైటెడ్ నేషన్స్ సెక్యూరిటీ కౌన్సిల్' వారి తీర్మానం వెలువడిన అనంతరం అమెరికా సైనిక దళాలు శరవేగంతో సౌదీ అరేబియా సామ్రాజ్యంలోకి చొచ్చుకుపోయాయి. అంతేకాదు. ఇరాక్ దేశపు ఆర్థిక సంక్షోభాన్ని తీవ్రంగా అంచనా వేస్తే, ఆకస్మిక స్థితిగతులను అదుపుచేయడానికే ఈ ఘటన సాయపడింది. అంతర్జాతీయ ఆర్థిక రంగంపై ఒక విధమైన స్థిరత్వం ఏర్పడింది. ఆగస్టు రెండవ, మూడవ వారాలలో అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ ఆర్థిక ప్రయోజనాలను సాధించే నిమిత్తం కువైట్‌కు వెళ్లటం, స్వల్ప పరిధిలోనే విజయం సాధించటం, టర్కీ, సౌదీ అరేబియాల సంయుక్త సమాలోచనతో ఇరాక్ ఆయిల్ తమ దేశాలలోని పైపులైన్‌ల ద్వారా రవాణాను నిరోధించటం, కువైట్ ఆయిల్ నిక్షేపాలను మినహాయించి ఏ ఇతర ఆర్థిక ప్రయోజనాలను పొందకుండా ఇరాక్‌ను నిరోధించటం - వంటి అనేక ఆసక్తికర సంఘటనలు జరిగాయి. ఇందుకు సంబంధించి ఇరాక్‌ను అనుకూలంగా మిడిల్ ఈస్ట్ దేశాలన్నిటా కనీసస్థాయిలో అధికార సమానతలు కన్పిస్తాయి.

ఈ పరిణామంతో స్టాక్ మార్కెట్‌లలోని పెట్టుబడిదారులకు స్వల్పకాలికంగానూ, దీర్ఘకాలికంగానూ అనేక చిక్కులు సహజంగానే కలుగుతాయి. ఇండియన్ స్టాక్ మార్కెట్లు - గతంలో అంతర్జాతీయ ఆర్థిక రంగాన్ని కుదిపివేసే మార్పులు సంభవించినప్పుడు చెక్కు చెదరకుండా నిలబడ్డాయి. అయితే ప్రస్తుత సంఘటనకు, తద్వారా సంభవించిన పరిణామానికి మన స్టాక్ మార్కెట్లు ఏ స్థాయిలో ప్రతిస్పందిస్తాయో పూర్తిగా ఒక ఖచ్చితమైన నిర్ణయం చేయలేము.

మిడిల్ ఈస్ట్ దేశాలలో ప్రధానమైన సంక్షోభం ఒకే ఒక్కటి. పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తుల రేట్లకే ప్రపంచవ్యాప్తంగా క్రూడ్‌ను సరఫరా చేయటం, ఇరాక్ దండయాత్ర జరిపిన వెంటనే అంతర్జాతీయ విపణిలో ఈ నెల సెప్టెంబర్‌లో విడుదల చేయవలసిన క్రూడ్ రేటు ఒక్కసారిగా పైకెగసింది. 26 - 27 డాలర్ల తగ్గుముఖం నుండి 30 అమెరికన్ డాలర్ల పెచ్చు వరకు విజృంభించింది. ఈ రేటు జూలై నెల రేటుకు వందశాతం ఎక్కువ.



ఈ కారణంతో నాఫ్తా (భూమిలోనుంచి తీయబడే ఒక తైలం), ఎథిలీన్, మరియు ఇతర పెట్రోలియం ఉత్పత్తులు కూడా పూర్వపు ధరలను మించిపోయాయి. ఇరాక్, కువైట్ దేశాలు కలిసి రోజుకు ఏడు లక్షల బారెల్స్ ఆయిల్‌ను ఎగుమతి చేసే సత్తా కలవారు. కువైట్‌కు రోజుకు అరులక్షల బారెల్స్ ఆయిల్‌ను శుద్ధిపరచగల సామర్థ్యం ఉంది.

ఆక్రమించబడిన కువైట్, ఇరాక్‌ల నుండి ఎగుమతులకు ఆటంకం ఏర్పడకపోవచ్చు. అయితే ఆయిల్ రేట్లు మాత్రం ఇకముందు దినదిన ప్రవర్ధమానం అవడం మాత్రం జరుగుతుంది. లేకపోయినా ప్రస్తుతం ఆకాశానికంటిన రేట్ల పరిధిలో నిలబడవచ్చు. ప్రత్యేకించి ఈ అంశంలో మన దేశం మాత్రం చాలా దుర్దృష్టకరమైన పరిస్థితిలో చిక్కుకుపోయిందని చెప్పవలసి వస్తుంది. కారణమేమిటంటే మన దేశం దిగుమతి చేసుకొనే ఆయిల్‌లో అత్యధిక భాగం ఇరాక్ నుండి, కువైట్ నుండి మాత్రమే విడుదలయ్యేది కావడం. అంతేకాదు, మనదేశంలోని ప్రస్తుత, నిల్వలు ఈ నెల మూడవ వారం వరకు మాత్రమే సరిపడా ఉన్నాయి. సెప్టెంబరు నెలాఖరు నుంచి భారతీయ పరిశ్రమలు వాస్తవమైన ఆయిల్ కొరతను ఎదుర్కోవడం జరగవచ్చు. పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తుల రేట్లు కూడా పెరగడంతో అనేక సమస్యలు తలెత్తడానికి అవకాశం ఉంది.

మనం గత కొన్నేళ్లుగా దేశంలోని పెట్రో కెమికల్స్ పరిశ్రమలకు విపరీత స్థాయిలో పెట్టుబడులను అందించియున్నాము. పి. వి. సి., హెచ్.డి.పి.ఇ., స్టైరిన్, ఎమ్.ఇ.జి. మరియు ఆల్ఫా ఒలిఫిన్స్ మొదలైనవాటి తయారీలో ప్రధానంగా ఉపయోగించే నాఫ్తా, ఎథిలీన్‌ల ధరవరలు పెరగడంతో మనదేశ పారిశ్రామిక రంగానికి చేటు వాటిల్లవచ్చు. ఈ పరిస్థితులలో లాభపడేవారూ ఉంటారు, నష్టపడేవారూ ఉంటారు. అది ముఖ్యం కాదు. కొన్ని పరిశ్రమలు నిలదొక్కుకోవచ్చు. లేదా నష్టాల ఊబిలో దగబడవచ్చు. దీనినే మనం గమనించాలి.

ఈ పారిశ్రామిక శ్రేణిలో అతిపెద్దదైన కంపెనీగా చెప్పుకోదగింది రిలయన్స్ పెట్రోకెమికల్స్ లిమిటెడ్. దీని హజీరా పెట్రో కెమికల్స్ కాంప్లెక్స్‌లోని మొదటి విభాగం ప్రణాళికలో - పి. వి. సి. ఉత్పత్తి ఏడాదికి ఇక్ష టన్నులు. ఎమ్.ఇ.జి. 60 వేల టన్నులు, హెచ్.డి.పి.ఇ. యాభైవేల టన్నులు, ఉత్పత్తి ప్రారంభానికి సకల ఏర్పాట్లు జరిగి ఉన్నాయి. వీటన్నిటికీ ఎథిలీన్ దిగుమతి అయివుపట్టు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎథిలీన్ రేటు కొద్దిగా పెరిగిన తరుణంలోనే ఈ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. (వాస్తవానికి) అంచనాల ప్రకారం 1990 జూన్‌లోనే ఉత్పత్తికి శ్రీకారం చుట్టవలసి ఉంది.)

(మిగతా రేపటి సంచికలో)

- శ్రీ వాసవ్య

మీరానాయర్, మరో చిత్రం...
'మిసిసిపి మసాలా'

బొంబాయి వీధుల్లో బ్రతికే బాలల అమరగాథను రూపొందించిన 'సలాం బాంబే' చిత్రంతో అటు అంతర్జాతీయ స్థాయి గుర్తింపును, కటు గడిసియుమైన వాస్తవిక విజయాన్ని సాధించిన భారతీయ 'నవతరంగ చిత్రకారిణి' మీరానాయర్ తన తదుపరి చిత్రానికి ఆ దక్షిణ అమెరికన్ ఖండంలో జరిగే పరిణామాల ప్రేమగాథను నేపథ్యంగా ఎంచుకున్నారు.

మిసిసిపి, జాంబియాలు బహుశ ఊహించడానికి వీలుకలిగిన అనుకొంటున్న ఈ 'మిసిసి మసాలా' అనే చిత్రంలో 1989లో నెల్సన్ మండేలా విడుదల రెండిలో వాషింగ్టన్ పదానికొక్క దీర్ఘమున్నాడు. 'స్టార్' అనే ఆకర్షణ కలిగిన చిత్రంలో నటించడంతో అయన క్రేజ్ మరికొంత పెరుగుతుంది. అమెరికా 'సైన్ చరిత్రలోని తొలి నల్లజాతి రిపబ్లికన్ గా మారిన ఒక ఉద్యోగ పారిశ్రామికవేత్త గురించి 'స్టార్' చిత్రం చెబుతుంది. 'మిసిసి మసాలా'లో శశాయిక్ పాత్రకు మారిన నటి అయిన నటి అయిన రోషన్ సేఠ్ నటించారు.

మిసిసిపి చదివిన ఒక స్త్రీకి 'కాన్పిటో క్లబ్'కి, ఆఫ్రికాలో జన్మించిన ఒక 'ఇండియన్' యువకుడికి మధ్య సాగిన ప్రేమగాథ ప్రధాన ఇతివృత్తంగా వుంది. ఆఫ్రికాలోని కుటుంబం ఆమె అమెరికా శాఖలో మారాలని ఆశిస్తారు. (ఇక్కడ కథలో) మిసిసిపీ ఒక 'మోటెల్'ని (మోటారు వాహనాల ప్రయాణికుల విశ్రాంతి స్థలాలు) నడుపుతుంటారు.

ఈ చిత్రానికి అమెరికన్ నటుడు డెంజిల్ వాషింగ్టన్, ఇంకా 'సలాం బాంబే' చిత్రానికి పనిచేసిన [illegible] మీరానాయర్ 'సలాం బాంబే' చిత్రానికి పనిచేసిన సాంకేతిక నిపుణులు కొందరు 'మిసిసి మసాలా'కి కూడా పనిచేస్తున్నారు.

[illegible]

ప్రభుత్వ చర్యవల్ల ధరలు పెరిగేప్రమాదం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు "ఎ.పి. అగ్రికల్చరల్ ప్రొడ్యూస్ మరియు లైవ్ స్టాకు చట్టం" క్రిందవున్న 74(1) నిబంధనను తొలగించుటకు 20-2-1987 తేదీన జి.వో. నెం. 93 (పి.అండ్.యస్.) ద్వారా ప్రిలిమినరీ నోటిఫికేషన్‌ను జారీ చేశారు. ఈ నిబంధనక్రింద రైతుల వద్ద నుండి వ్యాపారస్తులు కొనుగోలు చేసిన ముడి ఆహారపదార్థములు కొనుగోలు చేసిన ఏరియాకు సంబంధించిన మార్కెట్‌కమిటీకి ఫీజు చెల్లించితెచ్చి వస్తులు చేసినచో సదరు ముడిసరుకు గమ్యము చేరుటకు త్రోవలో మరొక్క మార్కెట్‌కమిటీ ఏరియాలద్వారా తెచ్చినను రెండవసారి ఫీజు చెల్లించనవసరము లేదు. యీ నిబంధన తొలగించితే ప్రతి మార్కెట్ ఏరియాలోను మార్కెట్‌ఫీజు చెల్లించవలసి వుంటుంది. ప్రిలిమినరీ నోటిఫికేషన్ వెలువడిన వెంటనే వ్యాపారస్థులనేకములయిన ఆక్షేపణలను ప్రభుత్వం వారికి పంపుకొనగా గత 3 వ్వర సంవత్సరములనుండి సదరు ప్రతిపాదన అమలు పరచలేదు.

కాగా యిప్పుడు అమలు పరచవలెననెడి ఉద్దేశ్యమున్నదని తెలియవచ్చినది జూలై 74(1) తొలగిస్తే, కొనుగోలు ఖరీదు పెరుగుటయేగాక దానిపై కూడా సేల్సుటాక్సు చెల్లించవలసి వుంటుంది. యివన్నీ లెక్కలోనికి తీసుకుని రైతు లవద్ద నుండి వ్యాపారస్తులు ముడిసరుకులు కొనుగోలు చేయవలసి వుంటుంది. అప్పుడు రైతులకు యిప్పుడు లభించుచున్న ధరపడిపోయే అవకాశం వుంది ఈ విషయాలన్నీ కలసి పప్పుల అమ్మకపు రేట్లు నిర్ణయము చేయవలసి వున్నందున ప్రజలు హెచ్చురేట్లమీద కొనుగోలు చేయవలసి వస్తుంది. కనుక వర్తకులకు యీ విషయములోగల యిబ్బందులకు తోడు అటు రైతులు ఇటు కొనుగోలుదారులు (ముఖ్యముగా పేద, మధ్యతరగతివారు) యిబ్బందులు పరిగణనలోనికి తీసుకుని ప్రభుత్వంవారు 74(1) రూలును తొలగించకుండగా యథాతథంగా వుంచకోరుచున్నాము. మెంటా మస్తాన్ రావు
విజయవాడ

అమరుడు ఉషశ్రీ

ఆకాశవాణి ద్వారా కొన్ని వేల మందిని తన అభిమానులుగా చేసుకొని తన అద్భుతమైన స్వరంతో రామాయణ, మహాభారత గ్రంథాలను పులంగా వివరించి చెప్పే ఉషశ్రీ మరణించారని తెలియగానే మనను ఒక్క క్షణం మౌనంగా రోదించింది. గంభీరమైన స్వరంతో సామాన్య మానవునికి అర్థమయ్యే రీతిలో చిన్న చిన్న వాక్యాలతో చేసిన ఆయన ప్రసంగాలు ఆణిముత్యాల్లా ఉండి సామాన్య ప్రజాసీకం రామాయణ, మహాభారత గ

'ఆంధ్ర సచిత్ర వారపత్రిక'
సకుటుంబంగా చదవదగ్గ వినోదపత్రిక

ఛైర్మన్‌ని నిర్లక్ష్యం చేశారు:కాప్ర కౌన్సిలర్ల ఆగ్రహం

కాప్ర, సెప్టెంబర్ 13: నాచారంలోని హెచ్.ఎం.టి.నగర్‌లో మంచినీటి సరఫరాకు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా స్థానిక మున్సిపల్ ఛైర్మన్‌కి ప్రాధాన్యత నివ్వకుండా నిర్లక్ష్యం చేశారని, కాప్ర కౌన్సిల్ సర్వసభ్య సాధారణ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు తీవ్రమైన ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు.

సెప్టెంబర్ 10వ తేదీ ఉదయం మున్సిపల్ ఛైర్మన్ శ్రీ బి.రాజిరెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తె.దే.పి.పి.ఐ.(ఎం.ఎల్) కౌన్సిలర్లు హాజరుకాలేదు. ఒక బి.జె.పి. సభ్యుడు దాదాపు 12 మంది కాంగ్రెస్(ఐ) సభ్యులు హాజరైనారు.

సమావేశంలో ముందుగా వివిధ ప్రజా సంక్షేమ పథకాలను అమలుపరచేందుకు, ఆమోదం కొరకు 28 అంశాలతో కూడిన ఎజెండాను కౌన్సిల్ సభ్యులకు అందజేశారు. 7 గురు కాంట్రాక్టర్లకు పనులు కేటాయించటానికి ఆమోదించగా, ఒకరిద్దరు కాంట్రాక్టర్లకు పనులు ఛన్నవడ్డని ఆదేశించారు. వివిధ పథకాల నిర్వహణకు రూ. 4లక్షల 61 వేల 8 వందలు ఖర్చు చేయటానికి కౌన్సిల్ ఆమోదించింది.

కౌన్సిల్‌లో ముందుగా సాగిన సమావేశంలో నాచారంలో జరిగిన మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు చేసిన మంచినీటి ప్రారంభోత్సవం చర్చకు వచ్చింది.

నాచారం హెచ్.ఎం.టి. నగర్‌లో మాజీ ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేసిన, ఇంటింటికి మంజీరా మంచి నీరు పథకం, ప్రారంభోత్సవానికి స్థానిక మున్సిపల్ ఛైర్మన్ శ్రీ బి.రాజిరెడ్డికి అధికార ఆహ్వానంగానీ, ప్రాధాన్యతగానీ ఇవ్వలేదనీ, మున్సిపల్ నిధులను సేవలను పొందినకాలనీవాసులు, స్థానిక వార్డు కౌన్సిలర్ శ్రీ రామకోటేశ్వరరావు ఛైర్మన్‌ని నిర్లక్ష్యం చేశాడని కాంగ్రెస్ కౌన్సిలర్ శ్రీ అంజిరెడ్డి ఆగ్రహంతో విమర్శించారు. దానికి పలువురు కౌన్సిలర్లు మద్దతు తెలియజేస్తూ మాట్లాడారు.

తన కాలనీలో జరిగిన ప్రారంభోత్సవం గురించి ఛైర్మన్‌కి తెలిపానని శ్రీ రామకోటేశ్వరరావు అన్నారు.

మాజీ ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం గురించి తన కేమీ తెలియదనీ, అందరిలాగానే, మామూలు ఆహ్వానపత్రాన్ని తెచ్చినాకు చెప్పారుతప్ప, వివిధమైన వివరాలు నాకు తెలువలేదని ఛైర్మన్ శ్రీ రాజిరెడ్డి ఆగ్రహం తెలిపారు. కాలనీ మంచినీటి సరఫరాకు తాను విశేషంగా కృషిచేసి, సహకారం అందించానన్నారు.

వేలాదిరూపాయలు మున్సిపల్ నిధులు ఇచ్చినా, మున్సిపల్ ఛైర్మన్ నిర్లక్ష్యం చేయటంవల్ల కౌన్సిల్‌లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయగా, దానికి విరసనగా శ్రీ రామకోటేశ్వరరావు తాను వాకౌట్ చేస్తున్నానంటూ వెళ్ళిపోయారు.

ఆతరువాత 18వ వార్డు కౌన్సిలర్ శ్రీ జలగం వెంకటేష్ తనవార్డులో రూ.18 లక్షలు ఖర్చుచేసి, అభివృద్ధి చేశానని పత్రికా ప్రచారం చేయటంవల్ల ఇతర కౌన్సిలర్ల ప్రాతినిధ్యానికి తీవ్ర నిహతం కలిగిందని శ్రీ బి. సుబ్బారావు శ్రీ అంజిరెడ్డి శ్రీ పనసారెడ్డి, సాంబయ్య తదితరులు అభ్యంతరం తెలియజేశారు.

శ్రీ వెంకటేష్ ఒక్కడే రూ.18 లక్షలతో వార్డు అభివృద్ధిచేస్తే మిగిలిన కౌన్సిలర్లు ఏమీ చేయటంలేదని ప్రజలు అపోహపడే విధంగా వ్యవహరించినందుకు నిరసన వ్యక్తం చేశారు. దానికి ఛైర్మన్ శ్రీ రాజిరెడ్డి ఫ్లోర్‌లీడర్ శ్రీ పి.రాములు సభ్యులకు సర్దిచెప్పటంతో కౌన్సిల్‌లో గొడవ సద్దుమణిగింది.

నాచారంలోని 14వ వార్డు పరిధిలోని ప్రజలనుండి, కార్డులను ఇచ్చి, రూ. 10 లు వసూలుచేస్తున్నందుకు దాతికి మంచినీరు సరఫరా సంబంధిత కౌన్సిలర్ శ్రీ రామకోటేశ్వరరావు మీదే వుందని ఛైర్మన్ శ్రీ రాజిరెడ్డి అన్నారు. అధికారులు మాటిమాటికి శెలవు పెడుతున్న విషయంలో ఆంతర్యం ఏమిటో తెలియటంలేదన్నారు. అనేక అభివృద్ధి పథకాలను-అమలుచేస్తున్నమనం, మున్సిపల్ పరిధిలో విద్యాభివృద్ధికి కృషిచేయటం లేదన్నారు.

రాష్ట్రంలో ఆంధ్రా, రాయలసీమ ప్రాంతాలలో ఆయన స్థానిక పాఠశాలలు మున్సిపల్ పరిధిలో ఉన్నాయనీ అదే తెలంగాణ ప్రాంతంలో లేదనీ, కనుక పాఠశాలల విషయంలో మనకు అధికారం లేనందున ఏమీ చేయలేకపోతున్నామని వివరించారు. అయినా వివిధ సమావేశాలలో ఉన్నతాధికారులతో తాను ఈ విషయం చర్చించానని ఆయన అన్నారు. అవసరమైతే మరోసారి మున్సిపల్ శాఖా మంత్రితో సమావేశమై చర్చిద్దామని ఛైర్మన్ శ్రీ రాజిరెడ్డి తెలిపారు.

మున్సిపల్ పరిధిలో వివిధ కాలనీల పారిశుద్ధ్యం అభివృద్ధి పనులు నిర్వహించు కౌన్సిల్‌కి వారు గిఫ్టెడ్ రాసి ఇవ్వలేదని శ్రీ అంజిరెడ్డి అడిగారు. కౌన్సిలర్లు లోరాసి ఇచ్చారనీ, అలా చేయనివారి ప్రాంతాలలో పర్మిషన్లు అపివేస్తామనీ, హుడా, మున్సిపల్ నిబంధనలనుగుణంగానే పర్మిషన్లు ఇస్తున్నామని ఛైర్మన్ చెప్పారు. మున్సిపల్ ఆస్తుల రక్షణకు బోర్డులు పెట్టిస్తామని ఆయన అన్నారు.

కౌన్సిల్‌లో సాగిన వివిధ అంశాలలో వైస్-ఛైర్మన్ శ్రీ పి. మహేశ్వర్, ఫ్లోర్‌లీడర్ శ్రీ పి.రాములు సభ్యుల చర్యలను సమన్వయపరచటం జరిగింది.

సభ్యులు సూచించిన అనేక అంశాలను పరిశీలించి, తప్పక చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ సభకు హామీ ఇవ్వటం జరిగింది. (కం)

పుష్కలంగా పాలుసప్లయి చంద్రమౌళి హామీ

లాలాపేట, సెప్టెంబర్ 13: జంటనగరాలలోని పౌరులకు వివిధ శుభకార్యాల సందర్భంగా అడిగినవారికి అవసరమున్నంతమేరకు, వివిధమైన ఆటంకాలు లేకుండా పాలను అందిస్తామని, కులాలకు మతాలకు అతీతంగా అన్నివర్గాలవారి పండుగల సందర్భంలో పాలకు ఇబ్బంది పడకుండా పౌరులకు నగరుపై పాలసరఫరా చేస్తామని ఎ.పి.డి.డి.సి. అధ్యక్షులు శ్రీ కొండవల్లి చంద్రమౌళి రెడ్డి తెలియజేశారు.

ప్రజలు వారివారి అవసరాలను తెలియజేస్తూ వారి కెంత పరిమాణంలో పాలుకావలయునో తెలుపుతూ ఒకరోజు ముందుగా లాలాపేట డైరీ కార్యాలయంలో సొమ్ముచెల్లించి పాలను పొందవచ్చునని ఆయన తెలిపారు.

నగరంలో పాలవినియోగదారుల సౌకర్యార్థం, అనేక ఏర్పాట్లను చేశామనీ రానున్న దసరా, నవరాత్రులకు పాలసరఫరా అదనంగా ఏర్పాటుచేస్తున్నామని ఆయన వివరించారు. నగరంలోని వివిధ ప్రాంతాలలో పాలసరఫరాను మెరుగుపరచటానికి కావలసిన ఏర్పాట్లను విస్తృతపరిచామన్నారు.

వివిధ కాలనీలలోనున్న సంక్షేమసంఘాల ద్వారా ఆయా కాలనీలలోపాలసరఫరా బూత్‌లను మంజూరుచేస్తున్నామని ఆయన వివరించారు.

పాల సరఫరా కానిప్రాంతాలవారు ఇబ్బందులనెదుర్కొనేవారు డైరీ కార్యాలయంలో తెలియజేస్తే తగిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అవసరమైతే కొన్నిచోట్ల అదనపు పాలబూత్‌లను కూడా ఇస్తామని తెలిపారు.

జంటనగరాల పౌరుల అవసరాలకు సరిపడినంత పాల దిగుమతిని తట్టుకోటానికి సిద్ధంగా తెలంగాణా జిల్లాలో పాల ఉత్పత్తిని అధికం చేయటానికి కావలసిన ఏర్పాట్లను గావించామని శ్రీ రెడ్డి వివరించారు.

గత తె.దే. ప్రభుత్వహయాంలో డైరీ తీవ్రమైన నష్టాలకు గురైందనీ, రూ. 43 కోట్ల నష్టాల ఊబిలో కూరుకుపోయిందని శ్రీ రెడ్డి ఆరోపించారు. ప్రస్తుతం నష్టాలను పూడ్చుకుని లాభాల బాటలో అడుగుపెట్టిందనీ కొద్దికాలంలోనే డైరీ సంస్థ గత వైభవాన్ని సంతరించుకుని ప్రగతిపథంలో నడుస్తుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ రెడ్డి డైరీ అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత వినూత్నమైనమార్పులు తెచ్చారనీ, ఉద్యోగుల ఇబ్బందులను, వినియోగదారుల బాధలను పాలనాపరమైన అవరోధాలను సమయస్ఫూర్తితో, మానవతా దృక్పథంతో పరిష్కరిస్తున్నారనీ కొందరు సీనియర్ అధికారులు తెలియజేశారు.

తె.దే. ప్రభుత్వహయాంలో వేధింపులకు గురై ఉద్యోగాలు పోగొట్టుకున్న కొందరు అధికారుల సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించి, వారికి తిరిగి ఉపాధి లభించేయటానికి ఆయన తీవ్రంగా కృషిచేసినట్లు తిరిగి ఉద్యోగాలు పొందిన అధికారులు ఆనందం వ్యక్తం చేశారు.

క్రిందిస్థాయి ఉద్యోగులు సైతం శ్రీ చంద్రమౌళి రెడ్డి సేవలను ప్రశంసిస్తూ శ్రీ రెడ్డి హయాంలో డైరీ సంస్థ అత్యున్నతస్థాయికి ఎదుగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. (కం)

విలేఖరులపైదాడికి ఖండన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 13: సోమవారం నగరంలో పత్రిక విలేఖరులపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని ప్రో- రిజర్వేషన్ కమిటీ నాయకుడు డా.సుధాకర్ అన్నారు.

ప్రజలకు వాస్తవాలను తెలియజేయాల్సిన పత్రికలు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

14వ తేదిన 'మానవహారం' 15న ప్రధాని శ్రీ వి.పి.సింగ్‌కు విజ్ఞాపన పత్రం తరువాత నగరంలోని ముఠికివాడలో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

త్వరలో జరగబోయే నగర బంద్‌ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈ ఏడాది 49 బి.సి.హాస్టళ్లు

జగిత్యాల, సెప్టెంబరు 13:(నవవార్త) ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో 23 జిల్లాలో బలహీన, వెనుకబడినవర్గాల విద్యార్థులకొరకు జిల్లాకు మూడు చొప్పున మొత్తం 49 హాస్టళ్ళను ప్రారంభించనున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ జె.గీతారెడ్డి తెలిపారు.

ఇటీవల జగిత్యాలలోని గెస్ట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ జిల్లాకు మూడు చొప్పున ప్రారంభించే హాస్టళ్ళలో బలహీన, వెనుకబడిన వర్గాలకు రెండు, హరిజనులకు ఒకటి ప్రత్యేకించామని ఆమె చెప్పారు. బలహీనవర్గాలు, హరిజనుల అభ్యున్నతికై రాయలసీమ, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో మూడు రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలను ప్రారంభించనున్నట్లుకూడ ఆమె చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలలో హరిజనుల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి వ్యవసాయ భూములు, నీటి వసతి కల్పించడం తదితర కార్యక్రమాలకు దశలవారీగా వందకోట్ల రూపాయలను ఈ ప్రణాళిక కాలంలో ఖర్చు చేయనున్నట్లు ఆమె చెప్పారు. గ్రామాలలో ఉన్న భూమిని మార్కెట్ విలువకు ప్రభుత్వం కొనుగోలు చేసి అట్టి భూమికి నీటి పారుదల సౌకర్యం కల్పించి హరిజనులకు పంచనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. హరిజన కాలనీలలో అంతర్గత రోడ్లు, విద్యుత్ సౌకర్యాల విషయమై కూడ సంబంధిత అధికారులతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని ఆమె చెప్పారు.

రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాలలో గిరిజనుల అభివృద్ధికి 65 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నట్లు డాక్టర్ గీతారెడ్డి అన్నారు. మంత్రితోపాటు జగిత్యాల శాసనసభ్యుడు శ్రీ టి.జీవన్‌రెడ్డి బుగ్గారం శాసనసభ్యులు శ్రీ జె.రత్నాకర్‌రావు. మెట్‌పల్లి శాసనసభ్యులు శ్రీ సి.హెచ్.విద్యాసాగర్‌రావు కూడ విలేఖరుల సమావేశంలో పాల్గొన్నారు.(కం)

ఉత్తరాంధ్రలో పి.సి.సి.నేత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 13: రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ వి. హనుమంతరావు ఈ నెల 17,18, 19 తేదీలలో విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో పర్యటించనున్నారు. 17వ తారీకున ఆయన నగరం నుండి బయలుదేరి విశాఖపట్నం చేరుకుంటారు. అక్కడ జిల్లా కాంగ్రెస్ కమిటీ, నగర కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో శ్రీ హనుమంతరావు పాల్గొంటారు. రాత్రికి విశాఖలోనే ఉండి మర్నాడు ఉదయం శ్రీకాకుళం చేరుకుంటారు. శ్రీ కాకుళంజిల్లా, నగర కాంగ్రెస్ కమిటీ కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం 19వ తేది సాయంత్రానికి తిరిగినగరం చేరుకుంటారు.

ఈసారైనాక్యాబినెట్ విస్తరణలో నల్లగొండకనిపిస్తుందా

సూర్యాపేట, సెప్టెంబర్ 13: ఈనెల మొదటివారంలో ముఖ్యమంత్రి డా.చెన్నారెడ్డి విస్తరించిన మంత్రివర్గంలో నల్లగొండ జిల్లాకు స్థానం ప్రాతినిధ్యం లభించకపోవడంతో జిల్లా ప్రజలు నిరుత్సాహపడ్డారు.

నల్లగొండజిల్లాలో కాంగ్రెస్‌పార్టీ 12 స్థానాలలో కేవలం 3 స్థానాలలో కాంగ్రెస్ పార్టీ గెలవగలిగింది. చలకుర్తి నియోజకవర్గం నుండి మాజీ మంత్రి శ్రీ కుందూరు జానారెడ్డి ఎన్నికలముందే కాంగ్రెస్ తీర్థంపుచ్చుకున్నవాడు. శాసనసభ్యుడిగా సీనియర్ అయినా కాంగ్రెస్‌పార్టీలో చాలా జూనియర్. రెండవవారు మిర్యాలగూడెం శాసనసభానియోజకవర్గం నుండి తొలిసారిగా ఎన్నికైన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ తిప్పన విజయసింహారెడ్డి రాజకీయాలకు క్రొత్తగా వచ్చిన వ్యక్తి. ఇక మూడవవారు తుంగతుర్తి శాసనసభా నియోజకవర్గం నుండి ఎన్నికైన శ్రీ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి వరుసగా రెండు సార్లు గెలిచి అందరికంటే సీనియర్ కాంగ్రెస్ శాసనసభ్యుడుగా ఉన్నారు.

జిల్లాలో అన్ని రాజకీయపార్టీలవారు, కాంగ్రెస్‌పార్టీ వారు కూడా మంత్రి వర్గ విస్తరణలో శ్రీ ఆర్.దామోదర్‌రెడ్డికి మంత్రిపదవి వస్తుందని నకిరేకల్లు, సూర్యాపేట, తుంగతుర్తి ప్రాంతాలు అభివృద్ధి అవుతాయని వూహించుకున్నారు. గతంలో కాంగ్రెస్‌పార్టీ హయాంలో మంత్రి అయినవారు జిల్లాను అభివృద్ధిలోనికితేలేక పోయారని, తె.దే. ప్రభుత్వంలో మొదటినుండి ఎక్కువకాలం మంత్రులుగావున్న శ్రీయుతులు కుందూరు జానారెడ్డి, మంత్రులు మిర్యాలగూడెం, చలకుర్తి నియోజకవర్గాలను, శ్రీ నర్సింహారెడ్డిలు [illegible] ప్రాంతాన్ని, శ్రీ మాధవరెడ్డి భువనగిరి ప్రాంతాన్ని ఈ మధ్య భాగా అభివృద్ధిలోనికి తెచ్చారని ఆ ప్రాంతాలతోపోలిస్తే సూర్యాపేట తుంగతుర్తి నకిరేకల్ నియోజకవర్గాలు బాగా వెనుకబడివున్నాయని స్పష్టమవుతుంది. ఈ ప్రాంతాలలో కమ్యూనిస్టుల ప్రాబల్యం వుండే కాంగ్రెస్ పార్టీవారికి వేధించడం జరుగుతోంది. దామోదర్‌రెడ్డి శాసనసభ్యునిగా ఎన్నికయిన తర్వాత యువతలో ఉత్సాహం పెరిగింది. ప్రతి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వారే గెలవడం జరుగుతుంది.

సూర్యాపేట, తుంగతుర్తి, నకిరేకల్లు ప్రాంతాలలో నీళ్లవసతిలేక ప్రజలు కష్టపడుతున్నారు. సూర్యాపేట మండలంలో మూసీప్రాజెక్టు ఉన్నా నీళ్ళు రాబడి సరిగ్గాలేక లాభం లేక పోయినది. దానిలోకి శ్రీశైలం కాలువగాని, శ్రీ రాంసాగర్ కాలువలుగాని వచ్చిపడితే ఇక్కడి రైతాంగానికి సూర్యాపేట పట్టణ ప్రజలకు మంచినీటి సమస్య తీరుతుంది. దీని గూర్చి జిల్లాలోపట్టించుకున్న కాంగ్రెస్ నాయకులే లేరు. ఇటీవల శ్రీ దామోదర్‌రెడ్డి శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత ఈ సమస్యపై ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకోని ప్రజలు దామోదర్‌రెడ్డికి మంత్రిపదవి లభిస్తే శాశ్వత నీటిసరఫరా లభించితమ ప్రాంతం బాగుపడుతుందని ఆశిస్తున్నారు.

ముఖ్యంగా బాగా వెనుకబడిన ప్రాంతాలైన తుంగతుర్తి, సూర్యాపేట, నకిరేకల్లు నియోజకవర్గాలలో కమ్యూనిస్టు, తెలుగుదేశం పార్టీ వారి ప్రాబల్యం ఎక్కువగా ఉండి కాంగ్రెస్ కార్యకర్తలను వేధిస్తున్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్‌పార్టీలో మూడా రాజకీయాలకు కార్యకర్తలలో నిరుత్సాహం పెరిగింది. ఈ తరుణంలో శ్రీ దామోదరరెడ్డి మంత్రి కావడం ఎంతైనా అవసరమన్నది ఈ విషయంపై అన్ని రాజకీయపార్టీలవారు ముఖ్యంగా కాంగ్రెస్‌పార్టీవారు దామోదరరెడ్డికి ఎందుకు మంత్రిపదవి ఇవ్వలేదో అని ఆలోచిస్తు ఇప్పటికైనా రానున్న మంత్రివర్గ విస్తరణలో శ్రీ దామోదర్‌రెడ్డికి మంత్రిపదవి ఇవ్వాలని ముక్తకంఠంగా కోరుతున్నారు. (కం)

నల్గొండకు 3కోట్లు కావాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 13: నల్గొండ జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను తట్టుకోవడానికి, గతంలో గండ్లు పడిపోయిన చెరువులు, కుంటలు, గండ్లు మరమ్మత్తు చేయడానికి ప్రభుత్వం 3 కోట్లు విడుదల చేయాలని మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వి.నారాయణరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

వాహనాల రాకపోకలకు అసౌకర్యంగా ఉన్న రోడ్లను మరమ్మత్తు చేయడానికి కూడా ప్రభుత్వం పంచాయతీ రాజ్, రోడ్లు, భవనాలు, నీటి పారుదల శాఖలకు తగినన్ని నిధులు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతం మినహాయిస్తే జిల్లాలోని 59 మండలాల్లో 49 మండలాలు అనావృష్టికి గురయ్యాయని ఆయన తెలిపారు. వేల ఎకరాల పంట భూములు సాగులోకి రాకుండా ఉన్నాయనీ, రెండేండ్లు క్రితం వచ్చిన భారీ వర్షాల కారణంగా తెగిపోయిన కుంటలు చెరువులు నేటికీ బాగుకాలేదని ఆయన అన్నారు. మెట్ట బాగుకాలేదని ఆయన అన్నారు. మెట్ట ప్రాంతాల్లో వేసిన జొన్న, జొన్న, శనిగ పంటలు 25 శాతం మాత్రమే రైతుల చేతికందే పరిస్థితి ఉందనీ, గత సంవత్సరం పొగాకుకు తగిన ధర పలుకనందున రైతులు ఆముదం, ప్రత్తి ఎక్కువగా సాగు చేశారనీ, మంచి పూత దశలో వీరులేక ప్రత్తిరైతులు బాగా దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందనే శ్రీ వి.నారాయణరావు ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే రైతులు విద్యుత్ కోతవల్ల చాలా నష్టపోతున్నారనీ, ఈ పరిస్థితిని సరిదిద్దాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మృతిచెందినటి.టి.డి.ఉద్యోగుల పిల్లలకు ఉద్యోగాలు?

తిరుమల, సెప్టెంబరు 13:(నవవార్త): తిరుమల ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశం ఈనెల 11వ తేదీన ఎస్.వి. అతిథి గృహంలో జరిగింది. ఈ సమావేశంలో కొన్ని నిర్ణయాలు తీసుకొనటం జరిగింది. ఈ నిర్ణయాల సమసరించి వచ్చే ఏడాది పిఱవరి రెండవ తేదీన నిర్వహించబోయే ఉచిత నేత్ర చికిత్సాశిబిరం నిమిత్తం రు. 90 వేలు మంజూరుచేశారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని టి. టి. డి. వారి ప్రచురణల అమ్మకాలలో మరింత రిబేటు విస్తారిస్తారు.

పదిలక్షల విలువైన పరికరాలను ఎస్. వి. వి. ఆర్. ఆసుపత్రికి సమకూరుస్తారు. తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి కళాశాల విద్యార్థుల కొరకు హాస్టల్స్ నిర్మాణానికై రు. 43 లక్షలు కేటాయిస్తారు. తిరుమలలో చెక్కతో నిర్మించే జనమేజయుని విగ్రహం కోసం రు. 23 వేలు కేటాయించారు. శ్రీవారి దేవాలయాలకు బ్రహ్మరథాల నిమిత్తం రు. 45 వేలు మంజూరుచేశారు. 1919లో గోదావరి పుష్కరాల సందర్భంగా రాజమండ్రిలో నున్నయవిగ్రహాన్ని సెంకోల్పడానికి కొంత డబ్బు ఆయాన్ని అందిస్తారు.

గోదావరి పుష్కరాలకు రు. 20 లక్షలు ఉదారంగా ఇవ్వటానికి నిర్ణయించారు. విధినిర్వహణలో మృతిచెందిన టి. టి. డి. ఉద్యోగుల పిల్లలకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి నిర్ణయించారు. కాశీమఠ, పుష్పగిరి స్వాములవారికు ఇతర మఠాలకు చెందిన స్వాముల మాదిరిగాను ఆలయ మర్యాదులు కలిగించేందుకు నిర్ణయం తీసుకున్నారు. శ్రీవారి వజ్రకిరీటానికి మరమ్మతులు చేయడానికి మద్రాసునుండి వజ్రాల వర్తకులను పిలిపిస్తారు. టి. టి. డి. వారి సప్తగిరి ప్రచురణలకు కంట్రోలర్‌గా శ్రీ రామకృష్ణశాస్త్రికి నియమిస్తారు. టి. టి. డి సూపర్ స్పెషాలిటీస్ ఆసుపత్రికి ప్రత్యేక అధికారిగా శ్రీ టి. ఇ. శేషాచారిని నియమిస్తారు.

క్రొత్తపూజారులు

తిరుపతి నుండి తిరుమలవచ్చే త్రోవలో నున్న అక్కగారి గుడి, అంజనేయుస్వామి విగ్రహానికి పూజారులను నియమిస్తారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభంకాక ముందే పరకామణికి క్రొత్తప్రదేశానికి మార్చటానికి నిర్ణయం తీసుకున్నారు.

బ్రహ్మోత్సవాల సందర్భంగా రు. 3 లక్షల విలువైన లడ్డూలను యాత్రికుల సౌకర్యార్థం నిల్వ ఉంచుతారని రాష్ట్ర దేవాదాయమంత్రి శ్రీ కె. బాపిరాజు, ఆలయ ఇ. ఓ. శ్రీ ఎం. వి. ఎస్. ప్రసాద్ తెలియజేశారు.

గార్డెన్ పనివారిడిమాండ్లు

మొత్తం 13 డిమాండ్లతో కూడిన ఒక వినతిపత్రాన్ని ఉద్యానవన కార్మికులు ఇ. ఒ.కు సమర్పించారు. తమ డిమాండ్లను ఈనెల 21 లోగా పరిష్కరించాలని లేకపోతే నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతామని కార్మికుల కార్యదర్శి శ్రీ టి. కృష్ణమూర్తి తెలిపారు.

నారాయణమృతికి కాంగ్రెస్ సంతాపం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 13: కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంటు మాజీ సభ్యుడు, ఎ.పి.సి.సి. మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.ఎస్. నారాయణ మృతివల్ల నగర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శులు శ్రీ జి. నిరంజన్, శ్రీ బందా నర్సింగ్‌రావు నగర యువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ శ్రీ బి. జగద్దీశ్వర్ ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శ్రీ నారాయణ ప్రముఖ స్వాతంత్ర్య మోదుడనీ, మంచి పార్లమెంటేరియన్ అనీ వారు పేర్కొన్నారు. అతి చిన్నవయసులో హైదరాబాద్ నుండి ఎం.పి.గా ఎన్నికయిన శ్రీ నారాయణ నిజమైన గాంధేయవాది అని వారు పేర్కొన్నారు.

నిర్మల్‌లో ఐ.టి.ఐ. ప్రారంభం

నిర్మల్, సెప్టెంబర్ 13: నిర్మల్ పట్టణంలో ఐ.టి.ఐ. ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో మాజీ పార్టీ విప్ నారాయణరావు నవాకారంతో ఈనెల 15 లోపల ప్రారంభం కాగలదని నిర్మల్ శాసనసభ్యులు తెలుగుదేశం జిల్లా కన్వీనర్ డా.సముద్రాల వేణుగోపాలాచారి విలేఖర్ల సమావేశంలో తెలిపారు. ఈ ఐ.టి.ఐలో ఎలక్ట్రికల్, వెల్డింగ్ రెండు ట్రేడులు వుంటాయని చెప్పారు. వీటికోసం 20 లక్షల రూపాయల విలువగల పరికరాలు ఏర్పాటుచేశారని ఒక్కొక్క ట్రేడ్‌లో 20 మంది విద్యార్థులు వుంటారని తెలిపారు.టీచింగ్ స్టాఫ్ నియామకం జరిగినట్లు విద్యార్థులకు మంచిర్యాల ఐ.టి.ఐ.ద్వారా (సెలక్షన్ చేయడం జరిగిందని) గత నెల 29న మెరిట్ ప్రకారం తీసుకోవడం జరిగినదన్ని పేర్కొన్నారు. నిర్మల్ ఐ.టి.ఐ. స్థాపన విషయంలో ఎం.పి. సహకారం వుందని వివరించారు.

ఎస్.ఐ.సస్పెన్షన్

నిర్మల్, సెప్టెంబర్ 13: ఇటీవల తన విధినిర్వహణలో అజాగ్రత్తవల్ల సారంగపూర్ ఎస్.ఐ. శ్రీ దాస్‌ను సస్పెండ్ చేసినట్లు నిర్మల్ సి.ఐ. మాధవాచారి తెలిపారు. దాస్ అజాగ్రత్తవల్ల అతని రివాల్వర్ కిష్టన్‌గౌడ్ ఎత్తుకు వెళ్ళి బస్సును దొంగిలించి మండలంలో భయానకవాతావరణం సృష్టించి చివరకు పోలీసులకు లొంగిపోయాడు.

సమస్యలనిలయం తిమ్మాయిపాలెం

రైల్వేకోడూరు, సెప్టెంబర్13:(నవవార్త) చిట్వేలి మండలం, తిమ్మాయిపాలెం గ్రామపంచాయతి అనేక సమస్యలతో సతమతమవుతోందని ఆ గ్రామసర్పంచ్ శ్రీ షేక్ ఖాజిమియా తెలిపారు. తిమ్మాయి పాలెం గ్రామపంచాయతీలోని కొత్తపల్లి, గుట్టమీరిపల్లె గ్రామాలలో మూడు ప్రాథమిక పాఠశాలలున్నాయి. అందులో ఒక పాఠశాలకు భవనవసతి లేదు. అది ఏకోపాధ్యాయ పాఠశాలలే కావటంతో విద్యాబోధనకు అంతరాయం కలుగుతోందని ఒక్కో పాఠశాలలో 80 మంది వరకు విద్యార్థులున్నారని ఆయన వివరించారు. తిమ్మాయిపాలెం కొత్తపల్లి గ్రామాలలో అయిదు సంవత్సరాల క్రిందట మినరల్ సెస్ గ్రాంటు క్రింద పాఠశాల భవనాలకు పునాదులు చేశారు. కేవలం నాలుగుగదులు గోడలు మాత్రం నిర్మించారు. ఆ తర్వాత వాటి గురించి ఎవ్వరూ పట్టించుకోవటంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిగురించి ఎన్ని పర్యాయాలు మండల సమావేశంలో ప్రస్తావించినా సంబంధిత అధికారుల నుండి సమాధానం రావటంలేదని సర్పంచ్ చెప్పారు.

అన్ని పాఠశాలలు చెట్లక్రింద నడుపుతున్నారని చెప్పారు. వెంటనే అసంపూర్తిగా వున్న భవననిర్మాణాలు పూర్తిచేసి, మరొక టీచర్‌ని నియమిస్తే తప్ప ప్రాథమిక విద్య కొనసాగే అవకాశాలు లేవని ఆయన చెప్పారు. తిమ్మాయిపాలెం గ్రామజనభాలో 1000 మందికి రెండు బోర్లు వుండటంతో, మంచినీటికి ఇబ్బందిగా వుందని అన్నారు.

చిట్వేలి రోడ్డునుంచి తమ గ్రామానికి పోయే రోడ్డు గుంటల మయమయిందని తమది చిన్న గ్రామపంచాయతి కావటంతో నిధుల కొరత వుందని ఆయన తెలిపారు. (కం)

రాక్షసత్వం మారకపోతే తీవ్ర పరిణామాలు

ర్యాడికల్సు హెచ్చరిక

కర్నూలు, సెప్టెంబరు 13: (నవవార్త) బూటకపు ఎన్‌కౌంటర్లను గ్రామీణులపై పోలీసు దారులను నిలిపి పేస్తు గ్రామాల్లోని పోలీసు క్యాంపులను ఎత్తివేయాలని కర్నూలు జిల్లా

బొంబాయి చేరిన టిప్పుసుల్తాన్

బొంబాయి, సెప్టెంబర్13: భారతీయ షిప్పింగ్ కార్పొరేషన్ (ఎస్.సి.ఐ.) కు చెందిన ఓడ ఎమ్.వి. టిప్పుసుల్తాన్ 538 మంది శరణార్థులతో దుబాయ్ నుంచి గురువారం ఇక్కడకు చేరుకుంది. ఓడలో ఎక్కువ మంది భారతీయులే ఉన్నారు. వీరు ఇరాక్‌లోని దుబాయ్‌కు అక్కడి నుంచి జోర్డాన్‌కు వచ్చి తరువాత దుబాయ్‌కు చేరుకోగలిగారు. ప్రాంతీయ ఎస్.సి.ఐ. అధికారులు వీరికి సహాయపడడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు.

జపాన్ బృందానికి వలంటీర్ల కొరత

గల్ఫ్‌లో సంయుక్త సైనికదళాల సహాయంకోసం జపాన్ పంపదలచిన 100 మంది సభ్యుల వైద్య బృందానికి వలంటీర్ల కొరత తీవ్రంగా వుందని జపాన్ విదేశాంగశాఖ ప్రతినిధి శ్రైలోవటనబే తెలిపారు.

గల్ఫ్‌లో వైద్యబృందాన్ని పంపాలనే ప్రతిపాదనను డాక్టర్లు, నర్సుల యూనియన్ తిరస్కరించిందని, తొలివిడతగా కేవలం 20 మందినే సమీకరించగలిగామని ఆయన వివరించారు. గల్ఫ్‌కు అమెరికా సైనిక కృషికి మద్దతుగా వైద్య బృందం, వాహనాలు, ఎయిర్‌కండిషనర్లు, నీటి సరఫరా పరికరాలకు 100 కోట్ల డాలర్ల సహాయాన్ని అందిస్తామని జపాన్ ప్రధాని తోషికికైఫు ప్రకటించిన సంగతి తెలిసినదే.

కేరళ రెడ్‌క్రాస్ వినతి

కువాయిట్, ఇరాక్‌లలో చిక్కుకుపోయిన విదేశీయులను తరలించడానికి అందుబాటులో వున్న అన్ని రవాణా వ్యవస్థలను అడ్డెకి తీసుకోవాలని కేరళ రెడ్‌క్రాస్‌శాఖ అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థకు విజ్ఞప్తి చేసింది.

రిజర్వేషన్ వ్యతిరేక విద్యార్థులు గురువారం ఆర్.టి.సి. బస్సులను హైజాక్ చేసిన దృశ్యం

బర్కత్‌పురా డిపోవద్ద ఆర్.టి.సి. బస్సు డ్రైవర్లు హైజాకింగ్‌కు నిరసనగా ప్రదర్శన జరిపారు

ఉత్తరసముద్రతీరానికి అమెరికా రసాయనిక ఆయుధాల తరలింపు

మీనూ(పశ్చిమ జర్మనీ), సెప్టెంబర్ 13:

పశ్చిమజర్మనీకి దక్షిణభాగాన ఉన్న మీనూ నగరం నుంచి రెండు రైళ్ల నిండా అమెరికన్ రసాయనిక ఆయుధాలను 750 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉత్తరసముద్రతీరరేవుకు తరలిస్తున్నారు.

ఈ రసాయనిక ఆయుధాల సరఫరా వల్ల ప్రయాణీకుల భద్రతకు అంతరాయం కలుగుతుందన్న విచారాన్ని పర్యావరణ వేత్తలు వ్యక్తం చేశారు. అయితే అటువంటి భయమేమీలేదనీ, అందుకు తగిన ముందుజాగ్రత్తచర్యలన్నీ తీసుకున్నామనీ అమెరికా మిలిటరీ అధికారులు తెలిపారు.

జయేంద్రపిలుపునకు ముస్లిముల మద్దతు

మద్రాసు, సెప్టెంబర్ 13:

అయోధ్యలో బాబ్రీమసీదు-రామజన్మభూమి వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి మత నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం జరపాలన్న కంచి శ్రీ శంకరాచార్య శ్రీ జయేంద్ర సరస్వతి పిలుపుకు జమాత్-ఇ-ఇస్లామీ హింద్ తమిళనాడు విభాగం మద్దతు నిచ్చింది.

ఏ వివాదాన్నయినా శాంతియుతంగా, సామరస్యంగా పరిష్కరించడానికి అన్ని మతాలవారు ముందుకురావాలన్న ఆచార్య అభిప్రాయంతో తాను ఏకీభవిస్తున్నట్లు రాష్ట్ర జమాత్ విభాగం అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ రఖాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వివాదాస్పదస్థితిలోవున్న మసీదు వద్ద ముస్లిములు గత 43 సంవత్సరాలుగా ప్రార్థనలు జరపట్లేదన్న ఆచార్య ప్రకటనను ప్రస్తావిస్తూ శ్రీ రకీబ్ ముస్లిములు 43 ఏళ్ళుగానూ, హిందువులు 400 ఏళ్లుగానూ ఆ ప్రాంతంలో ప్రార్థనలు, పూజలు జరపట్లేదన్నది ఇక్కడ ప్రధానాంశంకాదని అన్నారు.

మసీదు నిర్మించడానికి అక్కడ ఉన్న రామాలయాన్ని పడగొట్టినట్లు ఋజువయితే ముస్లిములు ఆ స్థలాన్ని వదులుకుంటారని, అలా కాక మరో విధంగా ఋజువయితే మసీదు ముస్లిములదేనని ఆయన అన్నారు.

పి.సి.సి.అధ్యక్షుడు శ్రీ వి.హనుమంతరావుకు కోస్తా ఆంధ్రప్రాంతం పర్యటనలో ఘనస్వాగతం పలుకుతున్న ప్రజలు

'చెన్నా'సూట్‌కేసులపై విచారణకు మింటె డిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 13:

ముఖ్యమంత్రి డాక్టర్ మర్రిచెన్నారెడ్డి అమెరికానుంచి తిరిగివస్తూ వెంటతెచ్చుకున్న బ్రీఫ్‌కేసుల వ్యవహారంపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని తెలుగుదేశంపార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుడు శ్రీ మింటెపద్మనాభం డిమాండ్ చేశారు.

ఇవాళజరిగిన పత్రికాప్రతినిధుల సమావేశంలో శ్రీ పద్మనాభం మాట్లాడుతూ అమెరికా నుంచి తెచ్చిన సూట్ కేసులు ఎవరెవరికి చెందినవో ముఖ్యమంత్రి ప్రకటించాలని కోరారు.

కస్టమ్స్‌శాఖలో ఆసూట్‌కేసులను తెలిసికుంటే ఆ సూట్‌కేసులను తెలిసికుంటే ఆ సూట్‌కేసులను తెలిసికుంటే

రోశయ్య ఘెరావ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబర్ 13:

రాష్ట్ర ఆర్థిక, రవాణాశాఖల మంత్రి శ్రీ కె.రోశయ్యను రిజర్వేషన్ వ్యతిరేక విద్యార్థులు గురువారం లారీ యజమానుల సంఘం భవనం వద్ద ఘెరావ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించకుండానే కేంద్రప్రభుత్వం తొందరపడి మండల్ కమిషన్ నివేదికపై నిర్ణయం తీసుకున్నదనీ, ఇప్పటికైనా కేంద్రం మేల్కొని అన్ని రాష్ట్రాల అభిప్రాయం తెలుసుకొనడం మంచిదని శ్రీ రోశయ్య విద్యార్థులకు తమ అభిప్రాయంగా తెలియచేశారు. శ్రీ రాజీవ్‌గాంధీ రిజర్వేషన్‌లపై తమ అభిప్రాయం చెప్పి ఉన్నారని, పార్టీ ప్రతినిధిగా పార్టీ తమ మాట కూడా అదేనని ఆయన అన్నారు. కొద్ది సేపు తరువాత విద్యార్థులు అక్కడనుండి వెళ్లిపోయారు.

విగా ఇతర అధికారుల దృష్టికి రాకుండా చేసిన ప్రత్యక్షవన్నుల బోర్డు సభ్యులపై చర్య తీసికోవాలని ఆయన కేంద్రప్రభుత్వాన్ని కోరారు.

ఇది ఇలావుండగా గల్ఫ్‌దేశాల్లో ఏర్పడిన సంక్షోభం విషయమై ప్రధానమంత్రి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేసిన వెంటనే కాంగ్రెస్‌పార్టీ గైర్హాజరయిందనీ, ఇది శోచనీయమని శ్రీ పద్మనాభం విమర్శించారు.

జాతీయస్థాయి సమస్యను నిర్లక్ష్యం చేయటమే కాంగ్రెస్ ఉద్దేశ్యంగా కనపడ్తోందని ఆయన విమర్శించారు.

అనుకోని పరిస్థితుల్లో వచ్చిన ఈ సంక్షోభం కారణంగా పెట్రోలిస్థితి బ్యారెల్ ఎనిమిది డాలర్ల వెచ్చన పెరిగిందనీ, ఈ కారణంగా కేంద్రప్రభుత్వంపై రు.3వేల కోట్ల అదనపు భారం పడిందని ఆయన తెలిపారు.

సభలు-సమావేశాలు

ఇందిరాప్రియదర్శిని ఆడిటోరియం

ఆంధ్రాబాంకు జోనల్ కార్యాలయం అధ్వర్యాన సిల్వర్‌జూబిలీ కప్పు మర్రకు బాంకు సిబ్బందికి సత్కారం శ్రీ కె.ఆర్.నాయక్ ముఖ్య అతిథి సాయంత్రం 5 గం.

పాఠ్యపుస్తకముద్రణాలయ

ప్రభుత్వపాఠ్యపుస్తక ముద్రణాలయ పర్యవేక్షక అధికారులసంఘం శాసనసభ్యుడు శ్రీ ఎం.కోదండరెడ్డిని గౌరవాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

సిటీ సెంట్రల్ లైబ్రరి

భారత జ్ఞానవిజ్ఞాన సమితి అధ్వర్యాన కీ.శే.గాడిచర్ల హరిసర్వోత్తమరావు 107వ జయంత్యుత్సవసభ- సాయంత్రం 5 గం. ముఖ్య అతిథిగా గవర్నరు శ్రీ కృష్ణకాంత్, సభాధ్యక్షులు శ్రీ బి.పి.ఆర్. విఠల్

శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయం

తెలంగాణ సాయుధపోరాటంపై ప్రసంగాలు, ప్రధాన వక్త రాజ్‌బహద్దూర్‌గౌర్. సాయంత్రం 5-30ని.

భారత్ సహాయ ప్రతిపాదనకు ఆటంకం?

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్13:

ఇరాక్, కువాయిట్‌లలో చిక్కుపడిన 1.40 లక్షల మంది భారతీయులకు ఆహారాన్ని అందించే విషయంలో భారత్ అభ్యర్థనకు ఐక్యరాజ్యసమితి ఆంక్షల సంఘంలో భేదాభిప్రాయాలవల్ల తాత్కాలిక ఆటంకం కలిగింది.

[illegible] దేశాలకు ఆహారం పంపేవిధానంపై సంతృప్తి తీసుకోవడంలో ఇరాక్- కువాయిట్‌లపై ఆంక్షల విధింపు, అమలు [illegible] ఐక్యరాజ్యసమితి భద్రతామండలి [illegible] చేసిన సంఘం విఫలమైంది. [illegible] అభిప్రాయసాధనతో నిర్ణయాలు తీసుకోవడం ఆంక్షల సంఘం మానవతాదృక్పథంతో సహాయం అందించే విషయంపై [illegible] భద్రతామండలికి నివేదించవలసి వచ్చింది.

[illegible] ఆంక్షల సంఘంలోని యిద్దరు సభ్యులు ఏకాభిప్రాయసాధన నిబంధనను [illegible] పెట్టుకొని యీ విషయంలో పురోగతి నిరోధించడానికి చూస్తున్నట్లు [illegible] అన్నారు. అందువల్ల యీ విషయాన్ని భద్రతామండలికే నివేదించవలసి వచ్చింది" అని అమెరికా రాయబారి థామస్ ఆర్.పి.కెరింగ్ అన్నారు. మానవతా దృక్పథంతో సహాయం అందించవలసిన యీ తరుణంలో క్యూబా "అత్యంత అమానుషవైఖరి" తో అడ్డు పడుతోందని ఆయన విమర్శించారు.

భద్రతామండలిలోని 15 సభ్యదేశాలే యీ సంఘంలోవున్నాయి. మండలి శాశ్వత సభ్యులైన అమెరికా, సోవియట్ యూనియన్, బ్రిటన్, ఫ్రాన్స్, చైనాలు కువాయిట్, ఇరాక్‌లలో చిక్కుపడిన విదేశీయులకు, పిల్లలకు ఆహార సరఫరాకు కొన్ని మార్గాలను రూపొందించాలని భావించాయి. అయితే క్యూబా, ఎమెన్ వ్యతిరేకతవల్ల యీ నిర్ణయాన్ని భద్రతామండలికే నివేదించవలసి వచ్చింది.

కువాయిట్, ఇరాక్‌లలో చిక్కుపడిన వేలాదిమంది భారతీయులకు ఆహారాన్ని అత్యవసరంగా పంపవలసిన ఆవశ్యకత గురించి భారత్ గత ఆరురోజులలో మూడవసారి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి నచ్చచెప్పడానికి ప్రయత్నం చేసింది.

అత్యవసర ఆహారసహాయాన్ని పంపడానికి భారత్‌కు అనుమతి యివ్వడంలో జాప్యంవల్ల భారత రాయబారి శ్రీ చిన్మయ్ దేశాయ్ భద్రతామండలి అధ్యక్షుడు, సోవియట్ రాయబారి యులిహొరొంత్సోవ్‌ను కలిసి ఆందోళన, విచారం వ్యక్తం చేశారు. భద్రతమండలి సభ్యులు యీ విషయంపై చర్చలు సాగిస్తున్నారే కానీ ఎలాటి నిర్ణయానికీరాలేదు. అత్యవసర సహాయం అందించవలసినంత తీవ్ర పరిస్థితులురాలేదని అమెరికా, బ్రిటన్ భావిస్తున్నాయి. అయితే సోవియట్ రాయబారి హొరొంత్సోవ్ యీ విషయంలో భద్రతామండలిత్వరలో చర్చలు తీసుకుంటుందని హామీ యిచ్చారు.

దురాక్రమణకు వ్యతిరేకం

ఇదిలావుండగా కువాయిట్‌ను ఇరాక్ ఆక్రమించడాన్ని భారత్ ఖండిస్తోందని వాషింగ్టన్‌లోని భారత రాయబారి కార్యాలయం స్పష్టంచేసింది.

భారత ఆర్థిక వ్యవస్థకు తీవ్రనష్టాలు వాటిల్లినప్పటికీ ఐక్యరాజ్యసమితి విధించిన ఆంక్షలకు భారత్ మద్దతు యిస్తోందని ఒక ప్రకటనలో రాయబారి కార్యాలయం తెలిపింది.

ఆహారసరఫరాకు క్యూబా వ్యతిరేకత

15నగరబంద్

(1వ పేజీ తరువాయి)

ఆవేదన వ్యక్తం చేశారు. మండల్ కమిషన్ తప్పుల తడక అని తెలిసుండీ ప్రధాని శవాలపై డబ్బులు ఏరుకునే విధంగా మండల్ కమిషన్‌ని అమలుచేయవూనుకున్నారనీ; ఇది కేవలం వోట్ల దృష్టిగానీ, బలహీనవర్గాల ఉద్ధరణకోసం ఏంత మాత్రమూకాదని శ్రీ రవిచంద్ర అన్నారు. "దళ్" పెద్దతలకాయలుగా పేలుగుతున్న శ్రీ బొమ్మాయ్, పాశ్వాన్ తదితరులు కేవలం తమ రాజకీయ స్వార్థాలకోసమే ఈ రిజర్వేషన్‌లను సమర్థిస్తున్నా హిమాచల్‌ప్రదేశ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, తదితర ఏడెనిమిది రాష్ట్రాల్లో ఈ రిజర్వేషన్ అమలయ్యే వీలులేదని శ్రీ రవిచంద్ర తెలిపారు. మండుటెండలో శ్రీ రవిచంద్ర అనర్గళంగా ఆంగ్లంలో ఉపన్యసించినంత సేపు వేలాదిమంది విద్యార్థిలోకం అదే మండుటెండలో నిశబ్దంగా కూర్చొని ఆయన ప్రసంగాన్ని విన్నారు. తమ ఆందోళన ఇప్పట్లో ఆగిపోదనీ, ఎన్ని నెలలయినా, ఒకటోరెండు విద్యాసంవత్సరాలు నష్టం అయినాసరే తమ ఆందోళనను విరమించేదిలేదని ఆయన పేర్కొన్నారు. దూరదర్శన్‌కి స్వతంత్రప్రతిపత్తి కావాలని గొంతువినుకుంటున్న ప్రధాని దేశవ్యాప్తంగా జరుగుతున్న రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళనను ఎందుకు ప్రజలకు చూపించడంలేదని విద్యార్థినాయకులు ప్రశ్నించారు. రక్తపాతం జరిగినాసరే తమ నిర్ణయం మారదన్న శ్రీ బొమ్మయ్ తదితర 'దళ్' నాయకులు విద్యార్థిలోకాన్ని కులాలవారీగా విభజించాలని చూస్తున్నారనీ వారు ఆరోపించారు. కేవలం 540 మంది ఎం.పి.లే దేశంకాదన్న శ్రీ రామ్‌విలాస్‌పాశ్వాన్ కేవలం ఒక్క మండల్ కూడా యావత్ దేశంకాదని గ్రహించాలని వారు కోరారు. పశ్చిమగతి తల్లిదండ్రులు ఒకవూట భోజనాన్ని త్యాగంచేస్తూ తమను చదివించారనీ, ఎప్పుడో తమ ముత్తాతలు నేతులు తాగారన్న నెపంపై తాము తినే పచ్చడిమెతుకుల్ని కూడా దూరం చేసుకోలేమనీ వారు అన్నారు.

శ్రీ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని కొన్నివర్గాల విద్యార్థులు కేవలం 25 శాతం ప్రజల నాయకుడిగా చేయాలని చూస్తున్నారనీ, శ్రీ అంబేద్కర్ యావద్దేశానికీ నాయకుడనీ వారు పేర్కొన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ ముసాయదాకమిటీ చైర్మన్ స్థాయికి ఏ రిజర్వేషన్‌తోనూ ఎగలేదనీతన స్వంత ప్రతిభాపాటవాలతోనే ఎదిగాడనీ ప్రతిభ ఏ ఒక్కరి సొత్తుకాదనీ విద్యార్థినాయకులు ఘోషించారు.

రేపు శుక్రవారంనాడు మండల్ కమిషన్‌కి వ్యతిరేకంగా విద్యార్థులు "రక్తదాన కార్యక్రమం, పౌరశాసనోల్లంఘనం" పాటించాలని విద్యార్థి నాయకులు పిలుపునిచ్చారు. శనివారంనాడు జంటనగరాలబంద్‌ని పాటించాలని వారు పిలుపునిచ్చారు. తమ ఆందోళనను శాంతియుతంగా నిర్వహించాలని వారు విద్యార్థులను కోరారు.

ప్రెస్‌క్లబ్ కార్యవర్గం

హన్మకొండ, సెప్టెంబరు 13:

వరంగల్ ప్రెస్‌క్లబ్‌కు 7వ తేదిన జరిగిన ఎన్నికల్లో ఈ క్రింది కార్యవర్గం ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి శ్రీ ఎస్.బ్రహ్మానందం తెలిపారు.

అధ్యక్షులుగా శ్రీ గోలి విఠల్, ఉపాధ్యక్షులుగా శ్రీ కె.కుమారస్వామి, కార్యదర్శిగా శ్రీ పి.వి.మదన్‌మోహన్, సంయుక్త కార్యదర్శిగా శ్రీ ఎం.నారాయణమూర్తి, కోశాధికారి శ్రీ కె.రామకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా శ్రీ శ్రీనివాస్, శ్రీ వాహెద్ గుల్టన్, శ్రీ ఎం. రవీందర్‌రావు, శ్రీ ఎల్.వెంకటరావు.

బి.జె.పి. వ్యూహం?

(1వ పేజీ తరువాయి)

వుండినా, వూడిపోయినాసరే తమపార్టీ అయోధ్యలో రామాలయనిర్మాణానికి పూనుకుంటుందని బి.జె.పి. అధ్యక్షుడు శ్రీ ఎల్.కె. అద్వాని యీ వరకే స్పష్టంచేసి వున్నారు.

ఇతర వెనుకబడిన తరగతులకు 27 శాతం రిజర్వేషన్‌లు వుండాలంటూ మండల్ కమిషన్ చేసిన సిఫార్సులను కేంద్రప్రభుత్వం అంగీకరించడంవల్ల ఉత్పన్నమైన పరిస్థితిని కూడా రహస్య సమావేశం సమీక్షిస్తుంది. మండల్‌కమిషన్ సిఫార్సులపై తనను బలపరచే యితర పార్టీలను సంప్రతించకుండా నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నతీరును పార్టీ సీనియర్‌నాయకులు తీవ్రంగా విమర్శించారు.

ఎన్నికైన పార్టీ ప్రతినిధులకు నియుమావలిని రహస్య సమావేశం సమీక్షిస్తుంది.

మధ్యప్రదేశ్ బి.జె.పి. అధ్యక్షుడు శ్రీ లఖిరామ్ అగర్వాల్ పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ మధ్యప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో అధికారపక్షంగానూ, గుజరాత్, రాజస్థాన్‌లలో భాగస్వామ్యపక్షంగానూ, బీహార్‌లో బయటి నుంచి మద్దతు ఇస్తున్నపక్షంగానూ, ఇతర రాష్ట్రాలలో ప్రతిపక్షంగానూ పేర్వేరు పాత్రలను నిర్వహిస్తున్న బి.జె.పి.కి ఈ పునఃపరిశీలన కార్యక్రమం చేపట్టడం తప్పనిసరి అయిందని అన్నారు. పేర్వేరు రాష్ట్రాలకు చెందిన 715 మంది బి.జె.పి. శాసనసభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన చెప్పారు.

మంత్రిపై "ముప్వల" రిట్

(1వ పేజీ తరువాయి)

కాని శ్రీ ముప్వల వెంకటనారాయణకు 1989 నవంబర్ 20వ తేదిన నెల్లూరు జిల్లా జడ్జి వినియోగదారుల న్యాయస్థానం అధ్యక్షులు శ్రీ ఎస్.జయరామిరెడ్డివద్ద నుండి ఒక లేఖ వచ్చింది. ప్రభుత్వం శ్రీ నారాయణ రాజీనామాను ఆమోదించలేదని ఆ లేఖలో జడ్జి తెలిపారు. 1989 సెప్టెంబర్ 2వ తేదీ నుండి యథావూర్వకంగా విధులకు హాజరుకావలసిందని కోరారు. ఈ మేరకు శ్రీ వెంకట నారాయణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తూ తన రాజీనామాను రద్దు పరచమని కోరుతూ నవంబర్ 27న సర్టిఫికెట్ ఆఫ్ పోస్టింగ్ ద్వారా ఒక లేఖ వ్రాశారు. అప్పటినుండి శ్రీ ముప్వల వెంకటనారాయణ జిల్లా వినియోగదారుల న్యాయస్థానానికి హాజరవుతూ ఆ న్యాయస్థానం ఇచ్చిన ఎన్నో సంచలనాత్మకమైన తీర్పుల్లో భాగస్వామి అయ్యారు. శ్రీ నారాయణ తన పదవీబాధ్యతలు తిరిగి స్వీకరించిన తరవాతనే రాష్ట్ర వినియోగదారుల న్యాయస్థానం సభ్యుల కన్వీనర్‌గా ఎన్నికయ్యారు. అప్పటి నుండి శ్రీ నారాయణ తన కన్వీనర్ పదవికి న్యాయం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సభ్యుల సర్వసభ్య సమావేశాలను విశాఖపట్నం, హైదరాబాద్‌లలో నిర్వహించారు. సభ్యుల సూచనలను పరిగణనలోనికి తీసుకుని సభ్యుల నియామకం, తీసివేత, వారి సర్వీస్ కండిషన్లు వంటి అంశాలను రాష్ట్ర హైకోర్టు లేదా హైకోర్టు పరిగణనలోకి తీసుకోవాలని విన్నవించారు. ఆయన చేసిన కృషి ఫలితంగా జిల్లా ఫామ్ సభ్యులకు సమావేశం రోజున ప్రత్యేక ఛాంబర్లు ఏర్పాటు చేయమని జస్టిస్ లక్ష్మణరావుగారు ఆదేశించారు. తన రాజీనామాను ప్రభుత్వం అంగీకరించని కారణంగానే శ్రీ ముప్వల వెంకట నారాయణ తన విధులకు హాజరవుతూ వస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలో ఆయనను ప్రభుత్వం తొలగిస్తూ 535/30-8-90వ తేదీ జి.ఒ.ను జారీ చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఒక సారి ఆయన రాజీనామాపై ప్రభుత్వం ఆమోదముద్రపడలేదని, ఆయన విధులకు హాజరుకావచ్చునని జిల్లా జడ్జికి తెలియపరచి, ఇప్పుడు అదే ప్రభుత్వం ఆనాటి రాజీనామాను వెలికితీసి అంగీకరించడం విన్నయాన్ని కలిగిస్తుంది. శ్రీ నారాయణ హైకోర్టుకు దాఖలు చేసుకున్న ప్రభుత్వ ఉత్తర్వులను ఛాలెంజ్ చేస్తూ రిట్ పిటిషన్‌ను జస్టిస్ చౌదరిగారు కేసును స్వీకరించారు. కేసును పరిష్కరించాలని ఆయన ఆదేశాలిచ్చారు.

తన పదవీకాలం పూర్తి కాకుండానే పాత రాజీనామాలేఖను పాత్రలో నుండి వెలికితీసి తనను పదవీచ్యుతుణ్ణి చేయడం అన్యాయమని శ్రీ వెంకట నారాయణ తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

ఇదిక్షక్షసాధింపుచర్య

ప్రభుత్వం రాజకీయ దురుద్దేశ్యంతో తనను తొలగించడం క్షక్షసాధింపు చర్యనని శ్రీ ముప్వల వెంకట నారాయణ "నవవార్త"కు తెలిపారు. మంత్రి శ్రీ నమరసింహారెడ్డి రాష్ట్రంలోని వివిధ యోగదారుల న్యాయస్థానాల సభ్యులను "సినిమా హాళ్లవద్ద బ్లాక్‌లో టిక్కెట్లు అమ్మేవాళ్లు" అని పిలవడం 17వ తేదీ ఒక దినపత్రికలో చేసిన ప్రకటనను ఖండించి, క్షమాపణలు కోరమన్నందున అధికారంలో ఉన్న మంత్రి తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని క్షక్షసాధించుకున్నారని ఆయన అన్నారు. వినియోగదారుల న్యాయస్థానం సభ్యుడుగా పదవికి న్యాయం చేయాలన్న ఉద్దేశ్యంతోనే జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గం కమిటీలో ఎన్ని అవకాశాలు ఇచ్చినా త్యజించినట్లు ఆయన తెలిపారు. తన పదవికి పరిపూర్ణన్యాయం చెయ్యాలన్న ఉద్దేశ్యంతోనే తాను ఆ నిర్ణయం గైకొన్నానని చెప్పారు. న్యాయమూర్తులు న్యాయం చెప్పవలసి ఉందనీ, అంధువల్ల తీర్పు వెలువడే వరకు తాను ఎలాంటి అభిప్రాయాలు వెలిబుచ్చలేనని ఆయన చెల్లడించారు. ఈ వివాదం హైకోర్టు ఎలా పరిష్కరిస్తుందో వేచి చూడాల్సిందే.

ప్రధానికి 3,700 అభినందన టెలిగ్రామ్‌లు

క్విలాన్, సెప్టెంబర్ 13:

వెనుకబడిన కులాలవారికి ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని శ్రీ విశ్వనాథప్రతాప్‌సింగ్‌ను అభినందిస్తూ శ్రీ నారాయణ ధర్మ పరిపాలన (ఎస్.ఎన్.డి.పి) యోగం 3,700 టెలిగ్రామ్‌లను పంపింది. వివిధులకు ఈ విషయాన్ని తెలియజేస్తూ ఎస్.ఎన్.డి.పి. ప్రధానకార్యదర్శి శ్రీ ఎ.ఎస్.ప్రతాప్ సింగ్ కేంద్రనిర్ణయంతో ఏకీభవించినందుకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న లెఫ్ట్ డెమొక్రాటిక్ ఫ్రంట్‌ను కొనియాడారు.

చండీగఢ్, సెప్టెంబర్ 13:

పంజాబ్‌లోని మజితా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉగ్రవాదులు పెట్టిన మందు పాతర పేలడంతో ఒక అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ మరణించాడు. మరో అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్, 11మంది పోలీసు సిబ్బంది ఈ సంఘటనలో గాయపడ్డారు.

GODAVARI FERTILISERS AND CHEMICALS LTD

(A Joint Venture of Govt. of AP & IFFCO)

50 Sebastian Road Secunderabad 500 003

GFC

నోటీసు

1956 కంపెనీల చట్టంలోని 257 సెక్షన్‌ను అనుసరించి ఈ కంపెనీనికి చెందిన వాటాదారు ఒకరు శ్రీ బత్తుల వెంకటరత్నంగారిని కంపెనీ డైరెక్టర్‌గా రొటేషన్ పద్ధతిమీదనియమించాలని కోరుతూ లిఖితపూర్వకంగా ఒక నోటీసు ఇచ్చివున్నారు. ఆ వాటాదారు 21 సెప్టెంబరు 1990 తేదిన సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్, పబ్లిక్ గార్డెన్‌లోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో జరుగు సర్వసభ్య సమావేశంలో ఈ క్రింది తీర్మానం ప్రతిపాదించాలని తెలియచేశారు.

తీర్మానం: 1956 కంపెనీల చట్టంలోని నిబంధనల ప్రకారం డైరెక్టరుగా వ్యవహరించుటకు శ్రీ బత్తుల వెంకటరత్నం సమ్మతిని తెలియజేసినందువల్ల ఇందు మీదట డైరెక్టరుగా నియమించుటకు తీర్మానించడమైనది. రొటేషన్ పద్ధతిపై డైరెక్టరు పదవీ విరమణ చేయువిధంగా ఆయన పదవీకాలాన్ని నిర్ధారించుటకు తీర్మానించడమైనది.

ఫర్ గోదావరి ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్.
(సం)(వి.ఎస్.రావు)
కంపెనీ సెక్రటరీ.

రిజిస్టర్డు ఆఫీసు: వాణీనిలయం, 50 సెబాస్టియన్‌రోడ్, సికింద్రాబాద్-500003. 12 సెప్టెంబర్ 1990

గమనిక: సమావేశానికి హాజరై ఓటు చేయవలసిన సభ్యుడు తన తరుపున ఒక ప్రాక్సీని నియమించవచ్చును. అటువంటి ప్రాక్సీ కంపెనీ సభ్యుడు కానవసరంలేదు.

1956 కంపెనీల చట్టంలోని 173(2)వ సెక్షన్‌కు అనుగుణంగా ఎక్స్‌ప్లనేటరీ స్టేట్‌మెంట్.

8వ వార్షిక సర్వసభ్య సమావేశం నోటీసు పంపిన దరిమిలా రొటేషన్ పద్ధతిపై పదవీ విరమణ చేయవలసిన డైరెక్టరు హోదాకు ఒక అభ్యర్థిగా శ్రీ బత్తుల వెంకటరత్నం పుద్దేశిస్తున్నట్లు 1956 కంపెనీల చట్టంలోని 257వ సెక్షన్ క్రింద ఒక నోటీసు కంపెనీ అందుకొన్నది.

శ్రీ బత్తుల వెంకటరత్నం ఆంధ్రా యూనివర్సిటీ పట్టభద్రుడు, 'ఆంధ్ర వెలుగు' తెలుగుపత్రిక సంపాదకుడు. జిల్లా స్థాయి సంస్థలలో ప్రెసిడెంట్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ హోదాలుకూడా నిర్వహించారు. ఆయనను కంపెనీ డైరెక్టరుగా నియమించే పక్షంలో ఆ హోదాలు కొనసాగడానికి ఆయన తన సమ్మతిని తెలిపారు.

ఈ పైన చెప్పిన తీర్మానం విషయంలో ఏ డైరెక్టరుకీ ఆసక్తిలేదు. ఏ డైరెక్టరు పట్టించుకోలేదు.

ప్రతిరూపసృష్టికి సద్దాం సంప్రదింపులు

సాన్‌ఫ్రాన్సిస్కో, సెప్టెంబర్13:

ఒక వ్యక్తి వీర్యకణాలు, శరీరకణాల నుండి అతడి ప్రతిరూపాన్ని సృష్టించే అవకాశాల గురించి ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుసేన్ రెండునెలల క్రితం ఒక కాలిఫోర్నియాసంస్థను సంప్రదించారట! ఇరాకీ ప్రతినిధి బృందం కుపెర్టినోలోని క్రయోనిక్స్ సొసైటీతో సంప్రదింపులు జరిపిందనీ "సాన్‌జోస్ మెర్క్యురీన్యూస్" వెల్లడించిన వార్తతో సద్దాంహుసేన్ మాటికీ మారుపాట్లూ తన ప్రతిరూపాన్ని సృష్టించడానికి మార్గాలు అన్వేషిస్తున్నారా అనే అనుమానాలు రేకెత్తాయి. "అవట్లో అతడికి మేము సహాయం చేశాం. కానీ ఇప్పట్లముందు చేయం" అని క్రయోనిక్స్ అధ్యక్షుడు అలిబెన్ అబ్రహాం అన్నారు.

మైనస్ 200 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలో నైట్రోజన్ ద్రావకంలో నిలవ చేసిన మానవశరీరకణాలను కానీ, శరీరాన్నికానీ పునరుజ్జీవంచేయడం సాధ్యమా అనే విషయంపై శాస్త్రజ్ఞులు యింకా నిర్ధారణకురాలేదు. అయితే అంతటి అత్యల్ప ఉష్ణోగ్రతలో భద్రపరచిన మానవ వీర్యం, లేదా శరీరకణాల నుండి అచ్చం అలాటి మానవుని ప్రతిరూపాన్ని సృష్టించడం ప్రస్తుతం సాధ్యంకాదని అబ్రహాం స్పష్టం చేశారు.

ఇదిలావుండగా ఇరాక్ బృందం తనను సంప్రదించడం అసాధారణమైనదేమీకాదని అనేక మంది ప్రముఖులు తమను యీ అత్యంత శీతలీకరణ విధానంలో వీర్య భద్రత గురించి సంప్రదించడం మామూలేనని ఆ సంస్థ మేనేజర్ జిమ్‌యూంట్ అన్నారు.

పడవమునక: 8మంది మృతి

సినిమా సినిమా సినిమా

గీతాకృష్ణ "ప్రియతమా!" ప్రోగ్రెస్

నిర్మాత కె. వి. వి. సత్యనారాయణ నిర్మాణతతా యువదర్శకుడు గీతాకృష్ణ దర్శకత్వంలో యువనిర్మాత కె. వేణుగోపాల్ విజయ సారథి ఆర్ట్ పిక్చర్స్ పతాకంపై నిర్మిస్తున్న భారీచిత్రం "ప్రియతమా" రెండవ షెడ్యూలు సెప్టెంబరు 21 వరకు విశాఖపట్నం పరిసరాల్లో జరుగుతుంది. ఈ షెడ్యూలుతో పాటలు మినహా టాకీపార్ట్ పూర్తవుతుంది. అక్టోబరులో పాటల చిత్రీకరణ పూర్తిచేసి నవంబర్‌లో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లు నిర్మాత కె. వి. వి. సత్యనారాయణ చెప్పారు. ఆగస్టు 1 నుండి 20 వరకు విశాఖపట్నంలో జరిగిన తొలి షెడ్యూలులో చిత్రంలోని ప్రధాన తారాగణం అంతా పాల్గొనగా, జరిపిన షూటింగ్‌తో 60 శాతం చిత్రం పూర్తయింది.

ఈ చిత్రం గురించి దర్శకుడు గీతాకృష్ణ మాట్లాడుతూ కమ్యూనికేషన్ ఫిలిమ్స్‌లో ప్రియతమా ఓ డివర్షన్ ఫిలిమ్‌గా పేరుపొందించబడుతుంది. సంగీతం ప్రధానంగా ఉండే సైకో థ్రిల్లర్ ఇది అన్నారు.

కథలు హీరోగా నటిస్తున్న ఈ చారిత్రంలో రాజా, సీరోషా, శరత్‌బాబు, కవి, భీమరాజు, అనిత, అన్నపూర్ణ, కృష్ణచైతన్య, మాస్టర్, రోజా, జయలక్ష్మి, సత్తు నరసింహం ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

సంగీత సామ్రాజ్యంలో మకుటం లేని మహారాజుగా పేరుపొందిన ఇళయరాజా సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రానికి కెమేరా : రమణారెడ్డి, కళ : దిలీప్‌సింగ్, కూర్పు : గణేష్ - కుమార్, డాన్స్ : తారా, స్టిల్స్ : శ్రీను, పాటలు : వేటూరి, మేకప్ : సత్యం, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ : సాయిబాబు, ఎ. వేణు, అసోసియేట్ డైరెక్టర్స్ : బండ్రెడ్డి నరసింహారావు, శివారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్స్ : అప్పారావు, రవిశంకర్, సమర్పణ : ఎ. మల్లికార్జున, నిర్మాత : కె. వేణుగోపాల్, నిర్మాణత : కె. వి. వి. సత్యనారాయణ, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం : గీతాకృష్ణ.

సీరోషా, రఘులకు సూచనలిస్తున్న దర్శకుడు గీతాకృష్ణ



ఊర్వశి శారద సమర్పణలో ఆ. సి. క్రియేషన్స్ చిత్రం

యువదర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ నిర్మాతత్వంలో ఆ. సి. క్రియేషన్స్ బ్యానర్‌పై ఊర్వశి శారద సమర్పణలో రాధిక, చలపతిరావు నిర్మించే కొత్త చిత్రం షూటింగ్ అక్టోబరులో విజయవాడలో జరిగే ఒకే షెడ్యూలులో పూర్తవుతుంది. ఊర్వశి శారద ఒక ప్రధాన పాత్ర పోషించు ఈ చిత్రం ద్వారా కొత్త హీరో హీరోయిన్‌లను పరిచయం చేస్తున్నారు. మిగిలిన ముఖ్య పాత్రల్లో మోహన్‌బాబు, శరత్‌బాబు, చలపతిరావు, రాళ్లపల్లి, రాజేష్, వేలు, నర్రా, కిరణ్, సుమాప్రభ, అన్నపూర్ణ పోషిస్తున్నారు. పరుచూరి బ్రదర్స్ కథ, మాటలు అందిస్తున్న ఈ చిత్రానికి పాటలు: వేటూరి, సంగీతం : విద్యాసాగర్, ఫొటోగ్రఫీ : కోటేశ్వరరావు, కూర్పు : మురళి - రామయ్య, కళ : ప్రకాశరావు, స్టిల్స్ : త్యాగరాజన్, డాన్స్ : కళ, ప్రొడక్షన్ : పల్లాటి, కో-డైరెక్టర్ : సీనివాస్, నిర్మాతలు : రాధాకృష్ణ, చలపతిరావు, దర్శకత్వం : తమ్మారెడ్డి భరద్వాజ.

- బి. ఎ. రాజు

సినిమా సినిమా సినిమా

రుణాలమాఫీలో రైతులకు అన్యాయం

కడిరి, సెప్టెంబరు 13: గతంలో పాలించిన శాసనసభ్యులు అనంతపురం జిల్లాలో కరువునివారణ అధికారికంగా ప్రకటించడానికి సహకరించకపోవడంవల్ల జిల్లాలోని అనేక మండలాలు కరువు మండలాలుగా ప్రకటించకపోవడంవల్ల, రైతులు రుణాలమాఫీకి అర్హులుకాలేకపోయారని, కడిరి శాసనసభ్యులు శ్రీ ముమ్మడిషాకీరు శనివారం నాడు స్థానిక పత్రికావిలేఖరుల సమావేశంలో తెలిపారు.

10 వేల రూపాయలలోపు అప్పున్న రైతులు తమ అప్పులను బ్యాంకులకు చెల్లించవలసిన అవసరంలేదని శ్రీ షాకీరు అన్నారు.

రుణాలమాఫీక్రింద కడిరి నియోజకవర్గంలో అనేక మండలాలకు కరువు క్రింద గుర్తించలేదని ఆయన పేర్కొన్నారు. బ్యాంకుల అధికారులు కరువు ప్రాంతాలకు వెళ్ళి అప్పులు వసూళ్ళు చేస్తే రైతులు కట్టలేరని కడిరి శాసనసభ్యులు పేర్కొన్నారు.

గత ఐదు సంవత్సరాలుగా జిల్లా అంతటా కరువు తాండవం ఆడుతున్నా, అప్పటి శాసనసభ్యులు, అధికారులు కరువుగా ప్రకటించకపోవడం శోచనీయమైన విషయమని శ్రీ షాకీరు పేర్కొన్నారు.(కం)

అఖిలభారత యువజన కాంగ్రెస్ ఆహ్వానంపై, నగరానికి వచ్చిన అమెరికా యువజన నాయకులు, సర్వశ్రీ మార్టిన్‌లించ్ ఫోర్డ్, ఆండ్రియావిడ్రిన్, డొనాల్డ్‌సిండార్, తిమోతి ఎస్. బెర్గర్, డేవిడ్ జి. అండర్‌సన్, కుమారి లిండా వెరెటహెటల్.

బృందానికి స్వాగతం పలికిన మంత్రులు శ్రీ కె. రోశయ్య, శ్రీ షబ్బీర్ అలి, శ్రీ డి. శ్రీనివాస్, పి.సి.సి. సంయుక్త కార్యదర్శులు శ్రీ ఎం. శశిధర్‌రెడ్డి, శ్రీ సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీ పి. సుధీర్‌కుమార్.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, సెప్టెంబర్ 13:

నేడిక్కడ వ్యవసాయోత్పత్తులు, పప్పు దినుసులు, నూనెవిత్తులు క్వింటాల్ బోకుధరలు యిలా వున్నాయి.

దియ్యం:	రూ.
(కొత్తవి)సాంబార్లు	రూ.500.00
హంసలు(పాతవి)	రూ.380.00
,, (కొత్తవి)	రూ.
తొన్నలు తెల్లవి	రూ.270.00
పచ్చవి	రూ.200.00
నల్లలు	రూ.200.00
గోరుచు:	
షర్బతి	రూ.420.00
బన్సీ	రూ.400.00
కందిబేడలు	రూ.1437.00
ఉడ్రిపప్పు	రూ.1025.00
పెసరపప్పు	రూ.1015.00
శెనగపప్పు	రూ.1035.00
మసూర్ గ్రాప్‌దాడులు	రూ.985.00
నూనెవిత్తులు	రూ.1100.00
వేరుశనగవిత్తులు	రూ.1060.00
(80 కె.జీలు)	రూ.
నువ్వులు	రూ.
ఆముదాలు	రూ.570.00
కరడ్‌విత్తులు	రూ.615.00
నూనెలు	రూ.
వేరుశనగనూనె	రూ.3150.00
ఆముదం	రూ.1360.00
నువ్వులనూనె	రూ.290.00
(70 కె.జీ.లు)	రూ.270.00
ఆముదంపిట్టు	రూ.104.00
ఎండుమిర్చి	
మొదటిరకం(నన్నవి)	రూ.850.00
2వ రకం	రూ.700.00
ఉల్లిపాయలు	రూ.280.00

చింతపండు	రూ.1100.00
పసుపు	రూ.850.00
వెల్లుల్లి	రూ.900.00
అల్లం	రూ.750.00
బెల్లం	
అనకాపల్లిరకం	రూ.575.00
సికింద్రాబాద్‌రకం	రూ.
ఉప్పు	రూ.75.00
చక్కెర-డి-30	రూ.765.00
కోడిగుడ్లు(డజన్)	రూ.7.20
పొట్లకాయలు	రూ.
సికింద్రాబాద్	రూ.18.00
సద్దీమండి	రూ.20.00
మీరాలంమండి	రూ.22.00
టమెటోలు:	
మలక్‌పేట	రూ.6.00
సికింద్రాబాద్	రూ.9.00
సద్దీమండి	రూ.9.00
మీరాలంమండి	రూ.10.00
మలక్‌పేట	రూ.14.00
సికింద్రాబాద్	రూ.18.00
సద్దీమండి	రూ.16.00
మీరాలంమండి	రూ.18.00
మలక్‌పేట	రూ.25.00
సికింద్రాబాద్	రూ.20.00
సద్దీమండి	రూ.25.00
మీరాలంమండి	రూ.30.00
పచ్చిమిర్చి:	
మలక్‌పేట	రూ.25.00
సికింద్రాబాద్	రూ.15.00
సద్దీమండి	రూ.25.00
మీరాలంమండి	రూ.22.00

ప్రజాసమస్యల్ని పట్టించుకోని కాంగ్రెస్

హైదరాబాద్, సెప్టెంబర్ 13: దేశానికి స్వాతంత్ర్యం లభించిన 43 సంవత్సరాల తర్వాతకూడా దేశంలో కోట్లాది మంది ప్రజలు రెండువూటలా తిండిలేక, ఉండడానికి ఇల్లు లేక వీధులలో కాలాన్ని గడిపే దుర్భర పరిస్థితి ఉండడం దౌర్భాగ్యకరమని హైదరాబాద్ నగర బి.జె.పి. అధ్యక్షులు శాసనసభ్యులు శ్రీ లక్ష్మణ్ బాల్‌రెడ్డి పేర్కొన్నారు.

అల్వాల్ మున్సిపాలిటీ కౌన్సిల్‌లో జరిగిన బహిరంగసభలో శ్రీ బాల్‌రెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్(ఐ) పార్టీ అధికారంలోకి వచ్చాక హరిజన, గిరిజనులకు బలహీనవర్గాల వారికి ఇండ్ల స్థలాలు కేటాయింపుగాని వారికి గృహ నిర్మాణాలుగాని చేపట్టడంలేదని విమర్శించారు. అనేక గ్రామాలలో ప్రజలు మంచినీటికి కూడా ఇబ్బందులకు గురవుతున్నారని, రోడ్ల సౌకర్యం అధ్వాన్నంగా ఉందని, ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌లో రోడ్లు, పెద్దపెద్ద గుంతలుగా తయారై నరకానికి దారి తీసే విధంగా వున్నాయని అన్నారు. కాంగ్రెస్-ఐ పార్టీ నాయకులు ప్రజల సమస్యలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని వారి వారి మతతగాదాలతోనే కాలం వెళ్ళబుచ్చుతున్నారని విమర్శిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యత నివ్వకపోతే ప్రజా ఉద్యమాన్ని చేపట్టవలసివస్తుందని హెచ్చరించారు.

అక్టోబరు 2వరకు సెలవు

విజయవాడ, సెప్టెంబరు 13: లయోలా కళాశాల అక్టోబరు 2 వరకు సెలవులు ప్రకటించింది. విద్యార్థుల రిజర్వేషన్ అనుకూల, వ్యతిరేక ఆందోళనలతో తక్కిన కాలేజీలు ఏవీ మాత్రం తెరిచి వున్నా క్లాసులు జరగడం లేదు.

రైల్ నిలయం బ్రిడ్జిరోడ్ బాగు చేయండి!

మెట్టుగూడా, సెప్టెంబరు 13: సికింద్రాబాద్‌లోని, రైల్ నిలయం సమీపానగల బ్రిడ్జి క్రింద గా రైల్ నిలయం వైపు వెళ్ళేరోడ్ పూర్తిగా ధ్వంసమై పోయిందనీ గుంటలుపడి రాళ్ళుతేలి, ప్రమాదభరితంగా మారిందనీ, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి (ఉపాధ్యక్షుడి భాగం) శ్రీ జి.కె.నాయుడు తెలియజేశారు.

నిత్యం వందలాది వాహనాలు ప్రయాణం చేసే రద్దీ కలిగిన ఈ రోడ్ ఈ బ్రిడ్జి ప్రాంతంలో ధ్వంసమైందన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి ఇతర మంత్రులు, అధికారులు, విదేశీ అతిథులు, విమానాశ్రయం నుండి నేరుగా ఈ రోడ్ మీదుగా ముఖ్యమంత్రి అధికార గృహానికి వస్తుంటారనీ, అటువంటి ప్రాధాన్యం కలిగిన ఈరోడ్ ఈ ప్రాంతంలో పాడైపోయినా నగర కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవటంలేదని శ్రీ నాయుడు ఆరోపించారు. (కం)

ప్రధాని....?

(1వ పేజీ తరువాయి)

పార్లమెంటులో అతి పెద్ద పార్టీ నాయకుడైన రాజీవ్‌గాంధీని అభ్యర్థించవలసి వుంటుంది. అయితే గత ఎన్నికల్లో చేజారిపోయిన గద్దెను ఇంత త్వరగా తిరిగి దక్కించుకోవాలన్నా ఆరాటం శ్రీ రాజీవ్‌గాంధీలో కనపించటం లేదు. ఆయన దృష్టి అంతా తన పార్టీ సంస్థాగత ఎన్నికలమీదా, తనపైగల అపవాదలను తొలగించుకోవటంమీదా, తన లోపాలను చక్కదిద్దుకోవటంమీదా కేంద్రీకృతమైవుంది. అదికాక రాజీవ్‌గాంధీకి మైనారిటీ ప్రభుత్వం ఏర్పాటు చేసి చంక కర్రలపై ఆధారపడటం ఇష్టంలేదనీ, అంతకన్నా మధ్యంతర ఎన్నికలే మంచివని ఆయన అభిప్రాయపడుతున్నారని తెలుస్తున్నది. చంకకర్రపై ఆధారపడకుండా ప్రభుత్వాన్ని నిర్వహించాలంటే జనతాదల్ లోక్‌సభ సభ్యుల్లో యాభై అరవై మంది పార్టీనుంచి విడిపోయి కాంగ్రెస్‌లో చేరాలి. ప్రస్తుత పరిస్థితుల్లో అలాంటిది జరుగుతుందని ఎవరూ అనుకోవటంలేదు. కాంగ్రెస్ ఎం.పి.లలో చెప్పుకుబడిన కులాలకు చెందిన దాదాపు 80 మంది ఎం.పి.లు మండల్ కమీషన్ నివేదికపై పార్టీ ఫిరాయించి జనతాదల్‌లో చేరాలని ప్రధాని అనుచరులు ఆశించటం ఎంత హాస్యాస్పదమో ఇది అంత హాస్యాస్పదం. అదెంత అసంభవమో ఇది అంత అసంభవం.

ఈ పరిస్థితిలో జనతాదల్ నుంచి ప్రత్యామ్నాయ ప్రధాని ఎవరైనా ముందు వస్తే కాంగ్రెస్ ఆయన ఆధ్వర్యాన ఏర్పడే ప్రభుత్వానికి మద్దతు ఇవ్వవచ్చని అనుకుంటున్నారు. ఈ సందర్భంగా శ్రీ చంద్రశేఖర్‌పంటి నాయకుల పేర్లు వినవస్తున్నాయి. వామపక్షాలపైపు మొగ్గే వ్యక్తిగా పేరొందిన శ్రీ చంద్రశేఖర్‌ను బలపరచటానికి వామపక్షాలకు కూడా అభ్యంతరం వుండదని అంటున్నారు. ఈ రెండు పార్టీలమద్దతుతో ఏర్పడే జనతాదల్ ప్రభుత్వానికి బి.జె.పి మద్దతుతో అవసరం వుండదనీ జనతాదల్‌లో ప్రస్తుతం వి.పి.సింగ్‌ను బలపరుస్తున్నవారు ఎదురు తిరిగినా ఇబ్బంది వుండదనీ అభిజ్ఞులు భావిస్తున్నారు. వి.పి.సింగ్ ప్రభుత్వం మొదటి వార్షికోత్సవం జరుపుకునే లోపునే ఈ మార్పులు జరిగినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదనుకుంటున్నారు.

దేశం-కాంగ్రెస్ ఘర్షణల్లో ఏడుగురి మృతి

విజయనగరం, సెప్టెంబరు 13: ఇక్కడకు 44 కి.మీ దూరంలోగల నారుగుబిల్లి గ్రామంలో తెలుగుదేశం-కాంగ్రెస్(ఐ) పార్టీల మద్దతుదారుల మధ్య బుధవారం జరిగిన సంఘర్షణలో ఏడుగురు మృతి చెందగా 6 గురు గాయపడ్డారు. ఈ గ్రామంవిజయనగరం జిల్లాలోని ఏపురువల్లి మండలంలో ఉంది.

ఈ ఘర్షణలలో ఇద్దరు కాంగ్రెస్(ఐ) మద్దతుదారులు, అయిదుగురు తెలుగుదేశం మద్దతుదారుల మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మంచినీటి బావుల విషయమై గత 10 రోజులనుండి నెలకొని వున్న వివాదమే ఈ ఘర్షణలకు కారణమని పోలీసులు తెలిపారు.

సమాచారం అందిన వెంటనే పోలీసు ఉన్నతాధికారులు హుటాహుటిన అగ్రామం తరలివెళ్లి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఆ ప్రాంతంలో పోలీసు పికెట్లు ఏర్పాటు చేశారు.

పాపులర్ ఘామార్టు గ్రూపు సంస్థలు జోళ్లు కొని ఉచిత కూపన్ పొందండి డ్రా లో టీవీ గెలుపొందండి.

ఆకాశవాణి 14-9-90 శుక్రవారం

హైదరాబాద్ "ఎ"

- ఉ. 5.55 వందేమాతరం, మంగళధ్వని, దేశభక్తి గేయం
- 6.10 భక్తిరంజని
- 6.30 మహనీయులమహితోక్తులు
- 7.00 ఈనాటిప్రసారవిశేషాలు
- 7.15 ఉదయతరంగిణి
- 8.30 ఎం.వి.రమణమూర్తి-కర్నాటకగాత్రసంగీతం
- 11.40 ఉన్నతపాఠశాలలకు తెలుగుకార్యక్రమాలు
- మ. 1.30 చిత్రసీమ
- రా. 10.00 బి.అరుంధతి-గాత్రసంగీతం
- 11.10 వాతావరణసూచన

హైదరాబాద్ "బి"

- ఉ. 6.30 వందేమాతరం, మంగళధ్వని
- 7.15 ఆం.ప్ర.సార్వత్రిక విశ్వవిద్యాలయంపాఠాలు
- 9.15 సి.ఎస్.మోటికర్-వయొలిన్
- మ. 1.30 రైల్వేసమాచారం, శాస్త్రీయసంగీతం
- సా. 5.30 మేరీపసంద్
- 7.05 రైల్వేసమాచారం, యువవాణి(తెలుగు)
- 7.30 కవితాఝరి
- రా. 9.30 రైల్వేసమాచారం, నయీరంగ్-ఉర్దూకార్యక్రమాలు
- 10.30 వాతావరణసూచన

టి.వి. 14-9-90 శుక్రవారం

- ఉ. 6.00 ఉన్నతవిద్యా కార్యక్రమాలు
- 7.00 ఉదయంప్రసారాలు
- 9.00 టెలిస్కూల్
- మ. 12.00 ఉన్నతవిద్యా కార్యక్రమాలు
- 2.00 మధ్యాహ్నంప్రసారాలు
- సా. 5.30 భక్తిసంగీతం
- 6.00 వికాసదర్శిని
- 6.45 వ్యవసాయదారుల కార్యక్రమం
- 7.00 బుచ్చిబాబు-సీరియల్
- 7.30 వార్తలు
- 7.45 చిత్రలహరి

జాతీయకార్యక్రమాలు

- 8.40 సమాచార్
- 9.00 యుగాంతర్-సీరియల్
- 9.30 దినాన్యూస్
- 9.50 దివర్ల్డ్‌దిస్‌వీక్-
- 10.30 భారతవాణి-

కృష్ణా ఎంటర్‌ప్రైజెస్ సినీక్రియేషన్స్

ఇరుగిల్లు పొరుగిల్లు

నిర్మత: చెరుకూరు సత్యనారాయణ స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: రేలంగి నరసింహారావు

ఇంధ్రాల కృష్ణా, గుంటూరుపైజాగ్.

PADMALAYA PUBS

నైజాం: దీప్తి పిక్చర్స్, సికింద్రాబాద్ * ఈస్ట్: దీప్తి పిక్చర్స్, రాజమండ్రి * నెల్లూరు: కోకిల పిక్చర్స్ నెల్లూరు * వెస్ట్: ఉషా పిక్చర్స్, ఏలూరు * సీడెడ్: వి. ఎం. సి, గుంతకల్లు.

ఈ చిత్రంవి 16, 18, 21, 23, 25వ తేదీలలో జనరంజనిలో ప్రత్యేక రేడియో కార్యక్రమాలను విని ఆనందించగలరు.